ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY



శనివారం, 07 నవంబర్ 2026 | Saturday 07 November 2026 | హైదరాబాద్ Hyderabad | ⇨ పేజీలు: 12+12 | ⇨ వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA

సంపుటి: 28 సంచిక: 198 | Vol.No 28 Issue No .198 | www.visionandhra.in

మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ గడ్డం వంశీకృష్ణ మధ్య

ముదురుతున్న వివాదం

గాంధీ భవన్‌కు చేరిన వర్గ పోరు

- బ్యాగుల పంపిణీతో మొదలై సస్పెన్షన్ వరకు



తెలంగాణ స్టేట్ బ్యూరో,విజన్ ఆంధ్ర, నవంబర్ 06: తెలంగాణ కాంగ్రెస్ లో మరో వర్గ పోరు తెరపైకి వచ్చింది. మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మధ్య వివాదం రోజురోజుకు ముదురుతోంది. చిన్న విషయంగా మొదలైన గొడవ ఇప్పుడు ఏకంగా గాంధీ భవన్ వరకు చేరింది. వంశీకృష్ణ అనుచరులు గాంధీ భవన్ కు వెళ్లి మంత్రి శ్రీధర్ బాబుపై నేరుగా ఫిర్యాదు చేశారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు లేఖ రాసి తమ ఆవేదనను వెల్లడించారు.



ఫ్యూచర్ సిటీ కేంద్రంగా కొత్త జిల్లా

జైపాల్ రెడ్డి పేరిట ఏర్పాటుకు రంగం సిద్ధం

- మామ పేరిట జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం ?
- తెలంగాణలో 34వ జిల్లాగా అవతరించనున్న ఫ్యూచర్ సిటీ జిల్లా ?

తెలంగాణ రాష్ట్రంలో పరిపాలనా పరంగా మరో కీలక మార్పుకు రంగం సిద్ధమవుతోంది. ఫ్యూచర్ సిటీ కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ కొత్త జిల్లాకు దివంగత సీనియర్ నేత, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మామ జైపాల్ రెడ్డి పేరు పెట్టాలనే ఆలోచన ప్రభుత్వ వర్గాల్లో జరుగుతున్నట్లు సమాచారం అందుతోంది. భార్య కోరిక మేరకు, కుటుంబ సభ్యుల ఆకాంక్షను గౌరవిస్తూ సీఎం ఈ దిశగా నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు. జైపాల్ రెడ్డి పేరును భావి తరాలకు గుర్తుండేలా చేయాలనే సంకల్పంతోనే ఈ జిల్లాకు ఆయన పేరు పెట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇది కుటుంబ అనుబంధానికి ప్రతీకగానే కాకుండా, ఒక సీనియర్ నేత చేసిన సుదీర్ఘ ప్రజా సేవకు గౌరవ సూచకంగా కూడా నిలుస్తుందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. 02



పాల ముసుగులో విషపు దందా!

- హైదరాబాద్‌కు కల్తీ పాల సరఫరా
- 100 లీటర్ల కల్తీ పాలు స్వాధీనం
- పాల వ్యాపారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

02

గాంధీభవన్‌లో గందరగోళం..

ఢిల్లీకి చేరిన పంచాయితీ!





- కాంగ్రెస్‌లో సమన్వయ లోపంపై చర్చ
- గాంధీభవన్‌లో నేతల భేటీలు..
- ఢిల్లీ నిరసన, పార్టీ క్రమశిక్షణపై అభిప్రాయ భేదాలు..
- ఏఐసీసీకి పీసీసీ నివేదిక

తెలంగాణ స్టేట్ బ్యూరో, విజన్ ఆంధ్ర, నవంబర్ 06: తెలంగాణ కాంగ్రెస్‌లో అంతర్గత సమన్వయం, క్రమశిక్షణ అంశాలపై ఇటీవల చర్చ జరుగుతోంది. పార్టీ నేతల మధ్య అభిప్రాయ భేదాలు గాంధీభవన్‌లో చర్చకు వచ్చాయని, వాటిని పరిష్కరించేందుకు పీసీసీ, అధిష్ఠానం స్థాయిలో ప్రయత్నాలు జరుగుతున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఢిల్లీలో పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమానికి కొందరు ఎమ్మెల్యేలు హాజరుకాలేకపోవడం ఈ చర్చకు ప్రారంభంగా నిలిచింది. నిరసన వంటి కీలక కార్యక్రమాలకు అందరూ హాజరుకావాల్సిన అవసరం ఉందని కొందరు నేతలు అభిప్రాయపడ్డారు. హాజరుకాని వారిపై పార్టీ నిబంధనల ప్రకారం ఎలా వ్యవహరించాలనే దానిపై భిన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ 02




మైనారిటీ సంక్షేమానికి భారీ ఊతం

- పెండింగ్ బకాయిలు, నిధుల విడుదలకు గ్రీన్ సిగ్నల్
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హామీతో మైనారిటీ వర్గాల్లో హర్షం

తెలంగాణ స్టేట్ బ్యూరో, విజన్ ఆంధ్ర, నవంబర్ 06: తెలంగాణలో మైనారిటీల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. ఎన్నో రోజులుగా పెండింగ్ లో ఉన్న ప్రతిపాదనలు, నిలిచిపోయిన సంక్షేమ 02

మెదక్ ప్రజలను ఎండబెడుతూ బీరు కంపెనీలకు నీళ్లు ఇస్తున్నారా ?

- రైతుబంధుపై రేవంత్ రెడ్డి డ్రామా ఆడుతున్నాడు
- ఫ్యూచర్ సిటీకి 9 వేల కోట్లు, రైతుకు రూపాయి లేదా ?
- మాజీ మంత్రి హరీష్ రావు ధ్వజం



తెలంగాణ స్టేట్ బ్యూరో,విజన్ ఆంధ్ర, నవంబర్ 6: తెలంగాణలో నీటి కష్టాలు, రైతుబంధు జాప్యం, ఎండిపోతున్న పంటలపై కాంగ్రెస్ ప్రభుత్వ తీరును మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్ రావు తీవ్రంగా తప్పుబట్టారు. మెదక్ జిల్లా పర్యటన సందర్భంగా, మీడియాతో 02



పాల ముసుగులో విషపు దందా!

ఇబ్రహీంపట్నం,నవంబర్ 6 (విజన్ ఆంధ్ర): రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామంలో కల్తీ పాల తయారీ వ్యవహారం వెలుగులోకి రావడంతో కలకలం రేగింది. ప్రజల నిత్యావసరమైన పాలలో రసాయనాలు కలిపి కృత్రిమ పాలను తయారు చేస్తూ విక్రయిస్తున్న ఘటన స్థానికంగా ఆందోళనకు గురిచేస్తోంది. విశ్వసనీయ సమాచారం మేరకు మహేశ్వరం ఎస్ఓటీ పోలీసులు పోచారం గ్రామంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కల్తీ పాల తయారీ కేంద్రంపై దాడి చేశారు. ఈ దాడుల్లో పోచారం గ్రామానికి చెందిన అండే శ్రీశైలం (43) తన నివాసంలో పాలలో హైడ్రోజన్ పెరాక్సైడ్, ధోల్‌పూర్ బ్రాండ్ పాలపొడిని కలిపి కల్తీ పాలు తయారు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించినట్లు సమాచారం. తనిఖీల్లో సుమారు 100 లీటర్ల కల్తీ పాలు, ఒక లీటరు హైడ్రోజన్ పెరాక్సైడ్ రసాయనం, కిలో బరువున్న 35 పాలపొడి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి పాల వ్యాపారి అండే శ్రీశైలంను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిసింది. పోచారంలో తయారు చేస్తున్న కల్తీ పాలను హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైనట్లు సమాచారం. ఈ దందా వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా? ఎప్పటి నుంచి కల్తీ పాలు తయారు చేస్తున్నారు? ఎక్కడెక్కడికి సరఫరా చేస్తున్నారు? అనే కోణాల్లో పోలీసులు విచారణ చేపడుతున్నట్లు తెలుస్తోంది. పాలు చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ నిత్యం వినియోగించే ఆహార పదార్థం. అలాంటి పాలలో రసాయనాలు కలిపి విక్రయించడం ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడటమేనని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆహార భద్రతాధికారులు గ్రామంలో సమగ్ర తనిఖీలు నిర్వహించి, పాల నమూనాలను పరీక్షించి, కల్తీ దందాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ గడ్డం వంశీకృష్ణ మధ్య ముదురుతున్న వివాదం

బ్యాగులు పంచితే సస్పెండా ?

అసలు వివాదం మొదలైంది నిరుపేద పిల్లలకు బ్యాగులు పంచడం దగ్గరే. వంశీకృష్ణ అనుచరులు తమ నియోజకవర్గంలో నిరుపేద పిల్లలకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఇది సేవా కార్యక్రమమే తప్ప రాజకీయం కాదని వారు చెబుతున్నారు. కానీ మంత్రి శ్రీధర్ బాబు చెప్పాడని తమను పార్టీ నుంచి సస్పెండ్ చేశారని వారు ఆరోపిస్తున్నారు. "నిరుపేద పిల్లలకు బ్యాగులు పంచితే, మంత్రి శ్రీధర్ బాబు చెప్పాడని సస్పెండ్ చేస్తారా? ఇది ఎక్కడి న్యాయం?" అంటూ లేఖలో ప్రశ్నించారు. పిల్లలకు సాయం చేయడం తప్పా? సేవ చేసినందుకు శిక్ష వేస్తారా? అని వారు నిలదీశారు.

క్షేత్రస్థాయిలో పని చేసే వారినే సస్పెండ్ చేస్తారా ?

వెంటనే తమ సస్పెన్షన్ ఎత్తివేయాలని వంశీకృష్ణ అనుచరులు డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో పని చేసే అసలైన కాంగ్రెస్ కార్యకర్తలను సస్పెండ్ చేయడం సరికాదని మహేష్ కుమార్ గౌడ్ కు రాసిన లేఖలో స్పష్టంగా పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కష్టపడి పని చేసిన వారిని, గ్రామగ్రామాన తిరిగి పార్టీని గెలిపించిన వారిని ఇలా పక్కన పెడితే పార్టీకి ఎలా లాభం చేకూరుతుందని ప్రశ్నించారు. కార్యకర్తలను కాపాడాల్సిన పార్టీనే వారిని దూరం చేస్తే, రేపు పార్టీ కోసం ఎవరు పని చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు.

పెద్దపల్లిలో వర్గ పోరు ?

పెద్దపల్లి జిల్లాలో చాలా కాలంగా శ్రీధర్ బాబు వర్గం, వంశీకృష్ణ వర్గం మధ్య ఆధిపత్య పోరు నడుస్తోందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు, నామినేటెడ్ పదవులు, కార్యక్రమాల్లో ప్రాధాన్యత విషయంలో ఇద్దరి మధ్య విభేదాలు ఉన్నట్లు సమాచారం.తాజా సస్పెన్షన్ వ్యవహారం ఆ విభేదాలను మరింత పెంచిందని చెబుతున్నారు. వంశీకృష్ణ అనుచరులను టార్గెట్ చేసి సస్పెండ్ చేశారన్న ఆరోపణలు ఇప్పుడు పార్టీలో హాట్ టాపిక్ గా మారాయి.

అధిష్టానం ఏం చేస్తుంది ?

ఈ వివాదంపై పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఎలా స్పందిస్తారోనని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సస్పెన్షన్ ఎత్తివేస్తారా? ఇరు వర్గాలను పిలిచి మాట్లాడతారా? లేక వివాదం మరింత ముదిరేలా చేస్తారా? అనేది ఇప్పుడు చర్చనీయాంశం. ఇప్పటికే తెలంగాణ కాంగ్రెస్ లో పలు చోట్ల వర్గ పోరు ఉందన్న విమర్శలు ఉన్నాయి. ఈ తాజా ఘటన పార్టీకి మరింత ఇబ్బందికరంగా మారిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో ఇలాంటి గొడవలు పార్టీకి నష్టం చేస్తాయని, అధిష్టానం వెంటనే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని కార్యకర్తలు కోరుతున్నారు.

బాలరాజు యాదవ్ అరెస్ట్.. కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్

- బీఆర్ఎస్ నేత దూదిమెట్ల బాలరాజు యాదవ్ అరెస్ట్

- అట్రాసిటీ కేసు నమోదు చేసిన పోలీసులు

- రాజకీయ కక్ష సాధింపేనంటూ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

బీఆర్ఎస్ నేత, మాజీ కార్పొరేషన్ ఛైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ అరెస్టుపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. రాజకీయ విమర్శలకు పోలీసు కేసులతో బదులివ్వడం దుర్మార్గమని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. అక్రమ కేసులతో బీఆర్ఎస్ గొంతుకలను అణచివేయలేరని హెచ్చరించారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ భార్య ఇందుజా రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు బాలరాజు యాదవ్‌ను అరెస్టు చేశారు. ఆయనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేశారు. కేటీఆర్, హరీశ్ రావులపై బల్మూర్ వెంకట్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బాలరాజు యాదవ్ ఇటీవల మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ నేపథ్యంలోనే ఆయనపై అట్రాసిటీ కేసు పెట్టడం రాజకీయ కక్ష సాధింపేనని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఈ అరెస్టుపై కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "రాజకీయ విమర్శలకు సమాధానం రాజకీయంగానే చెప్పాలి తప్ప పోలీసు కేసులతో కాదు. అరెస్టు పేరుతో బాలరాజు యాదవ్‌ను సిటీ అంతా తిప్పుతూ ఆయన కుటుంబాన్ని భయభ్రాంతులకు గురిచేయడం దుర్మార్గం. అక్రమ కేసులతో బీఆర్ఎస్ గొంతుకలను అణచివేయలేరు" అని కేటీఆర్ పేర్కొన్నారు. బాలరాజు యాదవ్‌పై పెట్టిన కేసును తక్షణమే ఉపసంహరించుకుని, ఆయనను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కును కాలరాయలేరని హితవు పలికారు. ఈ అరెస్టును బీఆర్ఎస్ నేత హరీశ్ రావు కూడా ఖండించారు.

మెదక్ ప్రజలను ఎండబెడుతూ బీరు కంపెనీలకు నీళ్లు ఇస్తున్నారా ?

మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఒక్కొక్కటిగా ఎండగట్టారు. ప్రజల తాగునీటి సమస్య నుంచి రైతుల పంట నష్టం వరకు ప్రతి అంశంపై సూటిగా ప్రశ్నలు సంధించారు.

మెదక్ లో నీళ్లు లేక ప్రజలు గోస

మెదక్ జిల్లాలో నీళ్లు లేక ప్రజలు తీవ్ర గోస పడుతున్నారని హరీష్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటికి, పంట పొలాలకు నీళ్లు లేక గ్రామాల్లో ప్రజలు అల్లాడుతున్నారని అన్నారు. ఒకప్పుడు సింగూరుతో కళకళలాడిన మెదక్ నేడు నీటి కోసం అలమటిస్తోందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే సింగూరును ఖాళీ చేసి ఎండబెట్టారని హరీష్ రావు ఆరోపించారు. సకాలంలో నీటిని నిల్వ చేయకపోవడం, కాలువల నిర్వహణ పట్టించుకోకపోవడం, ప్రాజెక్టుల పట్ల శ్రద్ధ చూపకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని అన్నారు. సింగూరులో నీళ్లు ఉంటే మెదక్ జిల్లా మొత్తానికి తాగునీరు, సాగునీరు అందేదని, కానీ ప్రభుత్వం దానిని పట్టించుకోలేదని విమర్శించారు. ఒక బోర్, మోటార్ వేయిద్దామంటే ఒక ఎమ్మెల్యే దగ్గర, కలెక్టర్ దగ్గర రూపాయి నిధి లేదని హరీష్ రావు అన్నారు. గ్రామాల్లో చిన్న చిన్న పనులకు కూడా నిధులు లేక అధికారులు చేతులెత్తేస్తున్నారని చెప్పారు. ప్రజాప్రతినిధులు ప్రజల ముందుకు వెళ్లి సమాధానం చెప్పలేని పరిస్థితి వచ్చిందని అన్నారు. బీరు కంపెనీలకు నీళ్లు, ప్రజలకు ఎండబెట్టడమా ? బీరు కంపెనీలకు ఫుల్ గా నీళ్లు ఇచ్చి, మెదక్ ప్రజలను ఎండబెడుతున్నారని హరీష్ రావు తీవ్ర ఆరోపణ చేశారు.

పరిశ్రమలకు నీళ్ల కొరత లేదు కానీ, ప్రజల తాగునీటికి మాత్రం నీళ్లు లేవా అని ప్రశ్నించారు."బీరు కంపెనీల మీద ఉన్న ప్రేమ మెదక్ ప్రజల మీద లేదు" అని హరీష్ రావు ఘాటుగా విమర్శించారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు ఏమిటో ఇదే తేల్చి చెబుతోందని అన్నారు. కంపెనీలకు నీళ్లు ఇచ్చే ప్రభుత్వం, పేద ప్రజల గొంతు ఎండిపోతుంటే ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు.ప్రజలు నీళ్ల ట్యాంకర్ల కోసం ఎదురుచూస్తుంటే, కంపెనీలకు మాత్రం నిరంతరాయంగా నీటి సరఫరా జరుగుతుందా అని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఇది ప్రభుత్వ విధాన లోపమేనని, ప్రజల పక్షాన నిలబడాల్సిన ప్రభుత్వం కంపెనీల పక్షాన నిలబడుతోందని ఆరోపించారు.

రైతుబంధుపై ఫేక్ మెసేజ్ లు - ఎవరిని అరెస్ట్ చేశారు ?

రైతుబంధు అంశంపై కూడా హరీష్ రావు ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీశారు. రైతుబంధు పైసలు పడ్డాయని మెసేజ్ లు వస్తే ఫేక్ మెసేజ్ లు అని రేవంత్ రెడ్డి అంటున్నాడని చెప్పారు. మరి ఫేక్ మెసేజ్ లు పంపినోడిని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. లక్షల మంది రైతుల ఫోన్లకు ఫేక్ మెసేజ్ లు వచ్చాయంటే అది చిన్న విషయం కాదని, దాని వెనుక ఎవరున్నారో తేల్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్తలు ఒక రీట్వీట్ చేస్తే ఈ పోలీసులు అరెస్ట్ చేస్తున్నారని హరీష్ రావు అన్నారు. చిన్న పోస్ట్ పెట్టినా, రీట్వీట్ చేసినా వెంటనే కేసులు, అరెస్టులు చేస్తున్న పోలీసులు, లక్షల మంది రైతులను మోసం చేసిన ఫేక్ మెసేజ్ ల కేసులో ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. లక్షల మంది రైతులను ఆగం పట్టించి రేవంత్ రెడ్డి డ్రామా ఆడుతున్నాడా? అని హరీష్ రావు మండిపడ్డారు. రైతుబంధు ఎప్పుడు వస్తుందో తెలియక రైతులు రోజూ బ్యాంకుల చుట్టూ, ఏటీఎంల చుట్టూ తిరుగుతున్నారని చెప్పారు. మెసేజ్ వచ్చింది కదా అని ఆశపడి వెళ్తే డబ్బులు లేవని తేలితే రైతు మనసు ఎంత బాధపడుతుందో ప్రభుత్వానికి తెలుసా అని ప్రశ్నించారు.

25 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోతే సమ్మిట్ గురించా ?

రాష్ట్రంలో 25 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోతే కేబినెట్ సమావేశంలో గ్లోబల్ సమ్మిట్ గురించి మాట్లాడతారా? అని హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు పంట ఎండిపోయి కళ్ల ముందే నష్టపోతుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని విమర్శించారు. కేబినెట్ సమావేశం అంటే రైతుల సమస్యలు, పంట నష్టం, తక్షణ సహాయం గురించి చర్చించాలి కానీ, సమ్మిట్లు, ఈవెంట్ల గురించి చర్చించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు తారుమారయ్యాయని అన్నారు. మహారాష్ట్ర, కర్ణాటక రైతులకు తక్షణ సహాయం కింద రూ.5,000 ఇస్తున్నాయని హరీష్ రావు గుర్తుచేశారు. పక్క రాష్ట్రాలు రైతులను ఆదుకునేందుకు ముందుకు వస్తుంటే, తెలంగాణ ప్రభుత్వం మాత్రం ఇంకా హామీలు, ప్రకటనలతోనే కాలం గడుపుతోందని విమర్శించారు. నువ్వేం చేస్తున్నావు రేవంత్ రెడ్డి? అని నిలదీశారు. రైతులకు తక్షణ సహాయం ఎప్పుడు ఇస్తారు, పంట నష్టం అంచనా ఎప్పుడు వేస్తారు, పరిహారం ఎప్పుడు అందుతుందని ప్రశ్నల వర్షం కురిపించారు.

ఫ్యూచర్ సిటీకి 9 వేల కోట్లు, రైతుకు రూపాయి లేదా ?

నీ ఫ్యూచర్ సిటీకి 9 వేల కోట్లతో రోడ్లు వేసుకోవడానికి డబ్బులు ఉన్నాయి కానీ రైతులకు ఇచ్చేందుకు లేవా? అని హరీష్ రావు ధ్వజమెత్తారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి వేల కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం, పంట ఎండిపోయిన రైతును ఆదుకోవడానికి మాత్రం డబ్బులు లేవంటుందా అని ప్రశ్నించారు. రోడ్లకు, భవనాలకు, సమ్మిట్లకు ఉన్న డబ్బులు రైతు కళ్లలో నీళ్లు తుడవడానికి ఎందుకు లేవని అడిగారు. రైతు లేకపోతే రాష్ట్రం లేదు. రైతు బతికితేనే తెలంగాణ బతుకుతుంది. అలాంటి రైతును పట్టించుకోకుండా ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ, గ్లోబల్ సమ్మిట్ అంటూ తిరుగుతుంటే ప్రజలు గమనిస్తున్నారని హరీష్ రావు అన్నారు. ప్రభుత్వం వెంటనే మేల్కొని, ఎండిపోయిన పంటలకు తక్షణ సహాయం ప్రకటించాలని, మెదక్ సహా అన్ని జిల్లాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని, రైతుబంధుపై స్పష్టత ఇవ్వాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. లేకపోతే రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

మైనారిటీ సంక్షేమానికి భారీ ఊతం

పథకాల నిధుల విడుదలకు పూర్తి సహకారం అందిస్తామని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ సానుకూల స్పందనపై మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్ హర్షం వ్యక్తం చేశారు. ఆర్థిక శాఖ నుంచి వచ్చిన భరోసాతో మైనారిటీ సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగం పుంజుకుంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. భట్టి విక్రమార్కకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

భట్టితో కీలక సమావేశం - ఎవరెవరు పాల్గొన్నారు ?

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన ఈ కీలక సమావేశం మైనారిటీ సంక్షేమ శాఖ భవిష్యత్ కార్యాచరణకు దిశా నిర్దేశం చేసింది. ఈ సమావేశంలో శాసనసభలో ఏ×వీ×వీ ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఒవైసీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్ తో పాటు మైనారిటీ సంక్షేమ, ఆర్థిక శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమావేశంలో శాఖకు సంబంధించిన ఆర్థిక అవసరాలు, పెండింగ్ ప్రతిపాదనలు, నిధుల మంజూరు, వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై సమగ్రంగా చర్చించారు. ఏ పథకానికి ఎంత నిధి కావాలి, ఎక్కడ నిధులు నిలిచిపోయాయి, వాటిని ఎలా వేగవంతం చేయాలి అనే అంశాలపై అధికారులు వివరణ ఇచ్చారు. మైనారిటీ సంక్షేమ శాఖ అవసరాలను అర్థం చేసుకున్న ఉప ముఖ్యమంత్రి, పెండింగ్ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని, వివిధ సంక్షేమ పథకాలకు అవసరమైన నిధుల విడుదలను వేగవంతం చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆర్థిక శాఖ నుంచి వచ్చిన ఈ భరోసా మైనారిటీ వర్గాలకు ఎంతో ఊరటనిచ్చే అంశంగా మారింది.

అక్బరుద్దీన్ ఒవైసీ లేవనెత్తిన కీలక అంశాలు

ఈ సమావేశంలో అక్బరుద్దీన్ ఒవైసీ మైనారిటీలకు సంబంధించిన అనేక కీలక అంశాలను ప్రస్తావించారు. వాటిలో ప్రధానంగా –

1. షాదీ ముబారక్ : పేద ముస్లిం ఆడబిడ్డల పెళ్లికి అండగా నిలిచే షాదీ ముబారక్ పథకం బకాయిలను త్వరగా విడుదల చేయాలని కోరారు. ఈ పథకం కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలకు వెంటనే లబ్ధి అందాలని అన్నారు.
2. స్కాలర్ షిప్ ల బకాయిలు : చదువుకుంటున్న మైనారిటీ విద్యార్థులకు స్కాలర్ షిప్ లు సకాలంలో అందక ఇబ్బంది పడుతున్నారని, పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.
3. వక్ఫ్ బోర్డు సమస్యలు : వక్ఫ్ బోర్డుకు సంబంధించిన సమస్యలు, ఆస్తుల పరిరక్షణ, పరిపాలనా అంశాలపై చర్చించారు. వక్ఫ్ ఆస్తులను కాపాడి, వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని సంక్షేమానికి వాడాలని సూచించారు.
4. పాతబస్తీలో స్టడీ సెంటర్ : పాతబస్తీలో స్టడీ సెంటర్ ఏర్పాటు చేయాలని, దీని ద్వారా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు మంచి అవకాశాలు కలుగుతాయని చెప్పారు.
5. రాజీవ్ యువ వికాసం : యువతకు స్వయం ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే రాజీవ్ యువ వికాసం పథకం అమలును మరింత వేగవంతం చేయాలని కోరారు.

ఈ అంశాలన్నింటినీ భట్టి విక్రమార్క సానుకూలంగా విన్నారని, పరిష్కారానికి హామీ ఇచ్చారని సమావేశంలో పాల్గొన్న నేతలు తెలిపారు.

విద్య, ఉపాధిపై అజారుద్దీన్ ప్రత్యేక దృష్టి

మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తుపై మంత్రి అజారుద్దీన్ ఈ సమావేశంలో ప్రత్యేకంగా దృష్టి సారించారు. కేవలం సంక్షేమ పథకాలే కాకుండా, విద్య, నైపుణ్యం, ఉపాధి రంగాల్లో మైనారిటీ యువతను ముందుకు తీసుకెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. హజ్ భవనానికి అవసరమైన ఆర్థిక సహకారం అందించాలని, కొత్త స్టడీ సర్కిళ్ల ఏర్పాటు చేయాలని కోరారు. ఎంపిక చేసిన జిల్లాల్లో కెరీర్ గైడెన్స్ సెల్ ల ఏర్పాటు ద్వారా విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. అలాగే మైనారిటీ విద్యార్థుల ఉన్నత విద్యావకాశాలను విస్తరించేందుకు నైపుణ్య ఆధారిత కోర్సులతో కూడిన రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలల ఏర్పాటుపై కూడా చర్చ జరిగింది. చదువుతో పాటు నైపుణ్యం ఉంటేనే ఉద్యోగాలు వస్తాయని, అందుకే స్కిల్ బేస్డ్ కోర్సులపై దృష్టి పెట్టాలని మంత్రి చెప్పారు.

ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది - అజారుద్దీన్

సమావేశం అనంతరం మంత్రి అజారుద్దీన్ మాట్లాడుతూ, సమావేశంలో వచ్చిన నిర్మాణాత్మక సూచనలను స్వాగతిస్తున్నామని అన్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ అవసరాల పట్ల సానుకూలంగా స్పందించి సహకారం అందిస్తామని హామీ ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం మైనారిటీల విద్యా, ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. మైనారిటీ సంక్షేమ కార్యక్రమాల అమలుకు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అందిస్తున్న నిరంతర సహకారం ప్రశంసనీయమని అన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సహకారంతో మైనారిటీ సంక్షేమ కార్యక్రమాలు మరింత బలోపేతం కావడంతో పాటు, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మైనారిటీ వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు సమర్థవంతంగా, సకాలంలో అందుతాయని మంత్రి అజారుద్దీన్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశంతో మైనారిటీ సంక్షేమ శాఖలో నూతన ఉత్సాహం నెలకొందని, పెండింగ్ పథకాలకు మోక్షం లభించే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

గాంధీభవన్‌లో గందరగోళం..

నేపథ్యంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మంత్రి డి. శ్రీధర్ బాబుకు లేఖ రాసినట్లు సమాచారం. ఢిల్లీ నిరసనకు రాలేకపోయిన ఎమ్మెల్యేల విషయంలో సస్పెన్షన్ వంటి కఠిన చర్యలకు బదులు, వారితో చర్చించి, కారణాలు తెలుసుకుని ముందుకు వెళ్లాలని ఆ లేఖలో సూచించినట్లు తెలుస్తోంది. పార్టీలో అందరినీ కలుపుకుని పోవాల్సిన అవసరాన్ని ఆయన ఆ లేఖలో ప్రస్తావించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే ఈ లేఖ అంశంపై పార్టీలో వేర్వేరు అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. పార్టీ అంతర్గత అంశాలను బహిరంగ లేఖల రూపంలో కాకుండా, పార్టీ వేదికపైనే చర్చించడం మంచిదని కొందరు నేతలు అభిప్రాయపడ్డారు. దీనిపై మంత్రి శ్రీధర్ బాబు అనుచరులు గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి తమ అభిప్రాయాన్ని తెలియజేసినట్లు తెలుస్తోంది. అదే సమయంలో వంశీకృష్ణ అనుచరులు కూడా గాంధీభవన్‌కు వెళ్లి పీసీసీకి తమ అభిప్రాయాన్ని తెలిపినట్లు సమాచారం. శ్రీధర్ బాబు వ్యవహారశైలిపై తమకు కొన్ని అభ్యంతరాలు ఉన్నాయని వారు తమ లేఖలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఇలా ఇరువైపులా తమ అభిప్రాయాలను పీసీసీకి తెలియజేయడంతో గాంధీభవన్‌లో కొంతసేపు చర్చా వాతావరణం నెలకొంది. పార్టీ నేతలు తమ అభిప్రాయాలను పీసీసీ దృష్టికి తీసుకురావడం సహజ ప్రక్రియేనని, వాటిని పీసీసీ పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటుందని సీనియర్ నేతలు చెబుతున్నారు. పార్టీ అంతర్గత విషయాలను బహిరంగంగా చర్చించడం కంటే, పార్టీ వేదికపై చర్చించడం ద్వారానే పరిష్కారం లభిస్తుందని వారు సూచిస్తున్నారు.

శాంగ్రిలా హోటల్ ఘటనపై విచారణ

మరోవైపు శాంగ్రిలా హోటల్‌లో జరిగినట్లు ప్రచారంలో ఉన్న ఒక ఘటనపై కూడా పీసీసీ దృష్టి సారించింది. ఆ ఘటనకు సంబంధించి వస్తున్న ప్రచారాలపై వాస్తవాలు తెలుసుకోవాలని పీసీసీ నిర్ణయించింది. ఇందులో భాగంగా సంబంధిత నేతలను విచారణకు పిలిచి వారి వివరణ తీసుకోవాలని భావించింది. ఈ క్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావులను గాంధీభవన్‌కు రావాలని మహేష్ కుమార్ గౌడ్ కోరినట్లు తెలుస్తోంది. తమ వాదన వినిపించాలని, ఘటనపై వివరణ ఇవ్వాలని ఆయన వారిని కోరినట్లు సమాచారం. అయితే ఈ విచారణ విషయంలో విధానపరమైన అభిప్రాయ భేదం వచ్చినట్లు తెలుస్తోంది. తాను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడినని, తన విషయంలో అధిష్ఠానమే నిర్ణయం తీసుకోవాలని మంత్రి రాజనర్సింహ అభిప్రాయపడినట్లు సమాచారం. పార్టీ నిబంధనల ప్రకారం సీడబ్ల్యూసీ సభ్యుల విషయంలో అధిష్ఠానం పరిధిలోనే నిర్ణయం ఉంటుందని ఆయన వర్గం చెబుతోంది. ఈ నేపథ్యంలో రాజనర్సింహ, లక్ష్మీకాంతరావు విచారణకు హాజరుకాలేదని తెలుస్తోంది. దీంతో పీసీసీ విచారణ ప్రక్రియ ముందుకు సాగలేదు. ఈ విషయాన్ని పీసీసీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.

ఏఐసీసీకి పీసీసీ నివేదిక

ఈ పరిణామాల నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఏఐసీసీకి పరిస్థితిని వివరిస్తూ లేఖ రాసినట్లు తెలుస్తోంది. తాను విచారణకు పిలిచినా నేతలు హాజరుకావడం లేదని, ఈ విషయంలో అధిష్ఠానమే మార్గదర్శకాలు ఇవ్వాలని ఆయన కోరినట్లు సమాచారం. పార్టీ నిబంధనల ప్రకారం ఎవరి పరిధిలో ఏ నిర్ణయం తీసుకోవాలో స్పష్టత ఇవ్వాలని ఆయన అధిష్ఠానాన్ని కోరినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ లేఖపై పార్టీలో చర్చ జరుగుతోంది. పీసీసీ అధ్యక్షుడిగా తన పరిధిలో ఉన్న అంశాలను, అధిష్ఠానం పరిధిలో ఉన్న అంశాలను వేరు చేసి చెప్పడం సరైన ప్రక్రియేనని కొందరు అంటున్నారు. పార్టీ వ్యవస్థలో ప్రతి స్థాయికి నిర్దిష్ట బాధ్యతలు ఉంటాయని, వాటిని గౌరవించాలని వారు సూచిస్తున్నారు.

ఐక్యత కోసం ప్రయత్నాలు

తెలంగాణ కాంగ్రెస్‌లో గతంలో కూడా అభిప్రాయ భేదాలు వచ్చిన సందర్భాలు ఉన్నాయి. అయితే వాటిని పార్టీ వేదికపై చర్చించి పరిష్కరించుకోవడం ద్వారానే పార్టీ బలోపేతమైందని సీనియర్ నేతలు గుర్తుచేస్తున్నారు. ఇప్పుడు కూడా అదే విధంగా అందరూ కలిసి చర్చించుకోవాలని వారు సూచిస్తున్నారు. ప్రజా సమస్యలపై దృష్టి పెట్టడం, పార్టీ కార్యక్రమాలను బలోపేతం చేయడం, కార్యకర్తల్లో ఐక్యత పెంచడం ఇప్పుడు పార్టీ ముందున్న ప్రధాన లక్ష్యాలని నేతలు చెబుతున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు. ప్రతిపక్షాలు ఈ అభిప్రాయ భేదాలను తమకు అనుకూలంగా ప్రచారం చేస్తున్న నేపథ్యంలో, పార్టీ నేతలు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సీనియర్లు సూచిస్తున్నారు. అంతర్గత చర్చలను బహిరంగ విమర్శలుగా మార్చకుండా, పార్టీ వేదికపైనే పరిష్కరించుకోవాలని వారు కోరుతున్నారు.

అధిష్ఠానం నిర్ణయం కోసం ఎదురుచూపు

ఇప్పుడు అందరి దృష్టి ఏఐసీసీపై ఉంది. పీసీసీ పంపిన నివేదిక, ఇరువర్గాల అభిప్రాయాలపై అధిష్ఠానం ఎలా స్పందిస్తుందో చూడాలి. ఇప్పటికే పలుమార్లు తెలంగాణ నేతలను ఢిల్లీకి పిలిచి చర్చించిన అధిష్ఠానం, ఈసారి కూడా అందరితో మాట్లాడి సమన్వయంతో పరిష్కారం చూపుతుందని పార్టీ వర్గాలు ఆశిస్తున్నాయి. పార్టీలో అభిప్రాయ భేదాలు సహజమేనని, వాటిని సక్రమంగా పరిష్కరించుకోవడం ద్వారానే పార్టీ మరింత బలపడుతుందని సీనియర్ నేతలు అంటున్నారు. నేతలందరూ ఒకే వేదికపై కూర్చుని చర్చించుకుని, పార్టీ ప్రయోజనాల కోసం కలిసి పని చేయాలని వారు సూచిస్తున్నారు. మొత్తం మీద గాంధీభవన్‌లో మొదలైన ఈ చర్చ ఢిల్లీ స్థాయిలో పరిష్కారానికి చేరుతుందని, ఆ తర్వాత పార్టీ మరింత ఐక్యంగా ముందుకు సాగుతుందని కార్యకర్తలు ఆశిస్తున్నారు.

ఫ్యూచర్ సిటీ కేంద్రంగా కొత్త జిల్లా

తెలంగాణ స్టేట్ బ్యూరో, విజన్ ఆంధ్ర, నవంబర్ 06:

ఫ్యూచర్ సిటీ ఎందుకు ప్రత్యేకం ?

ఫ్యూచర్ సిటీని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యం. హైదరాబాద్ కు దక్షిణ దిశలో వేలాది ఎకరాల విస్తీర్ణంలో ఈ నగర నిర్మాణం జరుగుతోంది. ఐటీ పరిశ్రమలు, విద్యా సంస్థలు, అంతర్జాతీయ సంస్థలు, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ సిటీ, ఆరోగ్య కేంద్రాలు, లాజిస్టిక్స్ హబ్ లు ఇలా అనేక రంగాలకు చెందిన ప్రాజెక్టులు ఇక్కడే రాబోతున్నాయి. ఇంత పెద్ద ప్రాజెక్టును ప్రస్తుతం మూడు జిల్లాల పరిధి నుంచి నిర్వహించడం పరిపాలనా పరంగా కష్టంగా మారుతోంది. రంగారెడ్డి, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల పరిధిలో ఫ్యూచర్ సిటీ ప్రాంతం విస్తరించి ఉంది. దీంతో భూ సేకరణ, అనుమతులు, మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనుల పర్యవేక్షణ వంటి అంశాల్లో జాప్యం జరుగుతోందని అధికారులు గుర్తించారు. ఒకే జిల్లా పరిధిలోకి తీసుకువస్తే పనులు వేగంగా జరుగుతాయి. ఒకే జిల్లా కలెక్టర్, ఒకే వ్యవస్థ కింద అన్ని నిర్ణయాలు తీసుకోవచ్చు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధి రెట్టింపు వేగంతో జరుగుతుందని అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. అందుకే ఫ్యూచర్ సిటీ కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

ఏ ప్రాంతాలు కలుస్తాయి ?

కొత్త జిల్లాలో ఏ ప్రాంతాలను కలపాలనే దానిపై అధికారులు ఇప్పటికే కసరత్తు పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపారు. ప్రతిపాదనల ప్రకారం ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, షాద్ నగర్, కల్వకుర్తి, దేవరకొండ నియోజకవర్గాలతో పాటు హయత్ నగర్ ప్రాంతం కూడా ఈ కొత్త జిల్లాలోకి వచ్చే అవకాశం ఉంది. వీటితో పాటు ఓఆర్ఆర్ అవతల ఉన్న పెద్దషాపూర్, కొత్తూరు ప్రాంతాలను కూడా కొత్త జిల్లాలో కలిపే అవకాశం ఉందని రెవెన్యూ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ ప్రాంతాలు ఫ్యూచర్ సిటీకి అత్యంత సమీపంలో ఉండటంతో వాటిని కలిపితే అభివృద్ధి పనులకు మరింత సౌలభ్యంగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఈ నియోజకవర్గాలన్నీ ప్రస్తుతం వేర్వేరు జిల్లాల పరిధిలో ఉన్నాయి. వీటిని కలిపి ఒకే జిల్లాగా చేస్తే ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి, పరిపాలనకు ఎంతో సౌలభ్యంగా ఉంటుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా హయత్ నగర్, ఇబ్రహీంపట్నం ప్రాంతాలు హైదరాబాద్ కు దగ్గరగా ఉండటంతో అక్కడి ప్రజలకు కూడా కొత్త జిల్లా వల్ల ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. జిల్లా కేంద్రం దగ్గరగా ఉండటంతో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం తగ్గుతుంది. ధ్రువీకరణ పత్రాలు, భూ సంబంధిత పనులు, ఇతర పరిపాలనా సేవలు వేగంగా అందుతాయి.

కలెక్టర్ ప్రతిపాదనలు ఏమిటి ?

మహేశ్వరం మండలం మొత్తాన్ని కొత్త జిల్లాలో కలపాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు సమాచారం. అలాగే కందుకూరు మండలంలోని 9 గ్రామాలను కూడా కలపాలని సూచించినట్లు తెలుస్తోంది. ఫ్యూచర్ సిటీకి దగ్గ రగా ఉన్న ఈ మండలాలను కలిపితే భూ సేకరణ, మౌలిక వస తులు, పరిశ్రమల ఏర్పాటు, పట్టణ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతాయని అధికారులు నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. షాద్ నగర్, కల్వకుర్తి, దేవరకొండ ప్రాంతాల్లో కూడా ఫ్యూచర్ సిటీకి అనుబంధంగా అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. వాటన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకురావడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అధికారులు పంపిన నివేదికలను ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఏ మండలాలు, ఏ గ్రామాలు, ఏ నియోజకవర్గాలు కొత్త జిల్లాలో ఉంటాయనే దానిపై తుది నిర్ణయం త్వరలోనే తీసుకునే అవకాశం ఉంది.

జైపాల్ రెడ్డి - ఒక సుదీర్ఘ ప్రజా జీవితం

జైపాల్ రెడ్డి తెలంగాణ ప్రాంతం నుంచి జాతీయ రాజకీయాల్లో ఎదిగిన నేత. కల్వకుర్తి నుంచి ఎన్నోసార్లు ఎమ్మెల్యేగా, ఎంపీగా గెలిచి ప్రజలకు సేవ చేశారు. కేంద్ర మంత్రిగా పెట్రోలియం, పట్టణాభివృద్ధి, సమాచార ప్రసార శాఖల్లో పనిచేశారు. ఆయన విలువలతో కూడిన రాజకీయాలకు, స్పష్టమైన అభిప్రాయాలకు, నిజాయితీకి ప్రతీకగా నిలిచారు. పార్లమెంట్ లో ఆయన ప్రసంగాలు, విధానపరమైన చర్చలు ఎంతో మందికి స్ఫూర్తినిచ్చాయి. రాజకీయాల్లో విభిన్న అభిప్రాయాలు ఉన్నా, ప్రజా సమస్యల పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతను అందరూ గుర్తించారు. అలాంటి సీనియర్ నేత పేరు మీద జిల్లా ఏర్పాటు చేస్తే అది ఆ కుటుంబానికి గౌరవం మాత్రమే కాదు, యువతకు స్ఫూర్తిగా ఉంటుందని సీఎం భావిస్తున్నట్లు సమాచారం. తెలంగాణలో ఇప్పటికే అనేక జిల్లాలకు మహనీయుల పేర్లు ఉన్నాయి. ఆ కోవలోనే జైపాల్ రెడ్డి పేరు కూడా చేరనుందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.

రాజకీయాలకు అతీతంగా గౌరవం

రాజకీయ జీవితంలో ఒకే పార్టీలో ఉన్నప్పుడు, వేర్వేరు పార్టీల్లో ఉన్నప్పుడు అభిప్రాయ భేదాలు రావడం సహజం. ఒకప్పుడు వేర్వేరు రాజకీయ వేదికలపై ఉన్న నేతలు కాలక్రమంలో ఒకరి సేవలను మరొకరు గుర్తించడం కూడా రాజకీయాల్లో కనిపిస్తుంది. ఇప్పుడు సీఎం హోదాలో రేవంత్ రెడ్డి తన మామ జైపాల్ రెడ్డి సేవలను గుర్తు చేసుకుంటూ, ఆయన పేరిట జిల్లా ఏర్పాటు చేయాలని భావించడం కుటుంబ బంధానికి, ప్రజా సేవ పట్ల గౌరవానికి నిదర్శనంగా చెబుతున్నారు. గతంలోని రాజకీయ చర్చలను పక్కన పెట్టి, ప్రస్తుతం ఒక సీనియర్ నేతకు గౌరవం ఇవ్వాలనే ఆలోచనతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. జైపాల్ రెడ్డిని మేధావిగా, అనుభవజ్ఞుడైన నేతగా సీఎం పలు సందర్భాల్లో ప్రస్తావించారు. ఆయన పేరుతో జిల్లా ఏర్పాటు చేయడం ద్వారా ఆయన జ్ఞాపకాలను శాశ్వతం చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

ప్రజల్లో ఆసక్తి - అధికారిక ప్రకటన కోసం ఎదురుచూపు

ఈ వార్త తెలియగానే ఫ్యూచర్ సిటీ ప్రాంత ప్రజల్లో ఆసక్తి నెలకొంది. కొత్త జిల్లా వస్తే తమ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని, ఉద్యోగాలు, వ్యాపారాలు పెరుగుతాయని, భూముల విలువ పెరుగుతుందని, మౌలిక వసతులు మెరుగుపడతాయని ప్రజలు ఆశిస్తున్నారు. అదే సమయంలో ఏయే మండలాలు, ఏయే గ్రామాలు కొత్త జిల్లాలోకి వెళ్తాయనే దానిపై కూడా చర్చ జరుగుతోంది. స్థానిక నేతలు, ప్రజా ప్రతినిధులు కూడా తమ ప్రాంతాలను కొత్త జిల్లాలో చేర్చాలని కోరుతున్నట్లు సమాచారం. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ప్రకటన వస్తే తెలంగాణలో జిల్లాల సంఖ్య మరోటి పెరిగి 34కు చేరనుంది. ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి కొత్త జిల్లా ఒక మైలురాయిగా నిలుస్తుందని, జైపాల్ రెడ్డి పేరుతో ఆ జిల్లా చరిత్రలో నిలిచిపోతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కొత్త జిల్లా ఏర్పాటుతో పరిపాలన ప్రజలకు మరింత దగ్గరవుతుందని, ఫ్యూచర్ సిటీ లక్ష్యాలు వేగంగా నెరవేరుతాయని ప్రభుత్వం ఆశిస్తోంది. అధికారిక ప్రకటన కోసం ప్రజలు, రాజకీయ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

సంపాదకీయం

స్వతంత్ర సంస్థలకు రాజకీయ క్రీడ

ప్రజాస్వామ్యానికి కాపలాదారులు గా ఉండాల్సిన రాజ్యాంగ సంస్థలు పాలకుల రాజకీయ పంజరంలో బందీలైతే ప్రజాస్వామ్యానికి సమాధి కట్టినట్టే! అధికారానికి ఊడిగం చేయడానికి కాదు సంస్థలున్నది.. రాజ్యాంగాన్ని కాపాడటానికే. ప్రజాస్వామ్యం అంటే ఐదేళ్లకోసారి ఎన్నికలు పెట్టడంం, ఓట్లు లెక్కింపు, ఫలితాలు ప్రకటించడమే కాదు.. అధికారంలో ఉన్న వారిని ప్రశ్నించే వ్యవస్థలుగా ఉండాలి.పాలకుల నిర్ణయాలకు అడ్డుకట్ట వేయగల స్వతంత్రసంస్థలుగా ఉండాలి. అధికార దుర్వినియోగాన్ని నిలదీయగలగాలి. కానీ నేడు దేశంలో స్వతంత్ర సంస్థల స్వయంప్రతిపత్తిపై జరుగుతున్న చర్చలు ప్రజాస్వా మ్యానికి పెను హెచ్చరికగా మారుతున్నా యి. సంస్థలు స్వతంత్రంగా పనిచేయాల్సిన చోట ప్రభుత్వ నీడలో నడుస్తున్నా యనే అనుమానాలు బలపడితే అది కేవలం ఒక సంస్థ ప్రతిష్ఠకు సంబంధించిన సమస్య కాదు. దేశ ప్రజాస్వామ్య పునాదులకే ప్రమాద ఘంటిక.రాజ్యాంగ సంస్థలు అధికారంలో ఉన్న ప్రభుత్వానికి ఊడిగం చేయడానికి ఏర్పడిన కార్యాలయాలు కావు. ప్రభుత్వ నిర్ణ యాలకు గుడ్డిగా తలూపే ముద్ర వేసే యంత్రాలు అంతకంటే కావు. ప్రజల ప్ర యోజనాలను, రాజ్యాంగ విలువలను కా పాడాల్సిన బాధ్యత వాటిపై ఉంది. అధికారంలో ఉన్నవారికి అనుకూలంగా నిర్ణ యాలు తీసుకుంటేనే స్వతంత్ర సంస్థలుగా గుర్తింపు వస్తుందా? ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిజాన్ని చెప్పే ధైర్యం లేకపోతే ఆ సంస్థలకు స్వయంప్రతిపత్తి ఉన్నట్టా? పాలకులే జవాబు చెప్పాలి. స్వతంత్రత అనేది ప్రభుత్వానికిచ్చే కానుక కాదు. అది ప్రజాస్వామ్యం కల్పించిన రాజ్యాంగ బాధ్యత.పథకాలు చూదండి2016లో జరిగిన పెద్ద నోట్ల రద్దు దేశ ఆర్థిక వ్యవస్థను కుదిపేసింది. సామాన్య ప్ర జలు బ్యాంకుల ముందు క్యూలో నిలబడ్డారు. చిరు వ్యాపారులు తీవ్రంగా నష్టపో యారు. పేదల జీవనాధారాలు దెబ్బతిన్నాయి. ఇంతటి కీలక నిర్ణయం విషయం లో రిజర్వ్ బ్యాంకు స్వతంత్రంగా వ్యవహరించిందా? ప్రభుత్వ నిర్ణయాన్ని లోతుగా పరిశీలించిందా? లేదా ముందే తీసుకున్న నిర్ణయానికి ఆమోదముద్ర వేసిందా? అనే ప్రశ్నలు ఇప్పటికీ అలాగే ఉన్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థకు కాపలాదారుగా ఉండాల్సిన కేంద్ర బ్యాంకు ప్రభుత్వ నిర్ణయాల ముందు స్వతంత్రతను కోల్పోతే సామాన్యుడి ఆర్థిక భద్రతకు దిక్కెవరు? ప్రభుత్వా నికి నచ్చిన నిర్ణయమే సరైనదని చెప్పే సంస్థకు స్వతంత్ర సంస్థ అనే పేరెందుకు? ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైనది ఓటు. ఆ హక్కును కాపాడాల్సిన ది ఎన్నికల సంఘం. అది ఏ ఒక్క రాజకీయ పార్టీకి అనుకూలంగా ఉండకూడదు. అధికార పార్టీకి ఒక కొలమానం, ప్రతిపక్షానికి మరో కొలమానం ఉంటే అది నిష్పక్షపాత అనిపించుకోదు. ఎన్నికల కోడ్ అందరికీ సమానంగా వర్తించాలి. అధికార బలం, ధనబలం, రాజకీయ పలుకుబడి ఎన్నికల ను ప్రభావితం చేయకుండా చూడాలి. ఈసీ నిర్ణయాలపై ప్రజల్లో అనుమానాలు పెరగడం అంటే ప్రజాస్వామ్యంపై ప్రజల నమ్మకం సన్నగిల్లుతుంది. స్వతంత్ర సంస్థల స్వేచ్ఛను దెబ్బతీసే మొదటి అడుగు వాటి నియామకాల నుం చే మొదలవుతుంది. కీలక పదవుల్లో ఎవరిని నియమిస్తున్నారు?వారి అర్హత ఏంటి? వారి ఎంపికలో పారదర్శకత ఉందా? రా జకీయ విధేయతకు ప్రాధాన్యతనిస్తున్నా రా? అనే ప్రశ్నలు తప్పనిసరిగా రావాలి. అధికార పార్టీకి అనుకూలమైన వ్యక్తులనే కీలక పదవుల్లో నియమిస్తే భవిష్యత్తులో ఆ సంస్థలు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటాయనే నమ్మకం ఎలా కలుగుతుం ది? అందుకే నియామక ప్రక్రియలో అధికార, ప్రతిపక్షాల భాగస్వామ్యం, పారదర్శ కత, అర్హతలకు ప్రాధాన్యముండాలి. సం స్థల పునాదులనే రాజకీయ ప్రయోజనాలతో కలుషితం చేస్తే వాటి నుంచి నిష్ప క్ష పాతాన్ని ఆశించడం పగటికలే అవుతుంది.స్వయంప్రతిపత్తి అంటే ప్రశ్నించడానికి వీల్లేని అధికారం కాదు. ప్రభుత్వ జోక్యం ఉండకూడదన్న పేరుతో సంస్థలు కూడా ఇష్టారాజ్యంగా వ్యవహరించడానికి వీల్లేదు. అధికార దుర్వినియోగం జరిగినా, నిర్ణయాల్లో తప్పులు దొర్లినా, ప్రజా ప్ర యోజనాలకు విరుద్ధంగా వ్యవహరించినా ప్రశ్నించే వ్యవస్థ ఉండాలి. ప్రజాస్వామ్య పర్యవేక్షణ, పార్లమెంటరీ సమీక్ష, న్యాయపరమైన పరిశీలనకు సంస్థలు జవాబు దారీగా ఉండాలి. కానీ ఈ పర్యవేక్షణ రాజకీయ కక్షసాధింపుకు ఆయుధంగా మార కూడదు. ప్రభుత్వ పెత్తనం ఒక ప్రమాదమైతే, జవాబుదారీతనం లేని స్వతంత్రత మరో ప్రమాదం. ఈ రెండింటి మధ్య రా జ్యాంగ సమతుల్యతే ప్రజాస్వామ్యానికి రక్షణ.దేశంలో అధికారాలు శాశ్వతం కావు. ప దవులు శాశ్వతం కావు. ప్రభుత్వాలు శాశ్వ తం కావు. కానీ రాజ్యాంగం శాశ్వత విలువలతో నిలబడాలి. నేడు అధికారంలో ఉన్నవారు రేపు ప్రతిపక్షంలో ఉండవచ్చు. అందుకే తమకు అనుకూలంగా ఉన్నప్పుడు సంస్థల స్వతంత్రతను సమర్థిస్తూ, ప్రతికూల నిర్ణయాలు వచ్చినప్పుడు వా టిపై దాడి చేసే ద్వంద్వ వైఖరిని రాజకీయ పార్టీలు విడనాడాలి. ప్రజాస్వామ్యం అం టే పాలకుల ఇష్టమే చట్టం కాదు. ప్రజల హక్కులే దాని ప్రాణం. రాజ్యాంగ సంస్థలు పాలకుల కరతాళ ధ్వనులకు అనుగుణం గా పనిచేసే వేదికలుగా మారితే ప్రజాస్వా మ్యం కేవలం ఎన్నికల తంతుగా మిగిలిపోతుంది.రాజకీయాలు చూదండిఎన్నికల సంఘం కావచ్చు, రిజర్వ్ బ్యాంకు కావచ్చు, మరే ఇతర రాజ్యాంగ సంస్థ కావచ్చు.. వాటి విధేయత ప్రభుత్వాల పట్ల కాదు, రాజ్యాంగం పట్ల ఉండా లి. వాటి నిర్ణయాలకు ప్రాతిపదిక రాజకీ య ప్రయోజనాలు కాదు, ప్రజా ప్రయోజనాలు కావాలి. అధికారాన్ని ప్రశ్నించే గొంతులను అణచివేయడం పాలన కాదు. ప్రశ్నలకు సమాధానం చెప్పడం, విమర్శలను స్వీకరించడం, తప్పులను సరిదిద్దుకోవడమే ప్రజాస్వామ్య పరిపక్వత. సంస్థలను తమ గుప్పిట్లో పెట్టుకోవాలని చూసే పాలకులు గుర్తుంచుకోవాల్సిన విషయం ఒక్కటే.. అధికారం ప్రజలు ఇచ్చేది.. రాజ్యాంగం పరిమితులు విధించేది! స్వతంత్ర సంస్థలను బలహీనపరిస్తే చివరకు బలహీనమయ్యేది పాలకులు కాదు.. ప్రజాస్వామ్యమే

ఉచిత రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన పిఎసి చైర్మన్ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి.నవంబర్ 6: (విజన్ ఆంధ్ర) : మియాపూర్ లోని శ్రీ చైతన్య కళాశాలలో జరిగిన శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్ పర్సన్ డాక్టర్. ఝాన్సీ లక్ష్మీ బాయి జన్మదినం సందర్భంగా శ్రీ చైతన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ & దుర్గ బాయ్ దేశ్ ముఖ్ మహిళా సభ బ్లడ్ బ్యాంక్ సంయుక్తంగా నిర్వహించిన మెగా ఉచిత రక్తదానం శిబిరం ను మియాపూర్ CI జయరాం మాజీ కార్పొరేటర్ శ్రీ ఉప్పలపాటి శ్రీకాంత్ , సీనియర్ నాయకులు శ్రీ రఘునాథ్ రెడ్డి శ్రీ చైతన్య విద్యాసంస్థల~ాా+వీ రవి కుమార్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి, జన్మదినం శుభాకాంక్షలు తెలియచేసి, మెగా ఉచిత రక్తదానం శిబిరం ను ప్రారంభించి, రక్తదానం శిబిరంలో పాల్గొన్న వారికి ప్రశంస పత్రాలు అందచేసిన పిఎసి చైర్మన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్ పర్సన్ డాక్టర్. ఝాన్సీ లక్ష్మీ బాయి జన్మదినం సందర్భంగా చైతన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ & దుర్గ బాయ్ దేశ్ ముఖ్ మహిళా సభ బ్లడ్ బ్యాంక్ సంయుక్తంగా నిర్వహించిన మెగా ఉచిత రక్తదానం శిబిరం ను ప్రారంభించుకోవడం చాల గొప్ప విషయం అని, ఝాన్సీ లక్ష్మీ బాయి కి జన్మదినం శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, ఎంతో మందికి విద్యార్థుల ను గొప్ప ప్రయోజకులుగా తీర్చిదిద్ది వారికి జీవితాలలో వెలుగు నింపిన వారు అని, విద్యారంగంలో ఆమె సేవలు అమోఘం అని ,ఆమె జన్మదినం ను పురస్కరించుకొని మెగా రక్తదానం శిబిరం ను నిర్వహించడం చాలా గొప్ప విషయం అని రక్తదానం శిబిరంలో సుమారుగా 300 మంది కి పైగా రక్తదానం చేయడం గొప్ప విషయం అని , రక్తదానం లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియచేస్తున్నాను అని అన్ని దానంల కన్నా రక్తదానం చాలా గొప్పది అని రక్తదానం చేయండి ప్రాణ దాతలు కండి, రక్తదానం చేయడం ద్వారా మనం సాటి మనిషి ప్రాణాలు కాపాడిన వారు అవుతారు అని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా రక్తదానం చేయాలని ,ప్రతిరోజూ రక్తం అవసరం ఉండి ఎంతోమంది ఇబ్బందులకు గురౌతున్నారని, తలసేమియా, గర్భిణులు, ప్రమాదాల్లో గాయపడిన వారు రక్తం కోసం పాట్లు పడుతున్నారన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చు అని ప్రతి రక్తపు బొట్టు విలువైనదని, ఏదైనా పునరుత్పత్తి చేసుకోవచ్చు గానీ రక్తాన్ని మాత్రం ఎవరో ఒకరు దానం చేయడం వల్లే పొందవచ్చన్నారు. రక్త దానంపై అపోహలు వీడాలనీ పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అక్తర్ ,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,విద్యార్థులు, ఉపాధ్యాయులు ,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పీసీసీ చీఫ్‌ను సన్మానించిన మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు



నిజామాబాద్ నవంబర్06:(విజన్ ఆంధ్ర) : మున్నూరు కాపు సంఘం ఆత్మగౌరవ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 5కోట్లు మంజూరు చేయడంపై మున్నూరుకాపు కులస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను పలువురు మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను సన్మానించారు. ఘనంగా సన్మానం.. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్‌ను వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. మున్నూరు కాపు సామాజిక వర్గం ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ రావు, నరాల రత్నాకర్, గాలి అనిల్ కుమార్, కొలగాని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల మేరకే ఇసుక రవాణాకు అనుమతులు

- సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్, నవంబర్ 06 :(విజన్ ఆంధ్ర) జిల్లాలోని వివిధ క్వారీల నుండి నిబంధనలకు అనుగుణంగానే ఇసుక రవాణాకు అనుమతించడం జరుగుతోందని, ఈ విషయంలో ఎక్కడైనా నిబంధనల ఉల్లంఘనలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి ఇసుక సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. రెవెన్యూ, మైనింగ్, ఇంజినీరింగ్ తదితర శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇసుక రీచ్ లను క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలని అధికారులను ఆదేశించారు. మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ ద్వారా ఇసుక కేటాయింపులు జరగాలని, ఇసుక రవాణా విషయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత శాఖల అధికారులదేనని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలను తూచ తప్పకుండా అమలయ్యేలా చూడాలని, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పని చేస్తూ అక్రమాలకు తావు లేకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలన్నారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, జవహర్ నవోదయ విద్యాలయం భవన సముదాయాల నిర్మాణాలకు అవసరమైన ఇసుక నిల్వలను నిర్దేశిత ఇసుక రీచ్ ల నుండి తరలించేందుకు అనుమతించినందున ఆటంకాలు లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజాగౌడ్, సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీఆర్ఓ గీత, నిజామాబాద్, బోధన్ ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, విజయ కుమారి, మైనింగ్ అధికారి బాలు, రెవెన్యూ, ఇంజినీరింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులు

- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్...



నిజామాబాద్ నవంబర్06:(విజన్ ఆంధ్ర) నిజామాబాద్ నగరంలోని అన్ని డివిజన్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని 17, 19వ డివిజన్ల లో శుక్రవారం రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇటీవల నిర్వహించిన కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో ప్రతి డివిజన్ కు 20 లక్షల కేటాయించిన విషయం తెలిసిందేనన్నారు. ఆ నిధులతో ప్రతి డివిజన్లో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ తో పాటు ఆయా శాఖల ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి ఇందూరు అభివృద్ధి పై చర్చించానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన మూడేళ్లలో ఎమ్మెల్యే ఫండ్ ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని గుర్తు చేశారు. కార్పొరేషన్ లో ఉన్న బడ్జెట్ తో పనులు ప్రారంభిస్తున్నామన్నారు. ఇందూరులో బీజేపీ గెలిచిందని నిధులు కేటాయించడం లేదా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో మేయర్ ఉమారాణి, కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ, చింతా ప్రసూన, పసునూరి రాము, మమత శివ, మాయావార్ సాయిలు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ లక్ష్యాల సాధనలో జిల్లాల పనితీరు మెరుగుపడాలి

- జనవరి మొదటి వారంలోగా సమగ్ర శిక్ష, పీఎం శ్రీ నిధుల వినియోగం గరిష్ట స్థాయికి చేరాలి,
- మార్చి నెలాఖరు నాటికి వి బి జి ఆర్ ఏ ఎం జి ద్వారా 12 కోట్ల పనిదినాల కల్పన లక్ష్యం,
- వేసవి కాలం ముగిసే వరకు తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత,
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఇసుక, సిమెంట్ రాయితీలను లబ్ధిదారులకు అందించాలి,
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు





మెదక్, నవంబర్ 6:(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) ప్రభుత్వ లక్ష్యాల సాధనలో జిల్లాల పనితీరు మెరుగుపడాలని, విద్య, వి ఈ జి ఆర్ ఏ ఎం జి పథకం, చేయూత పింఛన్ల పరిశీలన ప్రక్రియ, తాగునీటి సరఫరా, గృహ నిర్మాణ శాఖకు సంబంధించిన అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు.
శుక్రవారం, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం, లక్ష్యాల సాధనపై సీఎస్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి లిజిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఈ వీడియో సమావేశానికి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. సమగ్ర శిక్ష అభియాన్, పీఎం శ్రీ పథకాల నిధుల వినియోగాన్ని పూర్తి స్థాయిలో చేపట్టాలని సీఎస్ సూచించారు. జనవరి మొదటి వారంలోగా ఈ రెండు పథకాల నిధుల వ్యయాన్ని గరిష్టంగా 100 శాతానికి చేరేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అదనపు నిధులు విడుదల చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. సమగ్ర శిక్ష అభియాన్, పథకాలను సమన్వయం చేసుకుంటూ రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు, విద్యాసంస్థల్లో అదనపు తరగతి గదులు, అవసరమైన మరుగుదొడ్లు, ఇతర మరమ్మతు పనులు చేపట్టాలని సూచించారు. అన్ని పాఠశాలలను అధికారులు తరచూ సందర్శించి, అక్కడి సమస్యలను గుర్తించి, వెంటనే పరిష్కరించాలని సూచించారు. విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, మధ్యాహ్న భోజనం, అల్పాహార పథకాలు అన్ని పాఠశాలల్లో నాణ్యతతో అమలయ్యేలా చూడాలని తెలిపారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత:

వేసవి కాలం ముగిసే వరకు తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి జిల్లాలో జిల్లా తాగునీటి కమిటీలను ఏర్పాటు చేయాలని, ఈ కమిటీల్లో జిల్లా పంచాయతీ అధికారి, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పబ్లిక్ హెల్త్ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు సభ్యులుగా ఉండాలని తెలిపారు. జిల్లా కమిటీ ప్రతి వారం సమావేశమై తాగునీటి సరఫరా పరిస్థితిని సమీక్షించాలని, నవంబర్ నెలాఖరులోగా మండల స్థాయిలో కూడా కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నవంబర్ 15వ తేదీలోగా చేతిపంపులు, బోర్ పంపులు, బహిరంగ బావులు, తదితర తాగునీటి మౌలిక సదుపాయాలకు అవసరమైన మరమ్మతులు పూర్తి చేయాలని సూచించారు. నవంబర్ 15 నుంచి డిసెంబర్ 31 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి తాగునీటి సరఫరాలోని సమస్యలను గుర్తించి పరిష్కరించాలని, రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు.

వి బి జి ఆర్ ఏ ఎం జి ద్వారా నాణ్యమైన పనులు చేపట్టాలి: పథకం అమలుపై మాట్లాడుతూ. నవంబర్ నెలలో ప్రస్తుతం రోజుకు సగటున 5.5 లక్షల మంది కూలీలు పనులు పొందుతున్నారని తెలిపారు. గత రెండేళ్లతో పోలిస్తే ఉపాధి కల్పనలో గణనీయమైన పురోగతి సాధించామని పేర్కొన్నారు. గత సంవత్సరాల్లో నవంబర్ నెలలో సగటున 25 వేల మందికి మాత్రమే పనులు కల్పించగా, ప్రస్తుతం రోజుకు దాదాపు 5.5 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు. వి బి జి ఆర్ ఏ ఎం జి ద్వారా చేపట్టే పనులు నాణ్యతతో ఉండాలని, మార్చి నెలాఖరు నాటికి 12 కోట్ల పనిదినాల లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా చేరవేయాలని, సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వ పనితీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. అవసరమైన కొత్త సోషల్ మీడియా ఖాతాలను ప్రారంభించి, తగిన హ్యాష్‌ట్యాగ్‌లతో ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి:

దీపావళి పండుగను పురస్కరించుకుని ప్రభుత్వం ప్రారంభించిన "మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి" కార్యక్రమంలో భాగంగా పూర్తయిన అన్ని ఇందిరమ్మ ఇళ్లకు కొత్త లోగోతో కూడిన స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. కొత్తగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లలో నిర్వహించే వేడుకలను సోషల్ మీడియా ఖాతాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతలో ఇప్పటివరకు కేవలం 43 వేల ఇళ్లకు మాత్రమే మంజూరు చేయడం జరిగిందని, ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీలతో కలెక్టర్లు సమన్వయం చేసుకుంటూ ఇళ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సిమెంట్ బస్తాను రూ. 230 చొప్పున సరఫరా చేయాలని, ఒక్కో బస్తాపై లబ్ధిదారుడికి రూ. 100 ప్రయోజనం కలుగుతుందని, మొత్తం సుమారు రూ. 50 వేల వరకు ప్రయోజనం అందే అవకాశం ఉందని తెలిపారు. సబ్సిడీ సిమెంట్ బస్తాల ద్వారా లబ్ధిదారులకు కలిగే ప్రయోజనం పూర్తిస్థాయిలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాల పురోగతిని వేగవంతం చేసేందుకు క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తూ, ప్రతి వారం సమీక్ష ద్వారా నిర్మాణాల పురోగతిని పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి వారం ఒక్కో ఏఈకి 20 ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడంతో పాటు, బేస్‌మెంట్ స్థాయిలో ఉన్న ఇళ్లను పైకప్పు స్థాయికి తీసుకువచ్చేలా లక్ష్యాలను నిర్దేశించినట్లు తెలిపారు. ఈ లక్ష్యాల సాధన కోసం ప్రత్యేకంగా అంతర్గత డ్యాష్ బోర్డును రూపొందించి, దాని ద్వారా ప్రతి ఇంటి నిర్మాణ పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో లిజిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్‌లిమాట్లాడుతూ.. పీఎం శ్రీ పాఠశాలల్లో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.పాఠశాలల్లోని గ్రంథాలయాల్లో విద్యార్థులకు విజ్ఞానాన్ని పెంపొందించే ఎన్‌సైక్లోపీడియాలు, అట్లాస్‌లు, ఇంగ్లీష్ పుస్తకాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. నోబెల్ బహుమతి పొందిన సాహిత్య రచయితల పుస్తకాలు, మ్యాన్ బుకర్ ప్రైజ్, మ్యాన్ బుకర్ ఇంటర్నేషనల్ అవార్డు పొందిన రచయితల పుస్తకాలతో పాటు ప్రముఖుల జీవిత చరిత్రలు, స్వీయ జీవిత చరిత్రలను, ప్రముఖ రచయితల పుస్తకాలతో విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించేలా పుస్తకాలను అందుబాటులో ఉంచాలని సూచించారు.

అదనంగా ఇంగ్లీష్ పుస్తకాలను సమకూర్చాలని సూచించారు.

పీఎం శ్రీ పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, వచ్చే వారం నాటికి పనుల పురోగతిపై స్పష్టమైన నివేదిక అందించాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థులను ప్రోత్సహించేలా ప్రతీ 45 రోజులకు ఒకసారి పరీక్షలు నిర్వహించాలని, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, ఐప్యాడ్‌లను బహుమతులుగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జలసిరి పథకం కింద జిల్లాలో పనుల గ్రౌండింగ్‌లో రాష్ట్రంలో మూడో స్థానంలో ఉన్నప్పటికీ, పనుల పూర్తిపై ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్లాలని సూచించారు. వాటిని త్వరగా పూర్తి చేసి, నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ నగేష్,జెడ్పీ సీఈవో ఎల్లయ్య , డి ఆర్ వో అంబాదాస్ రాజేశ్వర్, డిఆర్డిఓ శ్రీనివాసరావు,జిల్లా విద్యాధికారి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రైతాంగానికి బాసటగా నిలువాలి

- బ్యాంకర్లతో సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి
- ఎస్.ఎల్.బీ.సీ మార్గదర్శకాల మేరకు పంట రుణాలు రీషెడ్యూల్ చేయాలి

నిజామాబాద్, నవంబర్ 06:(విజన్ ఆంధ్ర) ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో జిల్లా రైతాంగానికి బ్యాంకర్లు బాసటగా నిలువాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశం జరిగింది. ఎల్ నినో వల్ల తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొని ఉన్న నేపథ్యంలో పంట రుణాల రీషెడ్యూల్, రైతులకు బ్యాంకుల ద్వారా అందించాల్సిన ఆర్థిక సహాయంపై ఈ సమావేశంలో చర్చించారు. ఎస్.ఎల్.బీ.సీ జారీ చేసిన తాజా మార్గదర్శకాల మేరకు జిల్లా రైతాంగానికి ప్రయోజనం చేకూరేలా బ్యాంకర్లు చొరవ చూపాలన్నారు. వ్యవసాయమే ప్రధాన ఆధారంగా ఉన్న నిజామాబాద్ జిల్లాలో ప్రస్తుత ప్రతీకూల పరిస్థితుల్లో రైతులకు బ్యాంకర్లు బాసటగా నిలువాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బ్యాంకర్లతో సమన్వయము పెంపొందించుకుని అర్హులైన రైతులకు సకాలంలో రుణాల రీషెడ్యూల్, కొత్త రుణాల పంపిణీ, అవసరమైన సహకారం అందేలా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వంచే గుర్తించబడిన జిల్లాలోని 18 సాధారణ కరువు ప్రభావిత మండలాల్లో అర్హులైన రైతులకు పంట రుణాలను ఎస్.ఎల్.బీ.సీ మార్గదర్శకాల ప్రకారం రీషెడ్యూల్ చేసి, 12 నెలల మారటోరియం కల్పించాలని కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో రైతులకు కొత్తగా పంట రుణాలు సకాలంలో అందజేసి, వారికి అండగా నిలవాలని సూచించారు. వర్షాభావం దృష్ట్యా యాసంగిలో వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలు మాత్రమే సాగు చేయాలని రైతులకు సూచించడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వరికి ప్రత్యామ్నాయంగా ఇతర అనువైన పంటలను సాగు చేసేందుకు ముందుకు వచ్చే రైతులకు పంట రుణాల రూపంలో ఆర్థిక వెసులుబాటు కల్పించాలన్నారు. పశువుల మేత అవసరాలను దృష్టిలో ఉంచుకుని పశుగ్రాస పంటల సాగును చేపట్టేందుకు ముందుకు వచ్చే వారికి కూడా రుణాలు అందిస్తూ ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. దీనివల్ల పాడి పశువుల ద్వారా రైతులు కరువు ప్రభావం నుండి కొంతవరకు బయటపడేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ప్రభుత్వం సాధారణ కరువు ప్రాంతాలుగా గుర్తించిన జిల్లాలోని 18 మండలాలకే పరిమితం కాకుండా, ఇతర మండలాల్లో కూడా కరువు ప్రభావానికి గురైన రైతులు ఉన్నట్లయితే, వ్యవసాయ శాఖ అధికారులు వారిని గుర్తించి వివరాలు సమర్పించిన పక్షంలో, నిబంధనల ప్రకారం వారికి కూడా రుణాల రీషెడ్యూల్ ప్రయోజనాలు వర్తించేలా బ్యాంకర్లు చొరవ చూపాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజాగౌడ్, ఆర్.బీ.ఐ ప్రతినిధి రాములు, నాబార్డు డీ.డీ.ఎం ప్రవీణ్, జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, వ్యవసాయ శాఖ ఏడీ వీరస్వామి, లీడ్ బ్యాంక్ మేనేజర్ కే.రాజు, అన్ని బ్యాంకుల జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇంచెర్లలో కొత్త విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన




ములుగు నవంబర్ 06, జన్ ఆంధ్ర ప్రతినిధి: ములుగు మండలంలోని ఇంచెర్ల గ్రామంలో రెండు కోట్ల ఇరవై ఐదు లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న కొత్త 33/11 విద్యుత్ ఉపకేంద్రానికి రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ ఉపకేంద్రం ఐదు సామర్థ్యంతో నిర్మించనున్నారు. నిర్మాణం పూర్తయితే ఇంచెర్ల, పరిసర గ్రామాలకు మెరుగైన ఒత్తిడితో నాణ్యమైన, నిరంతర విద్యుత్ అందుబాటులోకి రానుంది. ఈ ఉపకేంద్రం వల్ల రైతులు, గృహ, వాణిజ్య విద్యుత్ వినియోగదారులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. ఇప్పుడున్న ఉపకేంద్రాలపై భారం తగ్గి, విద్యుత్ అంతరాయాలు, తక్కువ ఒత్తిడి సమస్యలు తగ్గనున్నాయి. ఈ కార్యక్రమంలో ములుగు పర్యవేక్షక అధికారి బిక్షపతి, విభాగ అధికారి కన్న రాజు, భూపాలపల్లి విభాగ అధికారి నరసింహారావు, నిర్మాణ విభాగ అధికారి వెంకట్రామ్, సహాయ విభాగ అధికారి వేణుగోపాల్, సహాయ అధికారి రవి తదితర విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ తో అర్బన్ ఎమ్మెల్యే భేటీ



నిజామాబాద్ నవంబర్06:(విజన్ ఆంధ్ర) నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గురువారం రాత్రి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో భేటీ అయ్యారు. ఆయా శాఖల వారిగా కొనసాగుతున్న పనులపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా ఆర్అండ్ బీ, పబ్లిక్ హెల్త్, కార్పొరేషన్, మహిళా శిశు సంక్షేమ శాఖ తదితర ఉన్నతాధికారులతో ఆయా పనుల పురోగతి తెలుసుకున్నారు. అంగన్వాడీ లో శాశ్వత భవనాలు, రాజీవ్ గాంధీ విగ్రహం నుంచి రోడ్డు పనులు, కళాభారతి, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ఇంటిగ్రేటెడ్ పాఠశాల కు స్థలసేకరణ తదితర అంశాలపై చర్చించడం జరిగింది.

ఆర్డీవో ను కలిసిన బోడ శ్రీనివాసరావు



కీసర, నవంబర్ 6, విజన్ ఆంధ్ర : కీసర ఆర్డీవో నల్ల వెంకటరెడ్డిని మేడ్చల్ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ ఎన్నికల మేడ్చల్ జిల్లా కోకన్వీనర్ బోడ శ్రీనివాసరావు, నాగారం డివిజన్ ప్రధాన కార్యదర్శి పోతంశెట్టి వెంకటేశ్వరరావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

కార్మికులను కింద కూర్చోబెట్టి... కుర్చీలో దర్జాగా డిపో మేనేజర్

- సిద్దిపేటలో ఆర్టీసీ అధికారి తీరుపై తీవ్ర విమర్శలు

- కార్మికుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని జేఏసీ ఆగ్రహం



తెలంగాణ స్టేట్ బ్యూరో,విజన్ ఆంధ్ర, నవంబర్ 06: ఆర్టీసీ కార్మికుల సమస్యలపై మాట్లాడేందుకు వెళ్లిన జేఏసీ నాయకులు, కార్మికులను కింద కూర్చోబెట్టి, తాను మాత్రం కుర్చీలో దర్జాగా కూర్చొని మాట్లాడుతున్న సిద్దిపేట డిపో మేనేజర్ వ్యవహారం తీవ్ర చర్చకు దారితీసింది. కార్మికుల సమస్యలు వినాల్సిన అధికారి, కార్మికులను కింద కూర్చోబెట్టడం ఏంటని కార్మిక సంఘాలు మండిపడుతున్నాయి. ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అధికారి తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సిద్దిపేట డిపోలో కార్మికులకు ఉన్న సమస్యలపై చర్చించేందుకు ఆర్టీసీ జేఏసీ నాయకులు డిపో మేనేజర్ వద్దకు వెళ్లారు. డ్యూటీలు, ఓవర్ టైం, సెలవులు, బస్సుల నిర్వహణ, సౌకర్యాల కొరత వంటి అంశాలపై మాట్లాడేందుకు వెళ్లిన వారిని కూర్చోవడానికి కుర్చీలు కూడా ఇవ్వకుండా కింద కూర్చోబెట్టారని కార్మికులు ఆరోపిస్తున్నారు. తాను మాత్రం కుర్చీలో కూర్చొని, కార్మికులను కింద కూర్చోబెట్టి మాట్లాడటం కార్మికుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్య అని జేఏసీ నేతలు అంటున్నారు. అధికారి అయినంత మాత్రాన కార్మికులను చిన్నచూపు చూడటం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కార్మికుల్లో ఆగ్రహం : "మేము సమస్యలు చెప్పుకోవడానికి వస్తే, మమ్మల్ని నేల మీద కూర్చోబెట్టి మాట్లాడటం ఏం సంస్కారం ?" అని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. రోజంతా బస్సులు నడిపి, ప్రజలకు సేవ చేసే కార్మికుల పట్ల కనీస గౌరవం చూపించకపోవడం దారుణమని అంటున్నారు. ఆర్టీసీ నడిచేది కార్మికుల శ్రమతోనే అని, అలాంటి కార్మికులను కింద కూర్చోబెట్టి మాట్లాడటం అధికార దర్పానికి నిదర్శనమని జేఏసీ నాయకులు విమర్శిస్తున్నారు. వెంటనే డిపో మేనేజర్ తీరుపై ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించి, కార్మికుల గౌరవానికి భంగం కలిగించే విధంగా ఎవరూ వ్యవహరించవద్దని ఆదేశాలు ఇవ్వాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి. లేకపోతే ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.

'ప్రజా ప్రభుత్వంతోనే ప్రజా పాలన' - మంత్రి వివేక్ వెంకటస్వామి



మందమర్రి, నవంబర్ 6 (విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే ప్రజలకు ప్రజా పాలన అందుతుందని,అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు లభిస్తున్నాయని చెన్నూరు ఎమ్మెల్యే, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం మందమర్రి మండలం కేంద్రంలోని బి వన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అర్హులైన 68 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ,షాది ముబారక్ చెక్కులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,ఎమ్మార్వో సతీష్ కుమార్ తో కలిసి మంత్రి పంపిణీ చేశారు. త్వరలోనే ఏడు ఎకరాల సింగరేణి స్థలంలో ఇందిరమ్మ ఇళ్లను నిర్మాణం చేస్తానని మందమర్రి ప్రజలకు మంత్రి వివేక్ హామీ ఇచ్చారు. అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలతో పాటు డబుల్ బెడ్రూం ఇండ్లను ప్రభుత్వం అందిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన కప్పల శ్రావణ్ కుమార్



కీసర, నవంబర్ 6,విజన్ ఆంధ్ర : మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ సమక్షంలో జవహర్ నగర్ మాజీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కప్పల శ్రావణ్ కుమార్ తన అనుచరులతో కలిసి శుక్రవారం బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల మాట్లాడుతూ.. కప్పల శ్రావణ్ కుమార్ వంటి నాయకులు బీజేపీలో చేరడం పార్టీ బలపడుతుందని అన్నారు. జిల్లా అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్, మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, జిల్లా బీజేపీ కార్యదర్శి గాలి సంపత్ పాల్గొన్నారు.

ప్రభుత్వ లక్ష్యాల సాధనలో నిర్మల్ జిల్లా పనితీరు మెరుగుపరచాలి

అధికారులతో సమన్వయం చేసుకుంటూ పథకాల అమలును వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



నిర్మల్ జిల్లా,నవంబర్ 06,(విజన్ ఆంధ్ర); ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలులో నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో సాధించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. విద్య, ఉపాధి హామీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, తాగునీటి సరఫరా, చేయూత పింఛన్ల పరిశీలన తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లాలో ప్రభుత్వ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, అదనపు కలెక్టర్ రాథోడ్ రమేష్‌తో కలిసి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం, నిర్దేశిత లక్ష్యాల పురోగతిపై ప్రధాన కార్యదర్శి సమీక్షించారు. సమగ్ర శిక్ష అభియాన్, పీఎం శ్రీ పథకాల కింద మంజూరైన నిధులను జనవరి మొదటి వారంలోగా గరిష్ట స్థాయిలో వినియోగించాలని సీఎస్ సూచించారు. పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, ఇతర మరమ్మతు పనులను చేపట్టాలని, విద్యార్థుల హాజరు శాతం పెంచాలని సూచించారు. మధ్యాహ్న భోజనం, అల్పాహార పథకాలను నాణ్యతతో అమలు చేయాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే విద్యార్థులకు యూనిఫారాలు, కిట్లు అందేలా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. వేసవి కాలం ముగిసే వరకు ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించడమే ప్రధాన ప్రాధాన్యతగా ఉండాలని సీఎస్ స్పష్టం చేశారు. జిల్లా, మండల స్థాయిలో తాగునీటి కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి వారం సరఫరా పరిస్థితిని సమీక్షించాలని సూచించారు. నవంబర్ 15లోగా చేతిపంపులు, బోర్లు, బహిరంగ బావులకు సంబంధించిన మరమ్మతులు పూర్తి చేయాలని, నవంబర్ 15 నుంచి డిసెంబర్ 31 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి తాగునీటి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని ఆదేశించారు. మిషన్ భగీరథ పైపులైన్లలో లీకేజీలు, ప్రెజర్ వాల్వ్‌లను నిరంతరం పర్యవేక్షించాలని, అక్రమ కనెక్షన్లు, నీటి వృథాను అరికట్టాలని తెలిపారు. వి బి జి రామ్ జి పథకం కింద చేపట్టే పనులను నాణ్యతతో అమలు చేస్తూ మార్చి నెలాఖరు నాటికి 12 కోట్ల పనిదినాల లక్ష్యాన్ని సాధించాలని సీఎస్ సూచించారు. గ్రామాల్లో అవసరమైన పనులను గుర్తించి కూలీలకు విస్తృతంగా ఉపాధి కల్పించాలని, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని, ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీలతో సమన్వయం చేసుకుంటూ అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేయాలని సీఎస్ ఆదేశించారు. పూర్తయిన ఇళ్లకు 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక లోగో స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక అందించేలా 'మన ఇసుక మన వాహనం' యాప్‌ను సమర్థవంతంగా వినియోగించాలని, రవాణా ఖర్చులు మాత్రమే వసూలు చేయాలని తెలిపారు. అలాగే లబ్ధిదారులకు సిమెంట్ బస్తాను రూ.230కే అందించేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ రాయితీలు పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు చేరేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో ప్రతి జిల్లా మెరుగైన ఫలితాలు సాధించాలని, ముఖ్యమంత్రి డాష్‌బోర్డులో నమోదైన అంశాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సీఎస్ సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా చేరవేసేందుకు సోషల్ మీడియాను సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, హౌసింగ్ పీడీ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రవిబాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలి

మానవతా సేవల్లో సభ్యులు చురుకైన పాత్ర పోషించాలి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



నిర్మల్ జిల్లా,నవంబర్ 06,(విజన్ ఆంధ్ర); రెడ్‌క్రాస్ సంస్థ ద్వారా నిర్వహించే సేవా కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయాలని, ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ మానవతా దృక్పథంతో సమాజ సేవలో సభ్యులు చురుకైన పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నూతనంగా ఎంపికైన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా సభ్యులతో కలెక్టర్ సమావేశమై సంస్థ లక్ష్యాలు, విధులు, భవిష్యత్తులో చేపట్టాల్సిన సేవా కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రెడ్‌క్రాస్ సంస్థ ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచే గొప్ప మానవతా సేవా సంస్థ అని పేర్కొన్నారు. రక్తదాన శిబిరాలను విస్తృతంగా నిర్వహించి, అత్యవసర సమయంలో రోగులకు సకాలంలో రక్తం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. యువతను రక్తదానానికి ప్రోత్సహించడంతో పాటు కళాశాలలు, విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు తక్షణ సహాయం అందించేలా సభ్యులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని తెలిపారు. పేదలు, అనాథలు, వృద్ధులు, దివ్యాంగులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హెల్త్ కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు, వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. యువత, విద్యార్థుల భాగస్వామ్యంతో సేవా కార్యక్రమాలను విస్తృతం చేయడంతో పాటు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజల సహకారంతో కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. నూతనంగా ఎంపికైన సభ్యులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలో రెడ్‌క్రాస్ సంస్థకు మరింత మంచి గుర్తింపు తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. చేపట్టాల్సిన కార్యక్రమాలకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని, వాటి అమలును ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని సూచించారు. అనంతరం.. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నిర్మల్ జిల్లా శాఖకు శాశ్వత భవన నిర్మాణం చేపట్టేందుకు అనువైన స్థలాన్ని ఎంపిక చేసి కేటాయించాలని ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ సభ్యులు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా సహకార శాఖ అధికారి ఎం. సత్యనారాయణ, రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షులు గొజ్జ జనార్ధన్, వైస్ చైర్మన్ ఎం.సి. లింగన్న, ట్రెజరర్ అల్లాడి రవి, స్టేట్ మేనేజింగ్ కమిటీ సభ్యులు సమన్పల్లి రాఘవులు, సభ్యులు భూమయ్య, గంగన్న, నాగభూషణం, రాజేశ్వర్, రమేష్, ముజాహిద్, సాయన్న, రవీందర్, చిన్నయ్య, రాజన్న, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

- మాజీ కౌన్సిలర్ కౌకుంట్ల అనంత్ రెడ్డి



కీసర, నవంబర్ 6, విజన్ ఆంధ్ర : పట్టభద్రులు ఓటర్లు గా నమోదు చేసుకోవాలని నాగారం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కౌకుంట్ల అనంత్ రెడ్డి అన్నారు. యువకులు, మేధావులు, చదువుకున్న వారు ముందుకు వచ్చి ఓటర్లుగా నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఘట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో డివిజన్ పరిధిలోని పట్టభద్రుల ఓట్లను ఎన్రోల్ చేయించుకోవాలని కోరారు. అర్హులైన పట్టభద్రులు నాగారం మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఏర్పాటుచేసిన శిబిరంలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు.

దిల్సుఖ్ నగర్ లో వేగా జ్యువెలర్స్ నూతన షోరూమ్ వైభవంగా శుభారంభం

-ప్రముఖ సినీనటి ప్రగ్యా జైస్వాల్ సందడే సందడి

ఎల్బీనగర్, నవంబర్ 06 (విజన్ ఆంధ్ర): బంగారు ఆభరణాల సంఘంలో, ఆభరణాల ప్రియులకు శుభవార్త. ప్రముఖ అభరణాల సంస్థగా పేరొందిన వేగా జ్యువెలర్స్ తమ నూతన షోరూమ్ను హైదరాబాద్ చైతన్యపురిలో శుక్రవారం అత్యంత వైభవంగా ఏడవ షోరూంను ప్రారంభించారు. వేగా జ్యువెలర్స్ ప్రచారకర్త, సంస్థకు అత్యంత ఆత్మీయులు నందమూరి బాలకృష్ణ (బాలయ్య బాబు) శుభాశీస్సులతో నూతన షోరూంను ప్రముఖ సినీ నటి ప్రగ్యా జైస్వాల్ ప్రారంభించారు. అనంతరం షోరూం నందు తిరుగుతూ ఖాతాదారులతో కలసి ఆమె సందడి చేసారు. నూతన షోరూం ప్రారంభోత్సవం కార్యక్రమంలో స్థంస చైర్మన్ బండ్లమూడి రామ్మోహన్, మేనేజింగ్ డైరక్టర్ నవీన్ వనమా, ఎగిక్యూటివ్ డైరక్టర్ సుధాకర్ వనమా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలలో ఇది మా 7వ షోరూం అని, హైదరాబాద్ నగరంలో రెండవదని తమ ఖాతాదారుల కోసం ప్రత్యేక ఆఫర్లు ప్రవేశపెట్టామని చెప్పారు. ప్రారంభోత్సవ శుభ





సందర్భంగా బంగారు ఆభరణాలు వేస్టేజీ 2.99 శాతం నుంచి 11.99 శాతం వరకు ఉంటుందని, తయారీ (మేకింగ్) చార్జీలు ఉండవని తెలిపారు. వజ్రాల ఆభరణాల క్యారట్ ధర రూ.47,999/- ఉంటుందని, ఈ ప్రత్యేక ఆకర్షణీయమైన ఆఫర్లు 6 నవంబర్ నుంచి 30 నవంబర్ 2026 వరకు మాత్రమే ఉంటాయని చెప్పారు. నూతన షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా అద్భుతమైన మెగా గోల్డ్ లక్కీ డ్రా నిర్వహిస్తున్నామని మొత్తం 100 మంది విజేతలకు ఒక్కొక్కరికి 5 గ్రాముల 24 క్యారట్ బంగారం చొప్పున మొత్తం 500 గ్రాముల బంగారం విజేతలకు అందించనున్నామని వారు వివరించారు. ఈ నూతన షోరూమ్ వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా సరికొత్త డిజైన్లతో కూడిన బంగారు, వజ్రాభరణాలు, సంప్రదాయ మరియు ఆధునిక నగల కలెక్షన్లు అందుబాటులో ఉంచామని, బంగారు, వజ్రాభరణాల కొనుగోలుపై



ప్రత్యేక ప్రయోజనాలు, ఆకర్షణీయమైన డిస్కౌంట్లు మరియు ఇతర ప్రత్యేక ఆఫర్లు తెలుసుకుని, అందరు ఈ సువర్ణ అవకాశం వినియోగించుకోవలసినదిగా వారు కోరుతున్నారు. వివాహాలు, శుభకార్యాలు, పండుగలు, ప్రత్యేక సందర్భాలకు తగిన విభిన్నమైన ఆభరణాల కలెక్షన్లతో వినియోగదారులకు సరికొత్త షాపింగ్ అనుభూతిని అందించడమే తమ లక్ష్యమని వారు పేర్కొన్నారు. దిల్సుఖ్ నగర్ పరిసర ప్రాంతాల ప్రజలు, ఆభరణాల ప్రియులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వేగా జ్యువెలర్స్ నూతన షోరూమ్ ను సందర్శించి ప్రత్యేక ప్రారంభోత్సవ ఆఫర్లను పొందాలని సంస్థ ఆహ్వానిస్తోంది. రాబోయే వివాహాల సీజన్ కొరకు ప్రత్యేకమైన డిజైన్స్ లో అపురూపమైన బ్రైడల్ కలెక్షన్స్ ఈ ఆఫర్ కాలంలో అందుబాటులోకి తెచ్చామని యాజమాన్యం పేర్కొంది. ఈ మహోత్సవానికి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరై పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
నాగర్‌కర్నూల్ జిల్లా

బి2/1330/2026 తేది.16.10.2026.
గెజ్. నెం.168/2026

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1) ప్రకారము

(భూసేకరణ, పునరావాసం మరియు పునర్వ్యవస్థీకరణలో న్యాయమైన పరిహారం మరియు పారదర్శకత హక్కు చట్టం, 2013 లోని సెక్షన్ 11 మరియు సెక్షన్ 10-ఎ ప్రకారం మినహాయింపు పొందిన ప్రాజెక్టులకు) (తెలంగాణ ఆర్.ఎఫ్.సి.టి.ఎల్.ఎ.ఆర్.ఆర్. నియమాలు, 2014 - రూల్ 6(12) ప్రకారం)

ఫారం. (6)
ప్రాథమిక ప్రకటన

తెలంగాణ ప్రభుత్వము ప్యాకేజి నెం. 29 మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం **డిస్ట్రిబ్యూటరి కెనాల్ - 55** ప్రజా ప్రయోజన ప్రాజెక్టు (పబ్లిక్ పర్పస్) అమలుకై నాగర్‌కర్నూల్ జిల్లా, **కల్వకుర్తి** మండలము, **ఎల్లికట్ట** గ్రామ పరిధిలోని మొత్తం విస్తీర్ణం **1.10** గుంటలు భూమిని భూసేకరణ చేయుటకు ఉద్దేశించినది.

భూసేకరణ, పునరావాసం మరియు పునర్వ్యవస్థీకరణలో న్యాయమైన పరిహారం మరియు పారదర్శకత హక్కు చట్టం, 2013 (ఆర్.ఎఫ్.సి.టి.ఎల్.ఎ.ఆర్.ఆర్. యాక్ట్, 2013) జి.ఓ.ఎం.ఎస్. నెం. 51, నీటిపారుదల శాఖ, తేదీ.25.07.2017 ద్వారా ఈ ప్రాజెక్టును చాప్టర్ -II (సోషల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్) మరియు చాప్టర్ -III (ఫుడ్ సెక్యూరిటీ) నిబంధనల నుండి మినహాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసినది.

పై ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మరియు ఆర్.ఎఫ్.సి.టి.ఎల్.ఎ.ఆర్.ఆర్. యాక్ట్, 2013 లోని సెక్షన్ 11(1) ప్రకారం, జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ జిల్లా తన ప్రొసీడింగ్స్ నెం. బి2/1330/2026 తేది.16.10.2026 ద్వారా భూసేకరణ ప్రక్రియను ప్రారంభించుటకు ఆదేశించినారు.

అదేవిధంగా, సెక్షన్ 43(1) ప్రకారము అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గారిని ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటివ్ అధికారి గాను మరియు, తెలంగాణ ప్రభుత్వము జి.ఓ.ఎం.ఎస్. నెం. 139 ప్రకారము ప్రత్యేక ఉప కలెక్టర్ (ఎస్డిసి) గారిని భూసేకరణ అధికారిగా నియమించడమైనది.

కావున, క్రింద షెడ్యూలులో పేర్కొన్న భూమిని పై ప్రజా ప్రయోజన ప్రాజెక్టు కొరకు భూసేకరణ చేయుటకు ఈ ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయబడుచున్నది.

షెడ్యూల్

గ్రామము: ఎల్లికట్ట మండలం: కల్వకుర్తి జిల్లా: నాగర్‌కర్నూల్

క్ర. స.	సర్వే నెం./ ఎస్.డి. నెం.	పట్టా/ ఇనాం/ ఇ.టి.సి.	భూవర్గీకరణ మెట్ట/ అరుతడి/ తరి	భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.గుం	పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏదైన హక్కులు గల యితర వ్యక్తులు	సరిహద్దులు				చెట్లు		నిర్మాణములు	
						ఉ	ద	తూ	ప	చెట్ల పేర్లు	చెట్ల సంఖ్య	వర్గము	విస్తీర్ణము
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	230	పట్టా	మెట్ట	0.15	యం రాజేశ్వరి భర్త కోటిరెడ్డి (0.021/2) అల్లు లావణ్య భర్త ప్రవీన్ (0.021/2) రంవిధర్‌రెడ్డి తండ్రి వెంకటేశ్వర్‌రెడ్డి (0.021/2) పాండురంగారెడ్డి తండ్రి వెంకటేశ్వర్‌రెడ్డి (0.021/2) శ్రీలత భర్త పాండురంగారెడ్డి (0.021/2) రాఘవమ్మ భర్త రవిందర్‌రెడ్డి (0.021/2) గంట కేశవరెడ్డి తండ్రి రాంరెడ్డి గంట శేఖర్‌రెడ్డి తండ్రి కేశవరెడ్డి గంట సుందర్‌రాంరెడ్డి తండ్రి కేశవరెడ్డి గంట గోవర్ధన్‌రెడ్డి తండ్రి కేశవరెడ్డి	232	226	229	225	లేవు	లేవు	లేవు	లేవు
2	229	పట్టా	మెట్ట	0.14	కటిక చిన్న యంకోజీ తండ్రి రామోజీ (0.041/2) పెద్ద ఎంకోజీ తండ్రి లక్ష్మోజీ (0.041/2) కిషన్‌జీ తండ్రి బాలాజీ (0.05) కటిక లక్ష్మీబాయి భర్త లక్ష్మోజీ కటిక శంకర్‌బాయి భర్త మోహన్‌లాల్ కటికె సక్కుబాయి భర్త చిన్న యంకోజీ కటిక భాసీం భర్త బాలోజీ కటికె శ్రీనివాసులు భర్త బాలోజీ లస్కర్ వెంకటరమణ భర్త కిషన్‌జీ లస్కర్ రమేష్ తండ్రి కిషన్‌జీ గంగాబాయి భర్త పెద్ద యంకోజీ పూలబాయి భర్త పెద్ద యంకోజీ కటికె మోనాజీ భర్త చిన్న బాలోజీ	-	228/1	238	230	లేవు	లేవు	లేవు	లేవు
3	228/1,2	లావణి పట్టా	మెట్ట	0.21	మట్ట నాగయ్య (0.13) మట్ట సరస్వతి భర్త పెంటయ్య (0.08) మట్ట అంజమ్మ భర్త రాములు పూదూరు వెంకటయ్య తండ్రి బాలయ్య మట్ట భాగ్యమ్మ భర్త కృష్ణయ్య మట్ట జంగయ్య తండ్రి నాగయ్య వంగ రాంచంద్రమ్మ భర్త జంగయ్య పూదూరు కృష్ణయ్య తండ్రి సాయిలు పెద్దింటి వెంకటయ్య తండ్రి సాయిలు పూదూరు జంగయ్య తండ్రి సాయిలు పెద్దింటి మానయ్య తండ్రి సాయిలు మట్ట నాగేష్ గౌడ్ తండ్రి ఎల్లయ్య మట్ట రాజుగౌడ్ తండ్రి ఎల్లయ్య పూదూరు ఎల్లయ్య తండ్రి మైసయ్య పూదూరు కేశవులు తండ్రి మైసయ్య పూదూరు శ్రీకాంత్ తండ్రి బాలనాగయ్య పూదూరు నీలమ్మ భర్త కోటయ్య ప్రభుత్వభూమి	229	227	228/2	226	లేవు	లేవు	లేవు	లేవు
			మొత్తము	1.10									

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12 లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు, ప్రత్యేక ఉపకలెక్టరు, **యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్,** మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది. ఇట్టి భూసేకరణకు అవసరమైన భూముల యొక్క నక్షా సదరు కార్యాలయము నందు కార్యాలయపు పనివేళలలో పరిశీలించవచ్చును.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని తెలియచేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా **ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్,** గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకోవచ్చును.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ జి.ఓ.ఎం.ఎస్. నెం. 51, తేది.25.07.2017 ద్వారా భూసేకరణ, నష్టపరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013 లోని అధ్యాయము- II మరియు అధ్యాయము-III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/- స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూ.సే), యూనిట్ –I, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టరు నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్

DIPR RO NO.1114-LA/PP/ADVT/PUB/2026-27 తేదీ 06-11-2026

తూకంలో మోసం..!!

- పేదోడి బియ్యంపై డీలర్ కన్ను
- 24 కిలోల బియ్యంలో 1.5 కిలోలకు పైగా కోత?
- చౌక ధరల దుకాణంలో కాంటా దోపిడీ
- పేదల పొట్ట కొడుతున్న అక్రమార్కులు
- ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకానికి తూట్లు
- కలెక్టర్ చర్యలకై లబ్ధిదారుల డిమాండ్





పెద్దపల్లి బ్యూరో చీఫ్, నవంబర్ 6 (విజన్ ఆంధ్ర): పేద ప్రజలకు ఉచితంగా బియ్యం అందించాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకానికి కొందరు చౌక ధరల దుకాణాల డీలర్లు తూట్లు పొడుస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిరుపేదలకు ఆసరాగా నిలవాల్సిన రేషన్ బియ్యమే అక్రమార్కులకు ఆదాయ వనరుగా మారుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలోని 41వ డివిజన్ పరిధిలో ఉన్న ఓ చౌక ధరల దుకాణంలో బియ్యం పంపిణీ సందర్భంగా తూకంలో భారీగా కోత విధిస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. ప్రభుత్వం నిర్దేశించిన పరిమాణంలో బియ్యం అందించాల్సి ఉండగా, ఎలక్ట్రానిక్ కాంటాపై తూకం వేస్తున్న సమయంలోనే లబ్ధిదారులకు తెలియకుండానే బియ్యం పరిమాణాన్ని తగ్గిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా 24 కిలోల బియ్యానికి సంబంధించి ఏకంగా 1.5 కిలోలకు పైగా తక్కువగా వస్తోందని పలువురు ఆరోపిస్తున్నారు. పేదల హక్కుగా అందాల్సిన బియ్యంలోనే కోతలు విధించడం ఎంతవరకు సమంజసమని బాధితులు ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతుంటే, మరోవైపు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న బియ్యంలోనూ కోతలు విధిస్తే పేద కుటుంబాలు ఎలా జీవించాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కిలోల కొద్దీ బియ్యం మాయమవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంపై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు తక్షణమే స్పందించి, సదరు రేషన్ దుకాణంలోని ఎలక్ట్రానిక్ కాంటాలను తనిఖీ చేయడంతో పాటు పంపిణీ చేస్తున్న బియ్యం తూకాన్ని స్వయంగా పరిశీలించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లబ్ధిదారులకు అందాల్సిన పూర్తి కోటాను అందించకుండా అక్రమాలకు పాల్పడుతున్నట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పేదల ఆకలి తీర్చాల్సిన ప్రభుత్వ పథకాన్ని కొందరి అక్రమ సంపాదనకు వేదికగా మారనివ్వకూడదని, రేషన్ బియ్యం పంపిణీలో పారదర్శకతను నిర్ధారించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

అమెరికాలో నల్గొండ యువతి అదృశ్యం

నల్గొండ : నల్గొండ జిల్లాకు చెందిన యువతి అమెరికా లో మిస్సింగ్ అయింది. కనగల్ మండలం శాబ్దులాపురం గ్రామం నుంచి యాదగిరిరెడ్డి?రూప దంపతుల కుమార్తె శ్రీజ (23) ఉన్నత చదువుల కోసం అమెరికాలోని బోస్టన్‌కు వెళ్లింది. ఓ కళాశాలలో చదువుతూ పార్ట్‌టైమ్ జాబ్ చేస్తోంది. ఈ నెల 2వ తేదీన వాకింగ్‌కు వెళ్లి తిరిగి రాలేదని, ఫోన్ లొకేషన్ సమీపంలోని బీచ్ వద్ద చూపిస్తోందని తోటి విద్యార్థినులు తల్లిదండ్రులకు సమాచారం అందించారు.

తెలంగాణ ప్రభుత్వం
దేవాదాయ ధర్మాదాయశాఖ,శ్రీ మల్లిఖార్జున స్వామి దేవస్థానం
గ్రామ రేకులకుంట, మంచ దుబ్బాక జిల సిద్దిపేట.

ప్రకటన తేది: 05.11.2026

ఇందు మూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా! ఈ దిగువ తెలిపిన వేలములు తేది: 20.11.2026 శుక్ర వారము రోజున మధ్యాహ్నం గంట 12.30నిలకు సదరు దేవాలయ ఆవరణలో నిర్వహించబడును. ఆసక్తి గలవారు డిపాజిట్ చెల్లించి బహిరంగ వేలములో పాల్గొనగలరు.

క్ర. సం.	వేలము వివరములు	ధరవత్తు (డిపాజిట్ పెట్టవలసిన రూపాయలు)	కాలపరిమితి
1	కొబ్బరికాయలు, పూజ మరియు కిరాణ సామాగ్రి అమ్ముకొను హక్కు	రూ. 1,00,000.00	తేది: 01.01.2027 నుండి 31.12.2027 (ఒక సంవత్సరము)
2	బోనం వంట పాత్రలు అమ్ముకొను హక్కు	రూ. 1,00,000.00	
3	కూల్డ్రింక్స్ (జ్యూస్, ఐస్క్రీమ్ మినహా) అమ్ముకొను హక్కు	రూ. 50,000.00	

వేలము పాట షరతులు మరియు ఇతర వివరములకు ఆలయ కార్యాలయము నందు సంప్రదించగలరు.
సం/- కార్యనిర్వాహణాధికారి

DIPR RO NO.13269-PP/CL/ADVT/2026-27 తేదీ 06-11-2026

ముడ నమ్మకాలు నమ్మి ఇద్దరు మృతి



కామారెడ్డి బ్యూరో నవంబర్ 6(విజన్ఆంధ్ కామారెడ్డి జిల్లా, కామారెడ్డి మండలం లింగైపల్లి కి చెందిన సోమిశెట్టి రజిత,తండ్రి టేక్రియల్ వాసి పెద్ద నరసయ్య లు ముడ నమ్మకాలు నమ్మి మృతి చెందారు. దేవునిపల్లి ఎస్సై రంజిత్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. లింగైవల్లి కి చెందిన సోమిశెట్టి రజిత భర్త మల్లేశం గత 2 నెలల క్రితం యాక్సిడెంట్ అయ్యింది. ఆరోగ్యం బాగా లేకపోవడంతో, ఇంటి వద్దనే ఉంటున్నాడు. అతనికి ఆరోగ్యం బాగా లేకపోవటం తో అతనికి దిష్టి తీయాలనే ఆలోచనతో, సోమిశెట్టి రజిత యొక్క తండ్రి, టేక్రియల్ కు చెందిన పెద్ద నరసయ్య కూతురు ఇంటికి గురువారం లింగైపల్లి కి వచ్చి రాత్రి 10 గంటల సమయంలో ఇంట్లో మల్లేశంకు దిష్టి తీసి, చెరువులో దిష్టిని వేయడానికి రజిత, ఆమె తండ్రి సుంకరి పెద్ద నరసయ్య లు కొట్టాల్ పల్లి చెరువు వద్దకు వెళ్లి, దిష్టి పడవేసి క్రమంలో, చెరువు లోతు ఎక్కువగా ఉండటం వల్ల, ప్రమాదవశాత్తు ఇద్దరు అందులో పడి మరణించినట్లు తెలిపారు.

వివాహేతర సంబంధానికి అడ్డు తలుగుతున్నారని ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య



భూపాలపల్లి జిల్లా 06 నవంబర్ (విజన్ ఆంధ్ర) భూపాలపల్లి మండలం గొల్ల బుద్ధారం గ్రామానికి చెందిన అజ్మీర చందు నాయక్ (39) భార్య పావని తన ప్రియుడితో కలిసి గురువారం రాత్రి 1 గంట సమయంలో అతి దారుణంగా చంపేశారు. మృతునికి ఇద్దరు కుమారులు అనాధలుగా అయ్యారు. వివరాల్లోకి వెళితే గొల్ల బుద్ధారం గ్రామానికి చెందిన ధరావత్ సంతోష్ పావనితో గత కొంతకాలంగా అక్రమ సంబంధం పెట్టుకున్నట్లు సమాచారం ఈ విషయంగా పావని భర్త చందు నాయక్ తరచుగా గొడవ చేస్తూ ఉండేవాడు ఈ క్రమంలో చందు నాయక్ ను అడ్డు తొలగించాలని భార్య పావని తన ప్రియుడు సంతోష్ లు కలిసి ప్లాన్ వేసుకున్నట్లు తెలిసింది అంతేకాక ఈ విషయంలో గత మూడు రోజుల క్రితం పంచాయతీ చేయాలని స్థానిక సర్పంచ్ వద్దకు వెళ్తే శుక్రవారం పంచాయతీ కి సమయం ఇచ్చినట్లు సమాచారం దీంతో పంచాయతీలో పూర్తి సమాచారం బట్టబయలవుతుందని ముందస్తుగానే పావని తన ప్రియుడితో కలిసి రాత్రి ఒంటిగంట సమయంలో నిద్రిస్తున్న చందు నాయక్ ను అతి దారుణంగా చంపినట్లు తెలుస్తోంది. అనంతరం శవాన్ని ఎడ్ల బండిలో చికినపల్లి శివారులో పడవేసినట్లు సమాచారం ఈ విషయం గ్రామస్తుల ద్వారా పోలీసులకు సమాచారం అందరంతో భూపాలపల్లి డి.ఎస్.పి ఏ.సంపత్ రావు భూపాలపల్లి గణపురం సిఐలు శ్రీనివాస్, కరుణాకర్ రావు ఎస్సై పవన్ సంఘటన స్థలానికి చేరుకొని మటన్ సంబంధించిన వివరాలను సేకరించారు.

ఇంటి తాళం పగులగొట్టి బంగారు, వెండి ఆభరణాలు చోరీ చేసిన ఇద్దరు నిందితుల అరెస్ట్‌లిచోరీ సొత్తు విక్రయించగా వచ్చిన రూ.33,000 నగదు, దొంగిలించిన మోటార్ సైకిల్ స్వాధీనం

పాత నేరస్తుడితో పాటు చోరీ సొత్తు విక్రయించడంలో సహకరించిన మరో వ్యక్తి అరెస్ట్..టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు

ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 6 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ పట్టణంలోని క్రాంతి నగర్‌లో తాళం వేసిన ఇంటినీ ఉండటాన్ని గమనించిన లిసర్వాడే గంగాధర్‌లి ఈ నెల 03.న ఇంటి తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి బీరువా లాకర్‌ను ధ్వంసం చేసి ఒక జత బంగారు కమ్మలు, ఒక జత మాటీలు, ఒక జత వెండి పట్టీలు, రూ.5,000 నగదును చోరీ చేశాడు.అనంతరం చోరీ చేసిన ఆభరణాలను విక్రయించేందుకు తనకు పరిచయస్తుడైన లిఇసుకల విష్ణు చాంద్ ఏ కిస్టులి సహాయం కోరగా, అతను అశోక్ రోడ్డులోని బంగారు దుకాణంలో ఆభరణాలను విక్రయించి రూ.33,000 తీసుకువచ్చి గంగాధర్‌కు అందజేశాడు. అదే రోజు రాత్రి సాయి వైన్స్ సమీపంలో హీరో హోండా మోటార్ సైకిల్‌ను కూడా గంగాధర్ దొంగిలించాడు.

ఈ క్రమంలో 2 టౌన్ పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా మోటార్ సైకిల్‌పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వారిని అదుపులోకి తీసుకొని విచారించారు. వారి వద్ద నుంచి రూ.33,000 నగదు, దొంగిలించిన హీరో హోండా మోటార్ సైకిల్ను స్వాధీనం చేసుకున్నారు.నిందితుల వివరాలు:1. నర్వాడే గంగాధర్ (32), తండ్రి నాందేవ్, క్రాంతి నగర్, ఆదిలాబాద్.2. ఇసుకల విష్ణు చాంద్ ఏ కిస్టు (50), తండ్రి నరసింహులు, క్రాంతి నగర్, ఆదిలాబాద్.ప్రధాన నిందితుడు గంగాధర్ గతంలో కూడా పలు దొంగతనాల కేసుల్లో జైలుకు వెళ్లి వచ్చినట్లు విచారణలో వెల్లడైంది. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రణయ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ వద్ద ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలి

టైలర్స్, పోలీస్ కాలనీల్లో మురుగునీటి సమస్యకు చెక్ :జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 6)విజన్ ఆంధ్ర)పట్టణంలోని 14వ వార్డు పరిధిలో ఉన్న టైలర్స్ కాలనీ, పోలీస్ కాలనీల్లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. స్థానికులతో ముఖాముఖి మాట్లాడి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలోని మినరల్ వాటర్ ప్లాంట్ వద్ద ఇంకుడు గుంతల నిర్మాణాలు, కాలనీలో డ్రైనేజీ వ్యవస్థను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మురుగునీటి కాలువలు సరిగా లేకపోవడంతో నీరు ఇళ్ల మధ్యలోనే నిలిచిపోతోందని ప్రజలు తెలపగా.. సమస్య శాశ్వత పరిష్కారానికి టీయూఎఫ్ఐడీసీ ద్వారా మొత్తం రూ. 2.80 కోట్ల నిధులు మంజూరైనట్లు వెల్లడించారు. 14వ వార్డులోని టైలర్స్ కాలనీ, పోలీస్ కాలనీల్లో సీసీ డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణానికి రూ. 1 కోటి, అలాగే వార్డు పరిధిలో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణానికి మరో రూ. 1.80 కోట్లు మంజూరయ్యాయని ఆయన స్పష్టం చేశారు. టెండర్ ప్రక్రియ కారణంగా కొంత జాప్యం జరిగిందని, వెంటనే డ్రైనేజీ లెవెల్స్ సరిచూసుకుంటూ ఎక్కడా నీరు నిలవకుండా పకడ్బందీగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ఇళ్ల నుంచి వచ్చే వృథా, మురుగు నీరు రోడ్లపైకి రాకుండా ప్రతి ఇంటి ఆవరణలో తప్పనిసరిగా ఇంకుడు గుంత నిర్మించుకోవాలని, దీనిద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. బోరు నీరు కలుషితమై రంగు మారుతోందని స్థానికులు తెలుపగా, వెంటనే మెకానిక్‌ల సాయంతో ఆ బోర్లను ఫ్లషింగ్ చేయించి శుభ్రం చేయించాలని సూచించారు.ఈ క్షేత్ర పరిశీలనలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, మావల తహసిల్దార్ వేణు, స్థానిక కౌన్సిలర్ వెంకటేష్, మున్సిపల్ ఇంజనీరింగ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాదు,జిల్లాలో పకడ్బందీగా 'అగ్రిస్టాక్' అమలు, రైతుల సేవల్లో పారదర్శకతే లక్ష్యం

జిల్లా టాస్క్‌ఫోర్స్ సమావేశంలో కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 6 (విజన్ ఆంధ్ర)వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతను జోడించి, రైతులకు ప్రభుత్వ పథకాలు, సేవలను మరింత పారదర్శకంగా అందించేందుకు ఉద్దేశించిన 'అగ్రిస్టాక్' ప్రాజెక్టును జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశం మందిరంలో అగ్రిస్టాక్ అమలు, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సవాళ్ల పరిష్కారంపై ఆయన అధ్యక్షతన జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ రంగానికి సంబంధించి మౌలిక డేటా నాణ్యతను మెరుగుపరచడం, భూ రికార్డులను సమగ్రంగా అనుసంధానం చేయడంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఫార్మర్ రిజిస్ట్రీ అప్‌డేషన్, జియో-రిఫరెన్స్ భూ రికార్డులతో డిజిటల్ క్రాప్ సర్వేను పక్కాగా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలోని పలు గ్రామాల్లో వంద శాతం డిజిటల్ క్రాప్ సర్వే పూర్తయిందని, సాంకేతిక సమస్యలు ఉన్నచోట తప్పుల సవరణ, మ్యాపింగ్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఆధార్ లింకింగ్, ఈ-కేవైసీ, ఓటీపీ సమస్యల వల్ల రైతుల నమోదులో వస్తున్న ఆటంకాలను వేగంగా పరిష్కరించి, ధ్రువీకరించిన ఫార్మర్ ఐడీ ద్వారా పారదర్శకంగా సేవలు అందేలా చూడాలన్నారు. సొంత భూమి లేని కౌలు రైతులకు, నాన్-డీఏస్ రైతులకు ఎదురవుతున్న గుర్తింపు సమస్యలను అధిగమించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అగ్రిస్టాక్ డేటా ఆధారంగా పంటల బీమా, మార్కెట్ సదుపాయాలు, లాజిస్టిక్స్ రైతులకు వ్యవసాయ రుణాలు సులభంగా అందేలా కన్సెంట్-బేస్డ్ డిజిటల్ విధానాలను రూపొందించాలని పేర్కొన్నారు. క్షేత్రస్థాయి సవాళ్లను గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన ప్రతిపాదనలను నవంబర్ 5 వ తేదీలోగా ప్రభుత్వానికి సమర్పించాలన్నారు. సంబంధిత ప్రతిపాదనలు, టాస్క్‌ఫోర్స్ డాక్యుమెంట్లను అగ్రిస్టాక్ పోర్టల్‌లో నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం విధిగా అప్‌లోడ్ చేయాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ వంశీకృష్ణ, డీఆర్డీవో రవీందర్ రాథోడ్, డీఎంహెచ్ఓ అధికారి గజానన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ ప్రభాకర్, డీహెచ్ఎస్వో సందీప్, మార్క్‌ఫెడ్ డీఎం మహేష్ కుమార్, గిరిజన సంక్షేమ శాఖ డీడీ అశోక్, సీపీవో వెంకట రమణ, ఇంచార్జి వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, టెక్నికల్ ఏవో విశ్వామిత్ర, విశ్వనాథ్, ఈడియం రవి, సైంటిస్ట్ శ్రీధర్ చౌహాన్, రామ్ గోపాల్ వర్మ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

9న ఆదిలాబాద్‌కు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రాక ఐటీ టవర్ ప్రారంభోత్సవం

కేటీఆర్ సొంత చెల్లి చేసిన విమర్శలకు సమాధానం చెప్పలేక కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలా? డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 6 (విజన్ ఆంధ్ర)ఈనెల 9 న ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విచ్చేయనున్నారని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ గారు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఐటీ టవర్‌నుప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నరేష్ జాదవ్ మాట్లాడుతూ, ఆదిలాబాద్ జిల్లాను ఐటీ రంగంలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని అన్నారు. ఐటీ టవర్ ప్రారంభంతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, ఐటీ రంగంలో ఉద్యోగ అవకాశాలకు కొత్త మార్గాలు ఏర్పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో అభివృద్ధికి నోచుకోని ఆదిలాబాద్ జిల్లాకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి ఫలాలను అందిస్తోందని పేర్కొన్నారు.అలాగే దీపావళి పండుగ సందర్భంగా నూతనంగా ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకున్న పేద కుటుంబాలన్నీ తమ ఇళ్లలో సంతోషంగా ఇందిరమ్మ సంబరాలు జరుపుకోవాలని డా. నరేష్ జాదవ్ ఆకాంక్షించారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ఇటీవల ఆదిలాబాద్ జిల్లాకు వచ్చిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముందుగా తన సొంత సోదరి ఇంద్రవెల్లిలో చేసిన విమర్శలకు సమాధానం చెప్పాలని నరేష్ జాదవ్ డిమాండ్ చేశారు.చనాకా కోరాట బ్యారేజ్ నిర్మాణాన్ని రూ.350 కోట్ల అంచనాతో ప్రారంభించి, చివరకు రూ.1,800 కోట్లకు పెంచిన వ్యవహారంలో అవినీతి జరిగిందని, జిల్లాలో ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందించలేదని ఆయన ఆరోపించారు. ఈ అంశాలపై కేటీఆర్ సోదరి చేసిన విమర్శలకు సమాధానం చెప్పకుండా, ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు.కేటీఆర్ ముందు మీ ఇంట్లో తలెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పండి. ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించండి. మీ పాలనలో జరిగిన తప్పిదాలకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బాధ్యులను చేయాలని చూస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవకతవకలు జరిగా కమీషన్ల కోసమే ప్రాజెక్టుల అంచనాలు పెంచి దోచుకు తిన్నారని ఆయన అన్నారు. వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి రైతులకు సాగునీరు అందించలేకపోయారని విమర్శించారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం నుంచి బ్యారేజీల నాణ్యత వరకు అనేక అంశాలపై ప్రశ్నలు తలెత్తినప్పుడు వాటికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత గత పాలకులపై ఉందని అన్నారు. ప్రజాధనాన్ని ఖర్చు చేసిన ప్రాజెక్టుల విషయంలో బాధ్యత వహించకుండా, నేడు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు.ఎల్‌నినో ప్రభావాన్ని కూడా రాజకీయాలకు వాడుకోవడం సిగ్గుచేటుదేహ్యాస్తుగా ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు, వర్షాభావ పరిస్థితులు ఏర్పడుతుంటే, తెలంగాణ రాష్ట్రంలోనే కరువు ఏర్పడినట్లు కేటీఆర్ మాట్లాడటం బాధ్యతారాహిత్యమని నరేష్ జాదవ్ విమర్శించారు. ప్రకృతి వైపరీత్యాలను కూడా రాజకీయ విమర్శలకు ఉపయోగించుకోవడం సరికాదని హితవు పలికారు.రైతుల కష్టాలు తెలిసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, రైతులకు అండగా నిలవడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రాష్ట్రంలో కరువు ప్రభావం ఉన్న మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి రైతులను ఆర్థికంగా ఆదుకోవడానికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన అన్నారు.ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తోందని డా. నరేష్ జాదవ్ తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం.రూ.500కే గ్యాస్ సిలిండర్.అర్హులైన కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్.రైతులకు రూ.2 లక్షల వరకు పంట రుణమాఫీ.అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు.అర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ.ఇలా రాష్ట్రంలోని ప్రతి అర్హమైన కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుతోందని ఆయన వివరించారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కొత్త రేషన్ కార్డుల కోసం పేదలు కార్యాలయాల చుట్టూ తిరిగినా పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు అందించిందని గుర్తు చేశారు. త్వరలోనే అర్హులైన ఒంటరి మహిళలు, దివ్యాంగులకు నూతన పింఛన్లు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.అధికారం కోల్పోయిన అసహనంతోనే కేటీఆర్ విమర్శలుపదేళ్ల అధికారంలో ఉండి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చలేకపోయిన బీఆర్ఎస్ నాయకులు, నేడు అధికారం కోల్పోయిన అసహనంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని డా. నరేష్ జాదవ్ ఎద్దేవా చేశారు.ప్రజలు మార్పు కోరుకుని కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని అప్పగించారని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు.కేటీఆర్ విమర్శలు చేయడం మానుకుని, గత పదేళ్లలో మీ ప్రభుత్వం చేసిన అప్పులు, ప్రాజెక్టుల ఖర్చులు, రైతులకు అందని సాగునీరు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలపై ప్రజలకు సమాధానం చెప్పాలి. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే దాన్ని చూసి ఓర్వలేక విమర్శలు చేయడం వల్ల ప్రజల విశ్వాసాన్ని తిరిగి పొందలేరు.ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి ఐటీ టవర్ ఒక కొత్త మైలురాయిగా నిలుస్తుందని, రానున్న రోజుల్లో జిల్లాలో మరిన్ని పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని డా. నరేష్ జాదవ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మాజీ టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గంద్రత్ సుజాత, మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి, మాజీ డిసిసి సాజిద్ ఖాన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖిజర్ పాషా, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ మంగేష్ కుమార్, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు మునిగేల నర్సింగ్, ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు పరమేశ్వర్, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ బండి దేవదాస్ చారి, అత్తర్ అలీ, మల్యాల కరుణాకర్, జిల్లా కాంగ్రెస్ ఆఫీస్ ఇంచార్జ్ గౌలి సంజీవ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజేషన్ ఇన్చార్జ్ బెజ్జంకి అనిల్ కుమార్ , జవహర్ బాల్ మంచ్ జిల్లా చైర్మన్ గుడిపల్లి నగేష్ ,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి, శివాజీ కాంప్లె , అప్సర్ ఖాన్, జాదవ్ రాధేశం , రసూల్ ఖాన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దండారి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎంపీ మాజీ ఎమ్మెల్యే రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 6 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ జిల్లా సాత్నాల మండలం లోని జమిని గ్రామంలో నిర్వహించిన ఆదివాసీల సంప్రదాయ పండుగైన దండారి ఉత్సవాల్లో మాజీ ఎంపీ మాజీ ఎమ్మెల్యే రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు పాల్గొన్నారు.ముందుగా గ్రామస్తులు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.కళాకారులు సంప్రదాయ వేషధారణలో చేసిన నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు మన ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపునిస్తాయని పేర్కొన్నారు. అలాగే ప్రతి దండారి లకు షెడ్డు నిర్మించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని దానిని కూడా సాధిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తొమ్మిది తెగల ఆదివాసీ జే ఏ సీ చేర్మెన్ చుంచూమకృష్ణ దొర,అడప కోశేరావు, తానాజీ, పురుషోత్తం, మోహన్ రావు, కనక తులసిరామ్ తదితరులు పాల్గొన్నారు

నోటి ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి : డాక్టర్ సోనియా దత్తా



హైదరాబాద్, నవంబర్ 06 (విజన్ ఆంధ్ర) : పండుగల సమయంలో మిఠాయిలను తరచుగా తీసుకోవడం వల్ల దంతాల ఎనామెల్ దెబ్బతిని, పుచ్చులు ఏర్పడే ప్రమాదం ఉందని ప్రముఖ దంత వైద్యురాలు డాక్టర్ సోనియా దత్తా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తీపి పదార్థాలను మితంగా తీసుకోవాలని, భోజనంతో పాటు తీసుకోవడం, నీటితో నోరు పుక్కిలించడం, పడుకునే ముందు బ్రష్ చేయడం వంటి అలవాట్లు పాటించాలని సూచించారు. రోజువారీ నోటి సంరక్షణకు తోడ్పడేలా తోమర్ బీజ్(జాంతోక్స్ తైలమ్ అలటమ్), పుదీనా సత్వ కలిగిన డాబర్ రెడ్ పేస్ట్‌ను ప్రస్తావించారు. దీనికి ఇండియన్ డెంటల్ అసోసియేషన్(ఐడిఎ) ఆమోదం ఉందని పేర్కొన్నారు. పండుగల ఆనందంతో పాటు నోటి ఆరోగ్యానికీ ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె సూచించారు.

దోమకొండ మండల పరిషత్ అభివృద్ధి సమావేశం



కామారెడ్డి బ్యూరో నవంబర్ 6 దోమకొండ(విజన్ ఆంధ్ర)కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలో అభివృద్ధి పనులపై మండల స్థాయి సమీక్ష సమావేశంను శుక్రవారం నిర్వహించారు.దోమకొండ మండలంలో గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, వివిధ శాఖల పనితీరుపై ప్రతి 45 రోజులకు ఒకసారి నిర్వహించే మండల స్థాయి సమీక్ష సమావేశం తేదీ ఉదయం 10:30 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం, దోమకొండలో మండల ప్రత్యేక అధికారి జ్యోతి అధ్యక్షతన జరిగిందిఈ సమావేశంలో గ్రామ పంచాయతీల సర్పంచులు, మండల స్థాయి అధికారులు పాల్గొని వివిధ శాఖల పనితీరు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై ఎల్ ని నో పై సంసిద్ధత చర్యలు సమీక్షించారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా అందించడంతో పాటు గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని మండల ప్రత్యేక అధికారి సూచించారు.

మార్కెట్ కమిటీ దాడువాయి యూనియన్ భవన ముని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి

ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 6 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని దాడువాయి యూనియన్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం యూనియన్ సభ్యులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఎం.ఓ. గజానన్, కొనుగోలుదారుల సంఘం అధ్యక్షులు దినేష్ రెడ్డి, ఆర్తిదారుల సంఘం అధ్యక్షులు భూమా రెడ్డి, మునీమ్ సంఘం అధ్యక్షులు ఆశన్న , దాడువాయి యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు నాయిని సుదర్శన్, ఏఎంసీ మెంబర్ పోశెట్టి, యూనియన్ కార్యవర్గ సభ్యులు గంగన్న, చారి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీకే బెదిరింపులు నగదు తీసుకుంటుండగా దొరికిపోయిన నిందితులు

హైదరాబాద్‌డీప్‌ఫేక్ వీడియోలతో ఎంఐఎం బహిష్కృత ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ బేగ్‌కు బెదిరింపులు వచ్చాయి. నిందితులు రూ.5 కోట్లు డిమాండ్ చేసారు. మార్ఫింగ్ ఫోటోలు, డీప్‌ఫేక్ వీడియోలు సృష్టించి.. వాటిని ఎమ్మెల్సీకి పంపించి బెదిరించారు. తమకు రూ.5 కోట్లు ఇవ్వాలని.. లేదంటే ఆ వీడియోలు బయట పెడతామంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. వారి బెదిరింపులకు భయపడిపోయి.. తొలుత రూ.5 లక్షలు ఇచ్చారు. బెదిరింపులు మితిమీరడంతో మీర్జా రహ్మత్ బేగ్ పోలీసులకు ఫిర్యాదు చేసాడు. పథకం ప్రకారం ఇబ్రహీంబాగ్‌లోని ఎమ్మెల్సీ ఆఫీసు వద్ద మరో రూ.5 లక్షలు తీసుకుంటుండగా ముఠాను నార్సింగి పోలీసులు పట్టుకున్నారు. ఏడుగురు నిందితులను అరెస్టు చేసారు. ప్రధాన నిందితుడు ఏ-1తో పాటు మరికొందరు పరారీలో ఉండగా.. వారి కోసం గాలింపు చర్యలు ప్రారంభించారు.

సంతోష్ శెట్టి సోదరుడిని పరామర్శించిన ప్రశాంత్ కుమార్ రెడ్డి



కృష్ణ, నవంబర్ 6(విజన్ ఆంధ్ర)కృష్ణా మండలం, గుడెబల్లూర్ గ్రామానికి చెందిన డి సి సి కార్యవర్గ సభ్యులు సంతోష్ శెట్టి తమ్ముడికి ఇటీవల బ్రెయిన్ ఆపరేషన్ జరగడంతో ప్రస్తుతం రాయచూరులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను శుక్రవారం నారాయణపేట జిల్లా డిసిసి అధ్యక్షులు కె ప్రశాంత్ కుమార్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా డిసిసి అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి వైద్యులను కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా పంచాయతీ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ నినో ఇబ్బందులను ఎదుర్కొనేందుకు సమిష్టిగా కృషి భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ మధుమోహన్



గద్వాల నవంబర్ 6 (విజన్ ఆంధ్ర బ్యూరో)ఎల్ నినో ఇబ్బందులను ఎదుర్కొనేందుకు జిల్లా అధికార యంత్రాంగం సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని అదనపు కలెక్టర్ మధుమోహన్ అన్నారు. హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శుక్రవారం పలువురు ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో వివిధ అంశాలపై సమీక్షించారు. పీఎం శ్రీ పాఠశాలల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. తాగునీటి సమస్యలు ఉత్పన్నమవ్వకుండా ప్రత్యేక కార్యాచరణతో తగు చర్యలు చేపట్టాలన్నారు. చేతిపంపుల మరమ్మత్తులు, పైప్ లైన్స్ లీకేజీలను అరికట్టడం వంటి పనులను చేయించాలన్నారు. వివి జీరాంజీ పథకంలో భాగంగా ప్రస్తుత కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు పెద్ద ఎత్తున రైతు కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఈ ఏడాదిలోనే అత్యధికంగా ఇటీవల 5.38 లక్షల కూలీలకు ఉపాధి పనులు కల్పించిన రికార్డు రావడం గర్వకారణం అన్నారు. జలసిరి పనులను ఎక్కువగా చేపట్టడం వలన నీటి సంరక్షణకు కృషి చేయవచ్చన్నారు. ఆసరా పెన్షన్ల దరఖాస్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పరిశీలించి అర్హుల జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. రెండో విడత మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ఇళ్లల్లో గృహప్రవేశం చేసిన లబ్ధిదారులతో కలిసి ప్రజాప్రతినిధులు, అధికారులు దీపావళి వేడుకల్లో పాల్గొనాలన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు, ఇతర అవసరాలకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నర్సింగరావు, సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ మధుమోహన్ మాట్లాడుతూ జిల్లాలో మల్లమ్మ కుంట రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణను వేగవంతం చేశామని, అవార్డు పాసైన రైతులకు సత్వరమే డబ్బులు చెల్లించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసినందున ప్రజలకు తాగునీటి విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా కార్యాచరణతో ముందుకెళ్లాలన్నారు. రబీ సీజన్ లో రైతులు తమబోరు బావుల్లో నీటి లభ్యత ఆధారంగా ఆరుతడి పంటలు మాత్రమే సాగు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, ఆర్డీవో శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో మంజుల, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

25వ రోజుకు చేరుకున్న ఎన్‌హెచ్‌ఎం జేఏసీ నిరవధిక సమ్మె

ధన్వంతరి జయంతి సందర్భంగా ధర్నా శిబిరంలో ధన్వంతరి హోమం



నారాయణపేట ప్రతినిధి, నవంబర్ 6 (విజన్ ఆంధ్ర) తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 25వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ధన్వంతరి జయంతి, ధన త్రయోదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ధర్నా శిబిరం వద్ద ప్రత్యేకంగా ధన్వంతరి హోమం నిర్వహించారు. ఆరోగ్యానికి అధిదేవతగా భావించే శ్రీ ధన్వంతరి స్వామిని పూజిస్తూ ఉద్యోగులు హోమ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, సమాజంలో ఆరోగ్య సంపద వెల్లివిరియాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అదే సమయంలో తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరి, ఉద్యోగుల జీవితాల్లో కూడా వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. 25 రోజులుగా వివిధ రూపాల్లో నిరసనలు, ఆందోళనలు కొనసాగిస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి తమ సమస్యల పరిష్కారానికి స్పష్టమైన హామీ లభించకపోవడంతో ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ సేవలను గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం యూనియన్ ప్రధాన కార్యదర్శి వెంకట రమణ, కోశాధికారి రాఘవేందర్, సభ్యులు వినోద్, కిరీటి, తిరుపతి, మోనేష్ చారి, విరోజా, రేణుక, సౌందర్య, గాయత్రి, నవీన, సుమన, రామేశ్వరి, ఆశాజ్యోతి, సావిత్రమ్మ, రామలింగమ్మ, నాగజ్యోతి, సుమిత్ర, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



గద్వాల నవంబర్ 6 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రములో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల నియోజకవర్గం లో అన్ని మండలాలు, టౌన్ సంబంధించిన ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన వారికి గుడిసెలు ఉన్నవారికి లబ్ధిదారులు అర్హులైన వారికి ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా గుడిసెలు ఉన్నవారికి 85 మందికి లబ్ధిదారులు అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,గతంలో ఈ ప్రాంతంలోని ప్రజలు వలసలుగా వెళ్లేవారు కానీ నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి మీ ప్రాంతంలోని ప్రజల అభివృద్ధి కొరకు కృషి చేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీ లో భాగంగా ఇప్పటికే రెండు గ్యారెంటీ లను పూర్తి చేయడం జరిగింది. మహిళా ప్రీ, 500 రూపాయల సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రైతులకు రైతు రుణమాఫీ, రైతు బంధు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, అందించడం జరుగుతుంది. ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు సొంత ఇంటి లేక కూలి గుడిసెలో నివసిస్తున్న వారికి ప్రభుత్వము దూర దృష్టితో ఆలోచించి ఐదు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఇందిరమ్మ ఇల్లు ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లును కట్టించి ప్రతి ఒక్క పేద ప్రజల సొంతింటి కలను ఇందిరమ్మ ఇల్లు తోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఎక్కువ అప్పుల భారం పడకుండా ప్రతి ఒక్కరూ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని తెలిపారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో గుడిసెలు లేకుండా ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం ప్రతి ఒక్కరు మంజూరైన వారు ఇంటి నిర్మాణాలు పనులను ప్రారంభించాలని కోరారు. అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా నా వంతు కృషి చేయడం జరుగుతుంది తెలిపారు. ఎవరు కూడా ఆందోళన పడాల్సిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నర్సింహాలు యాదవ్, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, , ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్‌జిల్లా సీనియర్ నాయకులు గద్దం కృష్ణారెడ్డి , రమేష్ నాయుడు, విక్రమ్ సింహారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, పిఏసిఎస్.చైర్మెన్ తిమ్మారెడ్డి, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజశేఖర్ మాజీ ఎంపీపీలు, విజయ్, రాజారెడ్డి కౌన్సిలర్స్, సర్పంచులు, మాజీ కౌన్సిలర్, మాజీ సర్పంచులు, సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

రాష్ట్ర గొర్రెలు, మేకల సహకార సమాఖ్య చైర్ పర్సన్ సరితా తిరుపతయ్య



గద్వాల నవంబర్ 6 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని సరిత అమ్మ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఎన్‌హెచ్‌ఎం (ఎన్‌ఎచ్‌ఎం) జాయింట్ యాక్షన్ కమిటీ తెలంగాణ రాష్ట్రానికి చెందిన వైద్య ఆరోగ్య కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల సహకార సమాఖ్య (టిజిఎస్టీడిసిఎఫ్ఎల్) చైర్‌పర్సన్ సరితా తిరుపతయ్య ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్లను వివరించి వినతిపత్రం అందజేశారు. ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి, సంబంధిత ప్రభుత్వ పెద్దలు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని సరితమ్మ హామీ ఇచ్చారు.

ఉత్సహంగాకొనసాగినసబ్ జూనియర్ బాలుర కబడ్డీ ఎంపికలు



నారాయణపేట, నవంబర్ 6 (విజన్ ఆంధ్ర) నారాయణపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నారాయణపేటలో సబ్ జూనియర్ బాలుర ఎంపికలు శుక్రవారంఉత్సాహంగా నిర్వహించారు. కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నారం వెంకటప్ప నేతృత్వంలో కొనసాగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లైన్ హరి నారాయణ బట్టడ్ కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జి ఆర్ రెడ్డి,బి నర్సిములు, ట్రెజరర్ కార్తీక్ హాజరై హరి నారాయణ భక్త మాట్లాడుతు క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలవాలన్నారు జి ఆర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు నారాయణపేట జిల్లాకు ఎంపికై రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధిస్తే ప్రోత్సాహక బహుమతి అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడ అధికారి శెట్టి వెంకటేష్,జిల్లా బాధ్యులు సాయినాథ్ పేట టి ఎస్ ప్రధాన కార్యదర్శి బాలరాజ్, మౌలానా, రాజశేఖర్, బసంత్ రెడ్డి ఫర్వీన్ బేగం, ఆర్గనైజ్ సెక్రెటరీ అంజిలన్న, నరసింహ,క్రీడాకారులు పాల్గొన్నారు.

రైలులో భారీ అగ్నిప్రమాదం నాలుగు బోగీలు మంటల్లో దగ్ధం

చండీఘర్‌పంజాబ్‌లోని పటియాలా జిల్లా రాజ్‌పురా సమీపంలో సరాయ్ బంజారా రైల్వే స్టేషన్ వద్ద ధుభూమి ఎక్స్‌ప్రెస్ లో మంటలు చెలరేగాయి. న్యూ జల్పైగురికి కర్మభూమి ఎక్స్‌ప్రెస్ వెళ్తుండగా.. ఒక బోగీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. రైలు రన్నింగ్‌లో ఉన్నప్పుడు ప్రమాదం జరగడంతో.. మరో మూడు బోగీలకు మంటలు వ్యాపించచాయి. ఈ ఘటన కారణంగా.. సరాయ్ బంజారా రైల్వే స్టేషన్ సమీపంలో రైలు నిలిపివేసారు. విద్యుదాఘాతం కారణంగానే.. ఈ ప్రమాదం సంభవించినట్టు ప్రాథమికంగా నిర్ధారించారు. ఫైర్ సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి.. మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమించారు.

సాగునీటి ఇందిరమ్మ ఇళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించిన సంజయ్ జాజు ఆదేశించారు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి విజన్ ఆంధ్ర 06 నవంబర్ ప్రభుత్వ లక్ష్యాల సాధనలో జిల్లాల పనితీరుమెరుగుపడాలని, విద్య, పథకం, చేయూత పింఛన్ల వెరిఫికేషన్, తాగునీటి సరఫరా, గృహ నిర్మాణశాఖకుసంబంధించినఅంశాలపైఅధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు. శుక్రవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం, లక్ష్యాల సాధనపై సీఎస్ సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం నుండి జిల్లా కలెక్టర్ కె. హైమావతి, జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారురాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్, పీఎం శ్రీ పథకాల నిధుల వినియోగాన్ని పూర్తి స్థాయిలో చేపట్టాలని సీఎస్ సూచించారు. జనవరి మొదటి వారంలోగా ఈ రెండు పథకాల నిధుల వ్యయాన్ని గరిష్టంగా 100 శాతానికి చేరేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అదనపు నిధులు విడుదల చేసే అవకాశం ఉంటుందని తెలిపారు.పీఎం శ్రీ పథకం కింద మొత్తం రూ.538 కోట్ల నిధులు కేటాయించగా, ఇప్పటివరకు 10 శాతం నిధులు కూడా ఖర్చు చేయలేదని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 794 పాఠశాలలను పీఎం శ్రీ పాఠశాలలుగా ఎంపిక చేశామని, ఆయా పాఠశాలల్లో నిధుల వినియోగంతో పాటు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, విద్యా ఫలితాల మెరుగుదలపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పీఎం శ్రీ నిధుల వినియోగంపై ముఖ్యమంత్రి ప్రతి 10 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు.

2026-27 ఆర్థిక సంవత్సరానికి సమగ్ర శిక్ష అభియాన్ కింద రూ.1,763 కోట్లు కేటాయించగా, ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటా రూ.960 కోట్లు ఉందని, ఇప్పటివరకు కేవలం రూ.79 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం నిధుల వినియోగంలో ఉన్న పరిస్థితిని తెలియజేస్తోందని అన్నారు.సమగ్ర శిక్ష అభియాన్, వి బి జి ఆర్ ఎం జి పథకాలను సమన్వయం చేసుకుంటూ రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు, విద్యాసంస్థల్లో అదనపు తరగతి గదులు, అవసరమైన మరుగుదొడ్లు, ఇతర మరమ్మతు పనులు చేపట్టాలని సూచించారుకేంద్ర ప్రభుత్వపథకాలన్నీ ముఖ్యమంత్రిడాష్‌బోర్డులోఉన్నాయని, ప్రతి జిల్లా పనితీరును మెరుగుపరచాలని కలెక్టర్లకు సూచించారు. కలెక్టర్ల పనితీరు వారి భవిష్యత్ కెరీర్‌పై ప్రభావం చూపుతుందని స్పష్టం చేశారు. ఈ ఏడాది పాఠశాలయూనిఫారాలు, విద్యార్థుల కిట్ల పంపిణీలో జరిగిన జాప్యాన్ని వచ్చే విద్యా సంవత్సరంలో పునరావృతం కాకుండా చూడాలని, విద్యా సంవత్సరం ప్రారంభంలోనే యూనిఫారాలు, కిట్లు అందేలా ముందస్తు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. అన్ని పాఠశాలలను అధికారులు తరచూ సందర్శించి, అక్కడి సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, మధ్యాహ్న భోజనం, అల్పాహార పథకాలు అన్ని పాఠశాలల్లో నాణ్యతతో అమలయ్యేలా చూడాలని తెలిపారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.**తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత**

వేసవి కాలం ముగిసే వరకు తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సీఎస్ సంజయ్ జాజు సూచించారు. సింగూరు ప్రాజెక్టు పరిధిలోని ప్రాంతాలకు ప్రత్యామ్నాయ వనరుల ద్వారా నీటిని అందించేందుకు సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు ఇప్పటికే రూ.20 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు.

మంజూరైన నిధులతో ప్రైవేట్ బోర్‌వెల్ వనరులను వినియోగించుకోవడం, దూర ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా తాగునీటిని రవాణా చేయడం, అవసరమైతే కొత్త బోర్‌వెల్లు తవ్వించడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ ప్రక్రియను నవంబర్ 15వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

ప్రతి జిల్లాలో జిల్లా తాగునీటి కమిటీలను ఏర్పాటు చేయాలని, ఈ కమిటీల్లో జిల్లా పంచాయతీ అధికారి, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పబ్లిక్ హెల్త్ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు సభ్యులుగా ఉండాలనితెలిపారు. జిల్లా కమిటీ ప్రతి వారం సమావేశమై తాగునీటి సరఫరా పరిస్థితిని సమీక్షించాలని, నవంబర్ నెలాఖరులోగా మండల స్థాయిలో కూడా కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

నవంబర్ 15వ తేదీలోగా చేతిపంపులు, బోర్ పంపులు, బహిరంగ బావులు తదితర తాగునీటి మౌలిక సదుపాయాలకు అవసరమైన మరమ్మతులు పూర్తి చేయాలనిసూచించారు. నవంబర్ 15 నుంచి డిసెంబర్ 31 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి తాగునీటి సరఫరాలోని సమస్యలను గుర్తించి పరిష్కరించాలని, రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. మిషన్ భగీరథ పైప్‌లైన్లలో ప్రెజర్ వాల్వ్‌లను నిరంతరం పర్యవేక్షించాలని, నీరు వృథా కాకుండా చూడాలని, అక్రమ నీటి కనెక్షన్లు, అక్రమ ట్యాపింగ్ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వి బి జి ఆర్ ఎం జి ద్వారా నాణ్యమైన పనులు చేపట్టాలి

వి బి జి ఆర్ ఎం జిపథకం అమలుపై మాట్లాడుతూ, నవంబర్ నెలలో ప్రస్తుతం రోజుకు సగటున 5.5 లక్షల మంది కూలీలు పనులుపొందుతున్నారని సీఎస్ తెలిపారు. గత రెండేళ్లతో పోలిస్తే ఉపాధి కల్పనలో గణనీయమైన పురోగతి సాధించామని పేర్కొన్నారు.గత సంవత్సరాల్లో నవంబర్ నెలలో సగటున 25 వేల మందికి మాత్రమే పనులు కల్పించగా, ప్రస్తుతం రోజుకు దాదాపు 5.5 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు.ద్వారా చేపట్టే పనులు నాణ్యతతో ఉండాలని, మార్చి నెలాఖరు నాటికి 12 కోట్ల పనిదినాల లక్ష్యాన్ని సాధించాలని సూచించారు.ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా చేరవేయాలని, సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వ పనితీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. అవసరమైన కొత్త సోషల్ మీడియా ఖాతాలను ప్రారంభించి, తగిన హ్యాష్‌ట్యాగ్‌లతో ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలిదీపావళి పండుగను పురస్కరించుకుని ప్రభుత్వం ప్రారంభించిన "మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి" కార్యక్రమంలో భాగంగా పూర్తయిన అన్ని ఇందిరమ్మ ఇళ్లకు కొత్త లోగోతో కూడిన స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. కొత్తగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లలో నిర్వహించే వేడుకలను సోషల్ మీడియా ఖాతాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతలో ఇప్పటివరకు కేవలం 43 వేల ఇళ్లకు మాత్రమే మంజూరు చేయడం జరిగిందని, ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీలతో కలెక్టర్లు సమన్వయం చేసుకుంటూ ఇళ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.రెండో విడతలో 2.5 లక్షల ఇళ్లు, మొదటి విడతలో మరో లక్ష ఇళ్ల మంజూరు ప్రక్రియ పెండింగ్‌లో ఉందని, వీటిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

ఒక ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ద్వారా సుమారు 10 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని, గృహ నిర్మాణ కార్యక్రమం ద్వారా ఉపాధి కల్పనకు కూడా అవకాశం ఉందని తెలిపారు.ఇసుక ధరలు కొన్ని జిల్లాల్లో అధికంగా ఉన్నట్లు వార్తలు వస్తున్నాయని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక అందించే విషయంలో "మన ఇసుక3మన వాహనం" యాప్‌ను సమర్థవంతంగా వినియోగించాలని సీఎస్ సూచించారు

ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక ఉచితంగాఅందించాలని, రవాణా ఖర్చులు మాత్రమే వసూలు చేయాలని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడు ఇసుక ద్వారా పొందుతున్న ప్రయోజనాలను, ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు నిరంతరంపర్యవేక్షించాలనిఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సిమెంట్ బస్తాను రూ.230 చొప్పున సరఫరా చేయాలని, ఒక్కో బస్తాపై లబ్ధిదారుడికి రూ.100 ప్రయోజనం కలుగుతుందని, మొత్తం సుమారు రూ.50 వేల వరకు ప్రయోజనం అందే అవకాశం ఉందని తెలిపారు.సబ్సిడీ సిమెంట్ బస్తాల ద్వారా లబ్ధిదారులకు కలిగే ప్రయోజనంపూర్తిస్థాయిలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సీఎస్సంజయ్జాజుఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జడ్పీ సీఈవో రమేష్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, మిషన్ భగీరథ ఈఈ, ఎక్సైజ్ సూపరింటెండ్ సంతోష్, డి ఎం అండ్ హెచ్ ఓ ధనరాజ్, డిఏఓ స్వరూప రాణి, డిహెచ్ఓ సువర్ణ, డిపిఓ రవీందర్, పంచాయతీరాజ్ ఈ ఈ, సెక్టోరియల్ అధికారి రామస్వామి, లీగల్ మెథడాలజీ అధికారి శివరంజని, డి ఐ ఈ ఓ రవీందర్ రెడ్డి, డిబిసిడిఓ సయ్యద్ రఫిక్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన రేగొండ జడ్పీహెచ్ఎస్ విద్యార్థినులు

ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీల్లో భూపాలపల్లి విద్యార్థినుల ప్రతిభ



భూపాలపల్లి జిల్లా 06 నవంబర్ (విజన్ ఆంధ్ర)70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వరంగల్‌లోని దేశాయిపేట హైస్కూల్‌లో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.రేగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన అండర్-14 బాలికల విభాగంలో వై.అంజలి, అండర్-17 బాలికల విభాగంలో ఎం.గౌతమి తమ ప్రతిభను చాటుకుని రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలకు అర్హత సాధించారు.జిల్లాకు గర్వకారణంగా నిలిచిన ఈ విద్యార్థినులను జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి సీహెచ్. రఘు, రేగొండ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ విజిత, , పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ఇదే స్ఫూర్తితో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థినుల విజయానికి కృషి చేసిన ఫిజికల్ డైరెక్టర్, ఉపాధ్యాయులను అభినందించారు.

వార్డు నంబర్ 26లో విధుల పట్ల నిర్లక్ష్యం ట్రాక్టర్ డ్రైవర్ ఉద్యోగం తొలగింపు, శానిటేషన్ జవాన్‌కు చార్జ్ మెమో జారీ

ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 6 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ స్పష్టం చేశారు.పట్టణంలోని 49 వార్డుల్లో ప్రతి వార్డుకు మున్సిపల్ పారిశుధ్య వాహనాలను ఏర్పాటు చేసి ఇంటింటికీ చెత్త సేకరణ చేపడుతున్నప్పటికీ, కొంతమంది ప్రజలు రోడ్లపై, కాలనీల కూడళ్లలో చెత్త వేయడం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారడంతో పాటు దుర్వాసన సమస్యలు తలెత్తుతున్నాయని కమిషనర్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వార్డు నంబర్ 26లో చెత్త సేకరణ సక్రమంగా జరగకపోవడంపై మున్సిపల్ అధికారులు విచారణ చేపట్టారు. సంబంధిత ట్రాక్టర్ డ్రైవర్ రోజుకు మూడు ట్రిప్పులు నిర్వహించాల్సి ఉండగా, కేవలం రెండు ట్రిప్పులు మాత్రమే నిర్వహించి ఉదయం 11 గంటలకే వాహనాన్ని నిలిపివేసి పార్కింగ్‌లో ఉంచినట్లు గుర్తించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన కారణంగా సదరు ట్రాక్టర్ డ్రైవర్‌ను ఉద్యోగం నుంచి తొలగిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు.అదేవిధంగా సంబంధిత ప్రాంత శానిటేషన్ జవాన్ తన విధులను సక్రమంగా నిర్వహించకపోవడంతో ఆయనకు షోకాజ్ నోటీసుతో పాటు చార్జ్ మెమో జారీ చేస్తున్నట్లు వెల్లడించారు.అయితే వార్డు నంబర్ 26లో చెత్త సేకరణకు ఉపయోగించే వాహనం మరమ్మతులకు గురికావడంతో కొంత సమయం అంతరాయం ఏర్పడిందని, వెంటనే ప్రత్యామ్నాయంగా అదనపు వాహనాన్ని కూడా ఏర్పాటు చేసినప్పటికీ గంట నుంచి రెండు గంటల వరకు ఆలస్యం కావడంతో కొంతమంది కాలనీవాసులు చెత్తను కాలనీల కూడళ్లలో, రోడ్లపై వేసినట్లు అధికారులు గుర్తించారు.మున్సిపల్ వాహనాలు చెత్త సేకరణకు వస్తున్నప్పటికీ రోడ్లపై చెత్త వేయడం సరైన పద్ధతి కాదని కమిషనర్ ప్రజలకు సూచించారు. ఈ సమస్య ఆదిలాబాద్ పట్టణానికే పరిమితం కాకుండా రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో కూడా కనిపిస్తోందని, ప్రజల్లో పారిశుధ్యంపై మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ప్రజలందరూ తమ ఇళ్లలోని చెత్తను రోడ్లపై, కాలనీల కూడళ్లలో వేయకుండా కేవలం మున్సిపల్ శానిటేషన్ వాహనాలు వచ్చినప్పుడు వాటికే అప్పగించాలని కోరారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం మున్సిపల్ సిబ్బందితో పాటు ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు.పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు కొనసాగుతాయని, అదే సమయంలో ప్రజలు కూడా మున్సిపాలిటీకి సహకరించి ఆదిలాబాద్ పట్టణాన్ని పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

దనోరా (బి) గ్రామ పంచాయతీ లో గంజాయి, అక్రమ మద్యం, జూదాన్ని అరికట్టాలి జమున,దుర్గం శేఖర్

యువత భవిష్యత్తు కోసం ప్రత్యేక పోలీస్ నిఘా ఏర్పాటు చేయాలి: ఎస్పీకి సర్పంచ్ జమున నాయక్ వినతి



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 6 (విజన్ ఆంధ్ర)పుట్టిన ఊరు మేలు కోరి సర్పంచ్ తో పాటు దుర్గం శేఖర్ వైస్ చైర్మన్ టీపీసీసీ ఎస్ సి డిపార్టుమెంటు కలిసిఎస్ పి కి వినతి పత్రము అందజేశారు.ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం దనోరా (బి) గ్రామ పంచాయతీ పరిధిలో గంజాయి విక్రయాలు, అక్రమ మద్యం, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలని కోరుతూ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌కు గ్రామ సర్పంచ్ జమున నాయక్, టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్ దుర్గం శేఖర్ వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని యువతను లక్ష్యంగా చేసుకుని కొందరు మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలకు బానిసలుగా మారేలా చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పేద, దళిత, ఆదివాసీ, బీసీ కుటుంబాల యువత భవిష్యత్తును కాపాడేందుకు ప్రత్యేక పోలీస్ నిఘా ఏర్పాటు చేసి, అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్ స్వగ్రామమైన ధనురాబిబి లో మునుముందు ఇలాంటి మద్యం , మత్తు పదార్థాలు అరికట్టేందుకు దుర్గం ట్రస్ట్ ద్వారా అవగాహన సదస్సులు పెడతామని ఆయన స్పష్టం చేశారు. వినతిపై స్పందించిన ఎస్పీ.. దనోరా (బి) గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, చెడు వ్యసనాల వల్ల కుటుంబాలు ఎదుర్కొనే ఇబ్బందులపై యువతకు అవగాహన కల్పిస్తామని తెలిపారు.

సీఎం పర్యటన భద్రత ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట ప్రతినిధి, నవంబర్ 6 (విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నారాయణపేట జిల్లా కోస్గి పర్యటన నేపథ్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కోస్గి పట్టణంలో సర్ సి.వి. రామన్ సైన్స్ మ్యూజియం ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి రానున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించిన రూట్ మ్యాప్, రాకపోకల మార్గాలు, పార్కింగ్ స్థలాలు తదితర ప్రాంతాలను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని, వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలను కేటాయించాలని అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ రాకపోకలు సాగించే మార్గాల్లో రోడ్డు ఓపెనింగ్ పార్టీలను ఏర్పాటు చేసి, రహదారులపై ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారుఅదేవిధంగా రూఫ్‌టాప్ సెంట్రీలు, రోప్ పార్టీలు, కీలక కూడళ్ళు మరియు ముఖ్యమైన ప్రదేశాల్లో ప్రత్యేక భద్రతా బలగాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన ముగించుకుని తిరిగి వెళ్లే మార్గాన్ని ముష్రిఫా బోర్డర్ వరకు స్వయంగా పరిశీలించి, మార్గమధ్యంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.బందోబస్తు ముందస్తు ప్రణాళికతో సంబంధిత అధికారుల సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు. ఎలాంటి భద్రతా లోపాలకు తావులేకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ, ముఖ్యమంత్రి పర్యటనను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ ఆదేశించారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో ఎస్పీతో పాటు డీఎస్పీలు నల్లపు లింగయ్య, ఏ. మహేష్, కోస్గి సీఐ సైదులు, ఆర్ఐ విజయ్ భాస్కర్, ఎస్సైలు చంద్రశేఖర్, భాగ్యలక్ష్మి రెడ్డి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దులూరులో పోచమ్మ తల్లి 3వ జాతర మహోత్సవం

పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లింపు ఎల్ నినోను ఎదుర్కొనే శక్తిని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రసాదించు తల్లీ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 6 (విజన్ ఆంధ్ర) :పోచమ్మ తల్లి జాతరలో పాల్గొనడం నాకు చాలా సంతోషంగా ఉందని శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.జాతరను ఘనంగా నిర్వహిస్తున్న గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ కు, గ్రామ పెద్దలకు, యువకులకు, మహిళలకు, గ్రామస్తులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. శుక్రవారం వికారాబాద్ మండలంలోని సిద్దులూరు గ్రామంలో కొనసాగుతున్న పోచమ్మ తల్లి 3వ జాతర వార్షికోత్సవాల్లో తెలంగాణ శాసన సభాపతి , వికారాబాద్ శాసన సభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. ముందుగా ఆలయంలో పోచమ్మ తల్లిని దర్శించుకుని , ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూపోచమ్మ తల్లి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలకు, వికారాబాద్ నియోజకవర్గం ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నాను. ఎల్ నినో వంటి విపత్తులను ఎదుర్కొనే శక్తిని రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అమ్మవారు ఇవ్వాలని ప్రార్థించాను.కరువు నుండి గట్టెక్కించి, రైతులు, ప్రజలందరూ సుభిక్షంగా ఉండేలా అమ్మవారు చూడాలని మొక్కుకున్నాను.గ్రామంలో ఐక్యత, సంతోషం, శాంతి ఎప్పుడూ ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ, అందరికీ జాతర శుభాకాంక్షలు. అంతకుముందు గ్రామస్తులు సర్పంచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలోసిద్దులూరు గ్రామ సర్పంచ్ ఎం శ్రీనివాస్ సర్పంచ్ సతీమణి అరుంధతివార్డు మెంబర్లు కిష్టయ్య రామచంద్రయ్య యాదమ్మ గోపాల్ మండల నాయకులు, గ్రామస్తులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యమంటే ఇంటింటా కన్నీళ్లేనా

సమస్యలు గాలికొదిలేసి గాల్లో చక్కర్లు కొడుతున్న రేవంత్‌రెడ్డి
ఎన్‌హెచ్ఎం దీక్షలో ఉంటే సామాన్యుల ఇబ్బందులు పట్టని సర్కారు
ఎన్‌హెచ్ఎంల సమస్యలు పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించాలి. పుట్ట మధూకర్



భూపాలపల్లి జిల్లా 06 నవంబర్ (విజన్ ఆంధ్ర)తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన అంటే ఇంటింటా కన్నీళ్లే కనబడుతున్నాయని, ఇదేనా కాంగ్రెస్ ప్రజాపాలన అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గత 25 రోజులుగా తమ సమస్యల పరిష్కారం కోసం ఎన్‌హెచ్ఎంల దీక్షాశిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ :- ఎన్‌హెచ్ఎంలు 25 రోజులుగా దీక్షలు చేస్తుంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాత్రం ఢిల్లీకి చక్కర్లు కొడుతున్నాడని ఎద్దేవా చేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వైద్య సిబ్బంది దీక్షలో ఉండటంతో గ్రామాల్లో సామాన్య ప్రజలు సేవలు అందక నానా ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్‌హెచ్ఎంల దీక్షపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టిపెట్టకపోవడం, స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడం చూస్తుంటే మంత్రులు, ఎమ్మెల్యేలు పల్లెలకు ఎంత దూరంగా ఉంటున్నారో అర్థం అవుతుందని ఆయన అన్నారు. గల్లీలలో సమస్యలను గాలికి వదిలేసి గాల్లో చక్కర్లు కొడుతూ ఢిల్లీకి మూటలు మోస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల్లో అనేక మంది మహిళలే ఉన్నారని, వారికి కనీసం ప్రసూతి సెలవులు ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రతి సమస్యను మా సమస్యగా బావిస్తామని గొప్పలు చెప్పి ఈనాడు అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యలను పట్టించుకోవడం లేదని అన్నారు. ఎన్‌హెచ్ఎంలు చేసే సేవలను గుర్తించిన మా నాయకులు దీక్ష చేస్తున్న వారికి మద్దతు ఉండాలని తనను ఇక్కడకు తీసుకురావడం జరిగిందని, ఇది చాలా సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, మంత్రులు, ఎమ్మెల్యేలు కళ్లు తెరిచి ఎన్‌హెచ్ఎంల ఈఎస్ఐ, ఈహెచ్ఎస్, ఉద్యోగ భద్రత, రెగ్యులైజేషన్‌తో పాటు వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, సమస్యలు పరిష్కారం అయ్యే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ట్రాన్స్‌ఫర్ స్టేషన్ తరలింపునకు ప్రత్యామ్నాయ స్థలాల పరిశీలన

ఎన్‌హెచ్ఆర్సీ సభ్యురాలు విజయ భారతి సయాని



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 6 (విజన్ ఆంధ్ర బ్యూరో): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాఎన్‌హెచ్ఆర్సీ సభ్యురాలు విజయ భారతి సయాని మచ్చ బొల్లారంలో క్షేత్రస్థాయి పరిశీలనట్రాన్స్‌ఫర్ స్టేషన్ తరలింపునకు జిల్లా కలెక్టర్ గుర్తించిన నాలుగు ప్రత్యామ్నాయ స్థలాల సందర్శించారు.మచ్చ బొల్లారంలోని హిందూ శ్మశానవాటిక ప్రాంతం డంపింగ్ యార్డుగా వినియోగించబడుతోందన్న ఆందోళనల నేపథ్యంలో, అక్కడ ఉన్న వ్యర్థాల ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌ను మరో ప్రాంతానికి తరలించేందుకు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, గుర్తించిన నాలుగు ప్రత్యామ్నాయ స్థలాలను జాతీయ మానవ హక్కుల కమిషన్ ఎన్ హెచ్ ఆర్ సి, సభ్యురాలు విజయ భారతి సయాని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి, ఐఏఎస్, మల్కాజ్‌గిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, ఐఏఎస్, అదనపు కమిషనర్ (హెల్త్ అండ్ శానిటేషన్) సి.ఎన్. రఘు ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ప్రత్యామ్నాయ స్థలాల అనుకూలతపై పరిశీలనలో భాగంగా ట్రాన్స్‌ఫర్ స్టేషన్ తరలింపు కోసం జిల్లా కలెక్టర్ ముందుగా గుర్తించిన నాలుగు ప్రత్యామ్నాయ ప్రాంతాలను ఎన్‌హెచ్ఆర్సీ సభ్యురాలు సందర్శించారు. ఆయా స్థలాల భౌగోళిక పరిస్థితులు, ట్రాన్స్‌ఫర్ స్టేషన్ ఏర్పాటుకు అనుకూలత, ప్రతిపాదిత తరలింపునకు సంబంధించిన అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎంఎంసీ కమిషనర్ గుర్తించిన ప్రత్యామ్నాయ స్థలాల వివరాలతో పాటు ప్రస్తుత ట్రాన్స్‌ఫర్ స్టేషన్ పరిస్థితులను ఎన్‌హెచ్ఆర్సీ సభ్యురాలుకు వివరించారు.ప్రజారోగ్యం, పారిశుధ్యానికి ప్రాధాన్యతనిస్తూ హిందూ శ్మశానవాటిక ప్రాంతంలో వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన సమస్యలు, ప్రస్తుత స్థలం వినియోగంపై వ్యక్తమవుతున్న ఆందోళనలను దృష్టిలో ఉంచుకుని ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌ను ప్రత్యామ్నాయ ప్రదేశానికి తరలించే ప్రతిపాదనపై చర్చించారు.ప్రజల మనోభావాలు, ప్రజారోగ్యం, పారిశుధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటూ అనువైన ప్రత్యామ్నాయ స్థలాన్ని ఎంపిక చేసే అంశాలపై ఈ క్షేత్రస్థాయి పరిశీలన దృష్టి సారించింది. జిల్లా యంత్రాంగం గుర్తించిన నాలుగు ప్రత్యామ్నాయ స్థలాలను ఎన్‌హెచ్ఆర్సీ సభ్యురాలు స్వయంగా పరిశీలించడం ద్వారా ప్రతిపాదిత తరలింపు ప్రక్రియకు సంబంధించిన అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ పర్యటనలో ఆర్డిఓలు వెంకట్ రెడ్డి, శ్యాంప్రకాష్, తహసీల్దార్లు రాములు, మతిన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

సిద్దిపేట జిల్లాలో 418 కొనుగోలు కేంద్రాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపిన అడిషనల్ కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 6 విజన్ ఆంధ్రసిద్దిపేట జిల్లాలో 418 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కొనుగోలుకు అన్ని కేంద్రాలు సంసిద్ధంసిద్దిపేట జిల్లాలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2026 27కు సంబంధించి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాటు చేసిన 418 ధాన్యం కొనుగోలు కేంద్రాలన్నీ ప్రారంభించబడి, ధాన్యం కొనుగోలుకుపూర్తిస్థాయిలోసంసిద్ధంగాఉన్నాయని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీమతి కెన్యం కొనుగోలు ప్రక్రియనుసజావుగానిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ముందు బాగా ఆరబెట్టి, తాలు, మట్టి, చెత్త మరియు ఇతర వ్యర్థ పదార్థాలు లేకుండాశుభ్రపరచుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన ఎఫ్ ఏ క్యూ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. ధాన్యంలో తేమ శాతం ప్రభుత్వం నిర్దేశించిన పరిమితిలో ఉండేలా చూసుకోవాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నాణ్యతా ప్రమాణాలను పరిశీలించి, తూకం వేసిన అనంతరం కొనుగోలు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత రైస్ మిల్లులకు లేదా కేటాయించిన గోదాములకు రవాణా చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.అదేవిధంగా, రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన క్రమం ప్రకారం తమ సీనియారిటీని తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు. సంబంధిత పి పి సి అధికారులు మరియు కేంద్రాల నిర్వాహకులు రైతులకు సీరియల్ నంబర్లను కేటాయించి, సీనియారిటీ వివరాలను తప్పనిసరిగా రిజిస్టర్లలో నమోదు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.ధాన్యం కొనుగోలు, తూకం మరియు రవాణా ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించినట్లు తెలిపారు.కావున, జిల్లాలోని రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 418 ధాన్యం కొనుగోలు కేంద్రాలనుసద్వినియోగం చేసుకొని, ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర (కు తమ ఎమ్మెస్ పి ధాన్యాన్నివిక్రయించుకోవాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీమతి కె. లక్ష్మి కిరణ్ గారు విజ్ఞప్తి చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి

మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీడీవో రామకృష్ణ శర్మ



నాంపల్లి, నవంబర్, 06(విజన్ ఆంధ్ర): మండలంలోని గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో రామకృష్ణ శర్మ సూచించారు.శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ తమ శాఖల పరిధిలో చేపడుతున్న పనులు, అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను సమావేశంలో వివరించారు. మండలంలోని విద్య, వైద్యం, గ్రామాల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా తదితర అంశాలపై సభ్యులు, అధికారులతో విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత కారణంగా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఎదురవుతున్న ఇబ్బందులను సమావేశంలో ప్రస్తావించారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు మెరుగుపరచడం, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సమస్యల పరిష్కారం, గ్రామాల్లో అవసరమైన అభివృద్ధి పనుల గుర్తింపుపై సమీక్షించారు.ఎల్‌నినో ప్రభావంతో నీటి వనరులు తగ్గిపోతున్న నేపథ్యంలో నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన మేరకే విద్యుత్ వినియోగించాలని ఎంపీడీవో సూచించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.గ్రామాల అభివృద్ధికి అవసరమైన పనులకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజల నుంచి వచ్చే సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో నాయబ్ తహసీల్దార్ దోటి వెంకన్న, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే. ఎలమందయ్య, వైద్యాధికారి డాక్టర్ భవాని, ఎంపీఓ మధు, వ్యవసాయ అధికారి బండారు శివ, ఏపీవో గుంటుక వెంకటేశం, ఏపీఎం, వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక గుస్సాడి దండారి ఉత్సవాలు

భావితరాలకు ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను అందించాలి
గిరిజనుల ఐక్యత, సోదరభావానికి ప్రతీకగా దండారి వేడుకలు
ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 6 (విజన్ ఆంధ్ర)ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు గుస్సాడి దండారి ఉత్సవాలు ప్రతీకగా నిలుస్తాయని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ అన్నారు. గిరిజనుల విశిష్టమైన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సోనాల మండలం పార్డి బి గ్రామంలో నిర్వహించిన గుస్సాడి దండారి ఉత్సవాల్లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, గుస్సాడి నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. వివిధ సంస్కృతులు, సంప్రదాయాలలో ఆదివాసీ సంస్కృతికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. గుస్సాడి దండారి వేడుకలు కేవలం పండుగ మాత్రమే కాకుండా గిరిజనుల ఐక్యత, సోదరభావం, ఆత్మీయతకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఒక గ్రామానికి చెందిన దండారి బృందాలు మరో గ్రామానికి వెళ్లి ఉత్సవాల్లో పాల్గొనడం గిరిజనుల మధ్య ఉన్న ఐక్యతకు నిదర్శనమన్నారు. ప్రతి ఒక్కరూ తమ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ వాటిని భావితరాలకు పరిచయం చేయాలని సూచించారు. గ్రామస్థులంతా ఐకమత్యంతో ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని, ఈ గ్రామం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. పండుగలను సంప్రదాయబద్ధంగా, శాంతియుత వాతావరణంలో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరుతూ జిల్లా ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, బోథ్ ఎస్ఐ వి. పురుషోత్తం, గ్రామస్థులు, ఆదివాసీ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో మృతి చెందిన పోలీసు కుటుంబానికి ఎక్స్ గ్రేసీయో చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు



గద్వాల నవంబర్ 6 (విజన్ ఆంధ్ర బ్యూరో)విధి నిర్వహణలో మృతి చెందిన పోలీస్ కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు అన్నారు.శుక్రవారం జిల్లా ఎస్పీ తన ఛాంబర్ లో 2025 సంవత్సరం లో అనారోగ్యం తో మృతి చెందిన హోమ్ గార్డ్ అధికారి పి. అశోక్ రెడ్డి భార్యకు ఎక్స్ గ్రేసీయో ఫండ్స్ క్రింద 5 లక్షల రూపాయల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో విధి నిర్వహణలో మృతి చెందిన సిబ్బంది కుటుంబాల సంక్షేమానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ మొదటి ప్రాధాన్యతాను ఇస్తుందని అన్నారు.కుటుంబ సభ్యుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వారికి అందాల్సిన మిగిలిన ప్రయోజనాలు కూడా త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో సాయి కృష్ణ, ఆర్ ఎస్సై చంద్రకాంత్ అశోక్ రెడ్డి భార్య శ్రీలత పాల్గొన్నారు.

పుష్కరాల ఏర్పాట్లపై పకడ్బంది కార్యాచరణ

-శాఖల వారీగా సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
-సోమవారం నాటికి నివేదికలు సమర్పించాలి
-కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి నవంబర్-06(విజన్ ఆంధ్ర)2027లో నిర్వహించనున్న గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. పుష్కరాల కోసం చేపట్టాల్సిన పనులు, అవసరమైన నిధులు, సిబ్బంది, మౌలిక వసతులపై సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు బి. శ్రీరాములు, జె. అరుణశ్రీలతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో పుష్కరాల ఏర్పాట్లపై సమీక్షించారు. 2027 జూన్ 26 నుంచి జులై 7 వరకు నిర్వహించనున్న పుష్కరాలకు జిల్లాలోని ఘాట్ల అభివృద్ధి, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, మరుగుదొడ్లు, విద్యుత్ దీపాలు, రహదారులు, రవాణా, పార్కింగ్ సదుపాయాలపై ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు.ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మైనారిటీలకు విదేశీ భాషల్లో ఉచిత శిక్షణ

-నవంబర్ 10లోపు దరఖాస్తుల స్వీకరణ
-జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జి.రవి కుమార్



పెద్దవల్లి జిల్లా ప్రతినిధి నవంబర్-06(విజన్ ఆంధ్ర)మైనారిటీ వర్గాలకు చెందిన అభ్యర్థులకు జపనీస్, జర్మన్, ఫ్రెంచ్, కొరియన్ భాషల్లో 45 రోజులపాటు ఉచిత ఫౌండేషన్ కోర్సులు నిర్వహించనున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జి. రవికుమార్ తెలిపారు. ఈ కోర్సుల్లో ప్రవేశాలకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఉన్నత విద్య, విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు పొందాలనుకునే వారికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీ అభ్యర్థులు అర్హులన్నారు. ముస్లిం, క్రైస్తవ, సిక్కు జైన, పార్సీ, బౌద్ధ వర్గాలకు చెందిన పెద్దపల్లి జిల్లా అభ్యర్థులు విద్యార్హత ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్ట ఫొటోలతో నవంబరు 10లోపు హైదరాబాద్‌లోని తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్‌లో దరఖాస్తులు నమోదు చేసుకోవాలని సూచించారు.ఇందిరా ప్రియదర్శిని డిగ్రీ కళాశాల ప్రాంగణం, ఎంఏఎం క్యాంపస్, ఇంటర్మీడియట్ బోర్డు వెనుక, శ్రీ బాలాజీ ఎన్‌క్లేవ్, గోషామహల్, నాంపల్లి చిరునామాలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇతర వివరాలకు 040-23236112, 9059050062నంబర్లలో లేదా directorsm ccctelangana @gmail.com ద్వారా పని దినాల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించాలని సూచించారు.

దివ్యాంగుల విజ్ఞాన్ స్పెషల్ స్కూల్‌లో ఫుడ్ ఫెస్టివల్ పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్

ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 6 (విజన్ ఆంధ్ర)విద్యార్థుల ప్రతిభ అభినందనీయం ఇలాంటి కార్యక్రమాలు వారిలో ఆత్మవిశ్వాసాన్ని, స్వతంత్రంగా ఎదగాలనే తపనను పెంపొందిస్తాయని డి సి సి అధ్యక్షుడు నరేష్ జాదవ్ అన్నారు.ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కైలాస్ నగర్‌లో, విజయ డైరీ సమీపంలో ఉన్న దివ్యాంగుల విజ్ఞాన్ స్పెషల్ స్కూల్‌లో ఈరోజు నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమానికి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నరేష్ జాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఏర్పాటు చేసిన వివిధ రకాల ఆహార పదార్థాల స్టాళ్లను ఆయన సందర్శించి, విద్యార్థులతో ముచ్చటించారు. వారు స్వయంగా తయారుచేసిన ఆహార పదార్థాలను పరిశీలించి, వారి ప్రతిభను, సృజనాత్మకతను, చొరవను ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం డా. నరేష్ జాదవ్ మాట్లాడుతూ, దివ్యాంగులైన విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు



ఎంతో దోహదపడతాయని అన్నారు. విద్య అంటే కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సామాజిక స్పృహ, సృజనాత్మకత, స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంపొందించడం కూడా ముఖ్యమని పేర్కొన్నారు.ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు సమాజంలో సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, వారిని జాలితో కాకుండా ప్రోత్సాహంతో, గౌరవంతో చూడాలని అన్నారు. సరైన ప్రోత్సాహం, మంచి విద్య, తగిన అవకాశాలు కల్పిస్తే దివ్యాంగ విద్యార్థులు సైతం అన్ని రంగాల్లో అద్భుత విజయాలు సాధించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.
విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను గుర్తించి, వారిని ప్రోత్సహించే విధంగా ఫుడ్ ఫెస్టివల్ వంటి వినూత్న కార్యక్రమాలను నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని, ప్రిన్సిపాల్ ని నరేష్ జాదవ్ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్ , మాజీ టీపీసీసీ జనరల్ సెక్రటరీ గండ్రత్ సుజాత, ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ లక్ష్యాల సాధనలో జిల్లాల పనితీరు మెరుగుపడాలి

-విద్య,తాగునీరు,ఉపాధి,ఇందిరమ్మ ఇళ్లపై ప్రత్యేక దృష్టి
-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు


పెద్దపల్లి జిల్లా ప్రతినిధి నవంబర్-06(విజన్ ఆంధ్ర)ప్రభుత్వ లక్ష్యాల సాధనలో జిల్లాల పనితీరు మెరుగుపడాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు కలెక్టర్లను ఆదేశించారు. విద్య విబిజీరాంజీ , చేయూత పింఛన్ల వెరిఫికేషన్, తాగునీటి సరఫరా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగంపై సమీక్షించారు. పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్లు శ్రీరాములు, అరుణశ్రీ ఐడీఓసీ నుంచి పాల్గొన్నారు.సమగ్ర శిక్ష అభియాన్, పీఎం శ్రీ పథకాల నిధులను జనవరి మొదటి వారంలోగా పూర్తిస్థాయిలో వినియోగించాలని సీఎస్ సూచించారు. పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, మరమ్మతులు చేపట్టడంతోపాటు విద్యార్థుల హాజరు, అభ్యసన సామర్థ్యాలు పెంచాలన్నారు. మధ్యాహ్న భోజనం, అల్పాహార పథకాలను నాణ్యతతో అమలు చేయాలని ఆదేశించారు.వేసవి ముగిసే వరకు తాగునీటి సరఫరాకు ప్రాధాన్యమివ్వాలని, నవంబరు 15లోగా చేతిపంపులు, బోర్‌వెల్లు, బహిరంగ బావులకు మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. జిల్లా, మండల స్థాయిలో తాగునీటి కమిటీలు ఏర్పాటు చేసి వారానికోసారి సమీక్షించాలని సూచించారు. నవంబరు 15 నుంచి డిసెంబరు 31 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి నీటి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.విబిజీరాంజీ పథకం ద్వారా ప్రస్తుతం రోజుకు 5.5 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నామని, మార్చి నెలాఖరులోగా 12



కోట్ల పనిదినాల లక్ష్యాన్ని సాధించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని, లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక, రూ.230కే సిమెంట్ బస్తా అందేలా చూడాలన్నారు. ప్రభుత్వ పథకాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని, జిల్లాల పనితీరును మెరుగుపరిచి నిర్దేశిత లక్ష్యాలను గడువులోగా సాధించాలని సీఎస్ స్పష్టం చేశారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

మేఘ రైతు మేళాలో పాల్గొనే రైతుల వైద్య సేవలకు 50 మంది ఆశా కార్యకర్తలు సిద్ధం

డిఎం ఎచ్ఓ డా. సంధ్యా కిరణ్మయి



గద్వాల నవంబర్ 6 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సంధ్యా కిరణ్ మై నవంబర్ 09- సోమవారం రోజున వికారాబాద్ జిల్లా, కొడంగల్ నియోజకవర్గం, దుద్యాల్ మండల పరిధిలోని హకీంపేట్ గ్రామానికి మేఘ రైతు మేళా సదస్సుకు జిల్లా నుంచి రైతులను తరలించేందుకు అధికారులు 50 బస్సులను కేటాయించరని,ఈ నేపథ్యంలో, ప్రతి బస్సుకు ఒక ఆశా కార్యకర్త చొప్పున మొత్తం 50 మంది ఆశా కార్యకర్తలను నియమించి, రైతుల ప్రయాణ సమయంలో అవసరమైన వైద్య సేవలు, ప్రథమ చికిత్స అందించేల చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.ఆశా కార్యకర్తలు తప్పనిసరిగ పాటించాల్సిన సూచనలురైతులకు అత్యవసర సమయంలో ప్రథమ చికిత్స అందించేందుకు తప్పనిసరిగ ఫస్ట్ ఎయిడ్ కిట్ వెంట తీసుకెళ్లాలి.తమకు కేటాయించిన బస్సు, రూట్ వివరాలను ముందుగానే తెలుసుకొని, నిర్ణీత

కళ్యాణ లక్ష్మి,, షాదీమూరక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



గద్వాల నవంబర్ 6 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గద్వాల నియోజకవర్గంలోని గట్టు, మల్లకల్ మండలాలకు సంబంధించిన కళ్యాణి లక్ష్మి, షాదీమూరక్ చెక్కులనుఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా 580 మంది పైగా ఆడపడుచులకు ఒక్కొక్కరికి 1లక్ష 116 రూపాయలు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూముందుగా గద్వాల నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.కళ్యాణ లక్ష్మి చెక్కుల కొరకు ఎవరికి కూడా డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని, మధ్యవర్తిని లేకుండా చెక్కులను అందించడం జరుగుతుందని తెలిపారు.ప్రస్తుతం లెనోవా ప్రభావంతో వర్షాలు లేక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవడం జరిగింది. అయినా కూడా రైతులకు నీళ్లు అందించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రస్తుతం చలికాలంలో కూడా ఎండలు త్రీవత ఎక్కువగా ఉన్నది కాబట్టి ప్రజలందరూ ముఖ్యంగా గ్రహించాల్సిన విషయం నీటిని వృధా చేయరాదని పిలుపునిచ్చారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారికి ప్రతి ఒక్కరికి దశలవారీగా ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు అన్ని విధాలుగా సంక్షేమ అభివృద్ధి పలాలను అందించడం జరుగుతుందని అని తెలిపారు.భవిష్యత్తులో గద్వాల నియోజకవర్గంను మరింత అభివృద్ధి చేసే విధంగా నా వంతు కృషి చేస్తానని తెలియజేశారు.మహిళలు ఈ కళ్యాణలక్ష్మి, డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలని కోరారు.

మెట్రో ఆర్టీసీ ఉమ్మడి ప్రయాణ పాస్ ధరలను భారీగా తగ్గించాం:మంత్రి పొన్నం ప్రభాకర్,



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 6 (విజన్ ఆంధ్ర బ్యూరో):రాష్ట్ర ప్రజలకు దీపావళి కానుకగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది,ప్రజలపై ప్రయాణ ఖర్చుల భారం తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యం, అని తెలిపారు.ప్రజా రవాణా సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయం తీసుకున్నామని,రోజువారీ ఉమ్మడి ప్రయాణ పాస్ ధర రూ.400 నుంచి రూ.275కు తగ్గింపు చేశామని,నెలవారీ ఉమ్మడి ప్రయాణ పాస్ ధర రూ.8,500 నుంచి రూ.4,000కు తగ్గించామని తెలిపారు.నెలవారీ పాస్ వినియోగదారులకు రూ.4,500 ఆదా అవుతుందని,రోజువారీ పాస్ వినియోగదారులకు రూ.125 మేరకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.రోజువారీ పాస్‌లో మెట్రోకు రూ.200, ఆర్టీసీకి రూ.75 కేటాయింపు చేశామని అన్నారు.రోజుకు నాలుగు సింగిల్ జర్నీలకు అనుమతి ఇచ్చామని,నెలవారీ పాస్‌లో మెట్రోకు రూ.3,000, ఆర్టీసీకి రూ.1,000 కేటాయింపు లు చేశామని తెలిపారు.నెలలో గరిష్టంగా 50 మెట్రో సింగిల్ ట్రిప్పులకు అనుమతి ఇచ్చామని,ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణానికి ఎలాంటి పరిమితులు లేవు అని అన్నారు.నవంబర్ 8 నుంచి తగ్గించిన ధరలు అమల్లోకి వస్తాయని తెలిపారు.ప్రయాణికుల ఆర్థిక ప్రయోజనాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని,
సామాన్య ప్రజలకు ఈ నిర్ణయం ఎంతో ఊరటనిస్తుంది అని తెలిపారు.

ఏఎంఆర్ నివారణకు సమష్టి కృషి అవసరం

-పీసీఐ అధ్యక్షుడు డాక్టర్ మోంటు కుమార్ పటేల్



హైదరాబాద్, నవంబర్ 06 (విజన్ ఆంధ్ర) : యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్(ఏఎంఆర్) నివారణకు ఫార్మసిస్టులు, వైద్యులు, ఆరోగ్య నిపుణులు, ప్రజలు సమష్టిగా కృషి చేయాలని ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(పీసీఐ) అధ్యక్షుడు డాక్టర్ మోంటు కుమార్ ఎం.పటేల్ పిలుపునిచ్చారు. శుక్రవారం శ్రీ వాసవి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌లో 'స్వస్థ భారత్-యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ నిర్మూలన' ఇతివృత్తంతో రాష్ట్రస్థాయి అవగాహన కార్యక్రమం రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.విద్యాధర్ ఆధ్వర్యంలో ర్యాలీ, అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి వి.వి.సుబ్బారావు, కన్వీనర్ డాక్టర్ ఎం.నిరంజన్ బాబు, కో-కన్వీనర్ డాక్టర్ డి.నరేంద్ర, పీసీఐ ఐసీటీ చైర్మన్ డాక్టర్ పి.సత్యమూర్తి, సభ్యుడు ఎస్.ఎల్.ఎన్.ప్రసాద్ రెడ్డి, ఏపీ ఫార్మసీ కౌన్సిల్ అధ్యక్షుడు పి.రాంబాబు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.భాస్కర్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్, సైంటిఫిక్ పోటీలు నిర్వహించి విజేతలకు నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

పర్యావరణహిత దీపావళిపై అవగాహన వర్క్‌షాప్

మహబూబ్‌నగర్, నవంబర్ 6(విజన్ ఆంధ్ర): దీపావళి పండుగను పర్యావరణానికి హాని కలగకుండా, కాలుష్యరహితంగా జరుపుకోవాలని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ అమీనా ముంతాజ్ జహాన్ అన్నారు.స్థానిక ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్)లో శుక్రవారం వృక్షశాస్త్ర విభాగం ఎకో క్లబ్ ఆధ్వర్యంలో 'ఎకో ఫ్రెండ్లీ దీపావళి' అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు బంకమన్ను, గోధుమపిండి, నారింజ, నిమ్మ పండ్ల తొక్కలు, ఉసిరి ఫలాలతో తయారు చేసిన పర్యావరణహిత ప్రమిదలను ప్రదర్శించారు. వీటి వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని కలగదని, కాలుష్యాన్ని తగ్గించవచ్చని విద్యార్థినులకు వివరించారు.అనంతరం నీటితో నింపిన బీకర్లలో ఉపరితలంపై గానుగ నూనెను వేసి దీపాలను వెలిగించే ప్రయోగాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ప్రిన్సిపల్ అమీనా ముంతాజ్ జహాన్ మాట్లాడుతూ దీపావళి హిందూ సంప్రదాయంలో ఎంతో విశిష్టమైన పండుగని, పర్యావరణహిత పదార్థాలతో తయారుచేసిన ప్రమిదలను ఉపయోగించి పండుగను జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, ఎకో క్లబ్ సభ్యులు డాక్టర్ జె. శ్రీదేవి, డాక్టర్ కే. సుధీర్, డాక్టర్ ఐ. శ్రీవాణి, డాక్టర్ కే. శ్వేతారాణి, డాక్టర్ ఎస్. త్రివేణి, డాక్టర్ బి. మధుసూదన్‌తో పాటు వివిధ తరగతులకు చెందిన విద్యార్థినులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ భూములను అమ్మొద్దు: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 6 (విజన్ ఆంధ్ర బ్యూరో);శుక్రవారం కేపీహెచ్‌బీ భూముల అమ్మకాలపై నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ ప్రాంతాల్లో సుమారు రూ.2,000 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టి మహిళా పార్కులు, చిల్డ్రన్ పార్కులు, ఇండోర్ స్టేడియాలు, క్రీడా మైదానాలు వంటి అనేక ప్రజా అవసరాల సదుపాయాలను ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే తెలిపారు. అలాంటి ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ భూములను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మకానికి పెట్టడం దురదృష్టకరమని విమర్శించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు రూ.2,000 కోట్ల విలువైన భూములను అమ్మకానికి పెట్టారని ఆరోపించారు. హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ గౌతమ్ వ్యవహరిస్తున్న తీరుపై కూడా ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. రాబోయే తరాలకు ఉపయోగపడాల్సిన ప్రభుత్వ భూములను అమ్మేస్తే భవిష్యత్ తరాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.మియాపూర్ భూముల విషయంలో గతంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రభుత్వ భూములను కాపాడేందుకు చర్యలు తీసుకుందని గుర్తుచేశారు. కేపీహెచ్‌బీ వంటి పెద్ద కాలనీలో ఫైర్ స్టేషన్ లేకపోవడం, ప్రజలకు అవసరమైన పెట్రోల్ బంకు కోసం కేటాయించాల్సిన స్థలాన్ని కూడా అమ్మకానికి పెట్టేందుకు టెండర్లు పిలవడం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ హౌసింగ్ బోర్డు భూముల అమ్మకాలకు ప్రాధాన్యత ఇస్తోందని ఆరోపించారు.ఇప్పటికే నగరంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్, తాగునీటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, హైదరాబాద్ నగర అవసరాలపై సరైన అవగాహన లేకుండా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని విమర్శించారు. అలీబాబా అరడజను దొంగల మాదిరిగా ప్రభుత్వ భూముల అమ్మకాలే లక్ష్యంగా కొందరు వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించారు.ప్రజల తరఫున ప్రభుత్వ భూముల అమ్మకాలను ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు, విలేకరులపై కేసులు నమోదు చేయడం సరికాదన్నారు. హౌసింగ్ బోర్డు భూములను అమ్మకుండా కాపాడుకునేందుకు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం హౌసింగ్ బోర్డు భూములను అమ్మేందుకు ప్రయత్నిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అడ్డుకుంటామని, టెండర్లలో ఎవరైనా పాల్గొంటే వాటిని కూడా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ప్రాణాలు పోయినా సరే ప్రజల తరఫున పోరాడి ప్రభుత్వ భూములను కాపాడుకుంటామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి డివిజన్ మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి అసోసియేషన్ సభ్యులు స్థానికప్రజలు పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్‌గా మురళీధర్ రెడ్డికి పదోన్నతి



వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 6 (విజన్ ఆంధ్ర)జిల్లా పోలీస్ శాఖలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎల్. మురళీధర్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ డి. సునీతారెడ్డి ఆయనకు పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ పదోన్నతి పొందిన మురళీధర్ రెడ్డిని అభినందించారు. పదోన్నతితో హోదాతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని సూచించారు. అంకితభావంతో పనిచేస్తూ వనపర్తి జిల్లా పోలీస్ శాఖతో పాటు తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

వేసవి ముగిసే వరకు తాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు

నవంబర్ 15లోగా నీటి వనరుల మరమ్మతులు పూర్తి చేయాలి

అధికారులకు అదనపు కలెక్టర్ ఖీమ్య నాయక్ ఆదేశం

వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 6 (విజన్ ఆంధ్ర) వేసవి కాలం ముగిసే వరకు జిల్లాలో తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్య నాయక్ అధికారులను ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి సమస్యలు రాకుండా నీటి వనరులకు అవసరమైన మరమ్మతులు చేపట్టాలని సూచించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వనపర్తి కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్లు ఖీమ్య నాయక్, వినోద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్, పీఎం శ్రీ పథకాల



నిధులను జనవరి మొదటి వారంలోగా గరిష్ఠంగా వినియోగించుకోవాలని సూచించారు. పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, ఇతర మౌలిక వసతులు కల్పించడంతో పాటు విద్యార్థుల హాజరు, అభ్యసన సామర్థ్యాలు పెంపుపై దృష్టి సారించాలన్నారు. మధ్యాహ్న భోజనం, అల్పాహార పథకాలను నాణ్యతతో అమలు చేయాలని ఆదేశించారు. చేతిపంపులు, బోరుబావులు, బహిరంగ బావులకు సంబంధించిన మరమ్మతులను నవంబర్ 15లోగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా స్థాయిలో తాగునీటి కమిటీలు ఏర్పాటు చేసి ప్రతి వారం సరఫరా పరిస్థితిని సమీక్షించాలన్నారు. మిషన్ భగీరథ పైపులైన్లలో నీటి వృథాను అరికట్టి, అక్రమ కనెక్షన్లపై చర్యలు తీసుకోవాలని సూచించారు.వీబీ-జీ రామ్‌జీ పథకం కింద కూలీల నమోదును పెంచి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తూ అభివృద్ధి పనులను నాణ్యతతో చేపట్టాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయడంతో పాటు రెండో విడత ఇళ్ల మంజూరు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక అందించేందుకు 'మన ఇసుక-మన వాహనం' యాప్‌ను సమర్థంగా వినియోగించాలని, రవాణా ఖర్చులు మాత్రమే వసూలు చేయాలని సూచించారు. నబ్సిడీపై సిమెంట్ బస్తాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.2027 జూన్ వరకు తాగునీటికి ఇబ్బందులు ఉండొద్దువీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ ఖీమ్య నాయక్ సమీక్ష నిర్వహించారు. 2027 జూన్ వరకు జిల్లాలో తాగునీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా మిషన్ భగీరథ అధికారులు ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని ఆదేశించారు. బీబీజీ రామ్‌జీ పథకంలో కూలీల నమోదు లక్ష్యాలను సాధించాలని, జలసిరి కింద ఫామ్‌పాండ్లు, ఇంకుడు గుంతలు, బోరుబావుల రీచార్జి నిర్మాణాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సమావేశంలో జెడ్పీ సీఈవో యాదయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిరుపతయ్య, డీఆర్డీవో ఉమాదేవి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫిజికల్ వెరిఫికేషన్ తర్వాతే ధాన్యం కేటాయించాలి

మిల్లర్ల అక్రమాలకు సహకరించే అధికారులపై చర్యలు తీసుకోవాలి

అదనపు కలెక్టర్‌కు రాచాల యుగంధర్ గౌడ్ వినతి



వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబరు 6 (విజన్ ఆంధ్ర) జిల్లాలోని అన్ని రైస్ మిల్లుల్లో క్షేత్రస్థాయి తనిఖీలు (ఫిజికల్ వెరిఫికేషన్) నిర్వహించిన తర్వాతే 2026-27 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వరి ధాన్యం కేటాయించాలని బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ కోరారు. ఈ మేరకు శుక్రవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ.. జిల్లాలో కొందరు రైస్ మిల్లర్లు అక్రమాలకు పాల్పడుతుండగా, సివిల్ సప్లయీస్ శాఖలోని కొందరు అధికారులు వారికి సహకరిస్తున్నారని ఆరోపించారు. దీంతో ప్రభుత్వానికి కోట్లాది రూపాయల నష్టం వాటిల్లడంతోపాటు అప్రతిష్ట కలుగుతోందన్నారు. ఇటీవల జరిగిన తనిఖీల్లో ఈ అక్రమాలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు.సివిల్ సప్లయీస్ అధికారులు ఫిజికల్ వెరిఫికేషన్ నిర్వహించి క్లీన్‌చిట్ ఇచ్చిన మిల్లుల్లోనే విజిలెన్స్ అధికారులు మరోసారి తనిఖీలు చేయగా వేలాది ధాన్యం బస్తాలు తక్కువగా ఉన్నట్లు వెల్లడైందన్నారు. ఈ నేపథ్యంలో ఖరీఫ్ ధాన్యం కేటాయింపులకు ముందే జిల్లాలోని అన్ని మిల్లుల్లో మరోసారి సమగ్ర తనిఖీలు నిర్వహించాలని కోరారు.దీంతో అర్హత కలిగిన మిల్లర్లకు న్యాయం జరగడంతోపాటు ప్రభుత్వ ధాన్యం పక్కదారి పట్టకుండా అడ్డుకోవచ్చన్నారు. అక్రమాలకు సహకరించిన అవినీతి అధికారులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్ నాయుడు, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, మ్యాదరి రాజు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ విద్యకు మహర్దశకార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

విద్యారంగ అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక ప్రాధాన్యం

విద్యాశాఖకు రూ.20 వేల కోట్ల కేటాయింపు

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబరు 6 (విజన్ ఆంధ్ర) రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసి, కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. విద్యారంగ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. విద్యాశాఖకు రూ.20 వేల కోట్లు కేటాయించడం ప్రభుత్వానికి విద్యపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన 30వ యువజనోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యాధునిక సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించాలన్నది ముఖ్యమంత్రి సంకల్పమన్నారు. ముఖ్యమంత్రి మానసపుత్రికగా భావిస్తున్న టీపీఎస్ పాఠశాలల ద్వారా పేద, మధ్యతరగతి విద్యార్థులకు సైతం ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య అందుబాటులోకి వస్తుందని తెలిపారు. విద్యలో ఆర్థిక అసమానతలను తొలగించి ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు.విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించేలా విద్యా సంస్కరణలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, ఇతర సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. యువత చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లోనూ ప్రతిభ కనబరచాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత సాధించే విజయాలే సమాజ అభివృద్ధికి ఫునాదులని పేర్కొన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, ఎస్ఎల్ఎన్ రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్‌గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కదిరె రాములు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల ఐక్యతే ఎస్టియుకి అసలైన బలం

రాష్ట్రంలోనే వనపర్తికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే లక్ష్యం

80వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

వనపర్తి జిల్లా ఎస్టియు అధ్యక్షుడు కె.నరసింహ నాయుడు



వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబరు 6 (విజన్ ఆంధ్ర) ఉపాధ్యాయుల ఐక్యత, సమష్టి కృషితో స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టియు)ను మరింత బలోపేతం చేస్తామని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కె. నరసింహ నాయుడు అన్నారు. రాష్ట్రస్థాయిలో వనపర్తి జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు కె. నరసింహ నాయుడు, ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్ ఆధ్వర్యంలో సంఘ సభ్యుల అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ విధివిధానాలు, లక్ష్యాలు, భవిష్యత్తు కార్యాచరణ, ఉపాధ్యాయుల సమస్యలు, సంక్షేమం, సంఘ అభివృద్ధిపై చర్చించారు. ఎనిమిది దశాబ్దాల చరిత్ర కలిగిన సంఘాన్ని మరింత పటిష్టంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి సభ్యుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని నిర్ణయించారు. అలాగే ఎస్టియు 80వ వార్షికోత్సవ వేడుకలను జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించాలని తీర్మానించారు. ఈ సందర్భంగా నరసింహ నాయుడు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల హక్కులు, ఆత్మగౌరవం, సంక్షేమం, సమస్యల పరిష్కారానికి ఎస్టియు బలమైన వేదికగా నిలుస్తోందన్నారు. సంఘ అభివృద్ధి ఒక్కరి బాధ్యత కాదని, ప్రతి సభ్యుడి భాగస్వామ్యం, సహకారంతోనే లక్ష్యాలను సాధించగలమని తెలిపారు. ఐక్యత, క్రమశిక్షణ, అంకితభావంతో వనపర్తి ఎస్టియుని రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఉపాధ్యాయుల సంక్షేమంతోపాటు విద్యారంగ అభివృద్ధి, సామాజిక బాధ్యతకు ప్రాధాన్యమిస్తూ వినూత్న కార్యక్రమాలు చేపడతామన్నారు.ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, సంక్షేమమే సంఘ ప్రధాన ధ్యేయమన్నారు. ప్రతి సభ్యుడు ఐక్యతతో, బాధ్యతాయుతంగా పనిచేస్తూ సంఘ బలోపేతానికి సహకరించాలని కోరారు. 80వ వార్షికోత్సవ వేడుకలను ఉపాధ్యాయులందరి భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘ బాధ్యులు సత్యనారాయణ, ఈశ్వర్ గౌడ్, జ్ఞానలక్ష్మి, వెంకటేశ్వర్ రెడ్డి, రామచంద్రుడు, లక్ష్మయ్య, నరేష్, మహేష్, భాస్కర్, శంకర్, శివశంకర్, షఫీ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతకు చిరునామాగావనపర్తి ప్రెస్‌క్లబ్!

13న సురవరం ప్రతాపరెడ్డి సాక్షిగా భూమిపూజకు ఏర్పాట్లు

రాష్ట్రంలోనే ఆదర్శ ప్రెస్‌క్లబ్‌గా తీర్చిదిద్దుతాం

ఎమ్మెల్యే మేఘారెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 6 (విజన్ ఆంధ్ర) జర్నలిస్టుల ఐక్యతకు ప్రతీకగా వనపర్తిలో ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న జర్నలిస్టుల కలను సాకారం చేసేందుకు జిల్లాలోని వివిధ జర్నలిస్టు సంఘాలు సమిష్టిగా ముందుకు వచ్చాయి. ఈ నెల 13న సురవరం ప్రతాపరెడ్డి సాక్షిగా ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.సురవరం ప్రతాపరెడ్డి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో వివిధ జర్నలిస్టు సంఘాల అధ్యక్షులు, ప్రతినిధులు, జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ భూమిపూజ, భవన నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. నిర్మాణ పనులు అందరి భాగస్వామ్యంతో పారదర్శకంగా చేపట్టాలని, గతంలో ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా చట్టబద్ధమైన విధానాలను అనుసరించాలని పలువురు అభిప్రాయపడ్డారు. న్యాయపరమైన, పరిపాలనాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రెస్‌క్లబ్ కేవలం భవనం మాత్రమే కాదని, జర్నలిస్టుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. యూనియన్లకు అతీతంగా అందరూ సమన్వయంతో పనిచేసి నిర్మాణాన్ని విజయవంతం చేయాలని నిర్ణయించారు.ఎమ్మెల్యేకు కృతజ్ఞతలుసమావేశం అనంతరం జర్నలిస్టుల ప్రతినిధులు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి క్యాంపు కార్యాలయానికి వెళ్లి ఆయనను కలిసి ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి సహకరించాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. వనపర్తి ప్రెస్‌క్లబ్‌ను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచేలా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. నిర్మాణం త్వరితగతిన కార్యరూపం దాల్చేందుకు జర్నలిస్టులంతా సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఎమ్మెల్యే సానుకూల స్పందనపై జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లమోని రమేష్, బక్షి శ్రీధర్ రావు, మాధవరావు, నోముల రవీందర్ రెడ్డి, రాజు, జ్ఞానేశ్వర్, రాములు, శ్రీనివాస్ గౌడ్, జానీ, ఫోటో రాము, యూసుఫ్, తైలం అరుణ్ రాజ్,చిన్నా రాజు,భాస్కర్, నవీన్ గౌడ్, రాము, నరసింహారాజు, విజయ్, దినేష్, మన్యం, శ్రీనాథ్, మహమ్మద్ ఖలీల్, యాదిరెడ్డి, తరుణ్, గోవర్ధన్, విష్ణు, సురేష్, రమేష్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఏళ్ల నిరీక్షణకు తెర అన్నదాతల కళ్లలో ఆనందం

ఏదుల రిజర్వాయర్ భూ నిర్వాసితులకు పరిహారం

22 మంది రైతులకు రూ.1.21 కోట్ల చెక్కుల పంపిణీ



వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 6 (విజన్ ఆంధ్ర) ఏళ్ల తరబడి పరిహారం కోసం ఎదురుచూస్తున్న ఏదుల రిజర్వాయర్ భూ నిర్వాసిత రైతుల నిరీక్షణకు ఎట్టకేలకు తెరపడింది. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక చొరవతో 22 మంది రైతులకు రూ.1.21 కోట్ల నష్టపరిహారం అందింది. పరిహారం చెక్కులు చేతికందడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేశారు.ఏదుల రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన పరిహారాన్ని శుక్రవారం వనపర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మేఘారెడ్డి పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన 22 మంది రైతులకు సంబంధించిన 9.28 ఎకరాల భూమికి గాను మొత్తం రూ.1 కోటి 21 లక్షల విలువైన చెక్కులను అందజేశారు.ఏళ్లుగా పరిహారం కోసం ఎదురుచూస్తున్న తమ సమస్యను గుర్తించి పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యేకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల కన్నీళ్లు తుడవడం, వారి కష్టాల్లో అండగా నిలవడమే ప్రజాప్రతినిధిగా తన బాధ్యతని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి, భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందించడానికి ప్రాధాన్యమిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఏదుల మండల అధ్యక్షుడు సుఖేందర్‌రెడ్డి, మార్కెట్ యార్డు ఉపాధ్యక్షుడు సత్యశీలారెడ్డి, జిల్లా నాయకులు వాడల పర్వతాలు, జయపాల్‌రెడ్డి, ఎన్ఎస్‌యూఐ ఉమ్మడి గోపాల్‌పేట అధ్యక్షుడు జానకిరాములు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కృష్ణయ్య, గొల్లపల్లి సర్పంచ్ సంతోష, భాస్కరరావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతుల కష్టాలకు శాశ్వత పరిష్కారం

కాలువపై బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే ఆదేశాలు

గాంధీ చౌక్‌లో సులభ్ కాంప్లెక్స్, చిరు వ్యాపారులకు కొత్త దుకాణాలు

మార్నింగ్ వాక్‌లో సమస్యలను గుర్తించిన తూడి మేఘారెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 6 (విజన్ ఆంధ్ర) రైతుల సాగు పనులకు రాకపోకల ఇబ్బందులు లేకుండా చేయడంతో పాటు పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం మార్నింగ్ వాక్‌లో భాగంగా పట్టణంలోని 11, 13వ వార్డుల పరిధిలో పర్యటించి ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నల్లచెరువు, తాళ్ల చెరువులు నిండిన సమయంలో అలుగు ద్వారా భారీగా నీరు ప్రవహిస్తుండటంతో కాలువ అవతల ఉన్న వ్యవసాయ భూములకు వెళ్లేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఆయన కాలువపై బ్రిడ్జి నిర్మిస్తే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. నిర్మాణానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకుని, వెంటనే అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.చిరు వ్యాపారులకు కొత్త దుకాణాలుఅనంతరం గాంధీ చౌక్‌లో సులభ్ కాంప్లెక్స్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. గతంలో పోలీస్ స్టేషన్ ఉన్న స్థలంలో కాంప్లెక్స్ నిర్మాణ అవకాశాలను పరిశీలించారు. అదే సమయంలో అక్కడి చిరు వ్యాపారుల జీవనోపాధికి ఇబ్బంది కలగకుండా సమీపంలోని హనుమాన్ ఆలయ లైన్‌లో ఉన్న ఖాళీ స్థలంలో నూతన దుకాణాలు నిర్మించి వారికి కేటాయించాలని అధికారులకు సూచించారు. దుకాణాల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. తమ ఉపాధికి ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయంగా కొత్త దుకాణాలు ఏర్పాటు చేయాలన్న ఎమ్మెల్యే నిర్ణయంపై వ్యాపారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాధవి, ఎస్ఎల్ఎన్ రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కదిరె రాములు, పీసీసీ సభ్యుడు శంకర్ ప్రసాద్, జిల్లా జనరల్ సెక్రటరీ బ్రహ్మంచారి, అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్, జిల్లా యూత్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, మాజీ వైస్ చైర్మన్ బి. కృష్ణ, ఖాదర్ పాషా, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'అవిన్య-26'లో విద్యార్థుల సాంకేతిక, కళాత్మక ప్రతిభ



హైదరాబాద్, నవంబర్ 06 (విజన్ ఆంధ్ర) : కేఎల్‌హెచ్ అజీజ్‌నగర్ క్యాంపస్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన వార్షిక సాంకేతిక, సాంస్కృతిక ఉత్సవం 'అవిన్య-2026'లో విద్యార్థులు తమ సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలు, కళాత్మక ప్రతిభను చాటుకున్నారు. పిచ్ వార్ట్, ఏఐ వర్సెస్ హ్యూమన్, టెక్ మీమ్ వార్, ఏఐ వీడియో, వీఎఫ్ఎక్స్ పోటీలతో పాటు నృత్య, గాన, గిటార్, డ్రమ్స్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. టీసీఎస్ జనరల్ మేనేజర్, హెచ్ఆర్ రీజినల్ హెడ్ శ్రీకాంత్ సూరంపూడి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ ఇంజనీర్ కోనేరు లక్ష్మణ్ హవీష్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, బృందస్ఫూర్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. కేఎల్‌హెచ్ అజీజ్‌నగర్ క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.రామకృష్ణ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ వేడుకల్లో నిర్వాహక కమిటీ, అధ్యాపకులు, విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు.

ఆస్టర్ డీఎం క్వాలిటీ కేర్ ఆదాయం 19 శాతం వృద్ధి

హైదరాబాద్, నవంబరు 06 (విజన్ ఆంధ్ర) : ఆస్టర్ డీఎం క్వాలిటీ కేర్ లిమిటెడ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో రూ.2,829 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసిందని సంస్థ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ డాక్టర్ ఆజాద్ మూపెన్ శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రూప్ ఎండీ, సీఈఓ వరుణ్ ఖన్నా తోకలసి ఆయన మాట్లాడుతూ గత ఏడాదితో పోలిస్తే ఆదాయం 19 శాతం, సర్దుబాటు చేసిన నికర లాభం 34 శాతం పెరిగి రూ.281 కోట్లకు చేరిందని తెలిపారు. ఈ త్రైమాసికంలో 22 లక్షల మందికి వైద్యసేవలు అందించగా, పడకల వినియోగం 68 శాతానికి పెరిగిందన్నారు. రోబోటిక్ శస్త్రచికిత్సలు 39 శాతం, మూత్రపిండ మార్పిడి చికిత్సలు 31 శాతం, కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు 29శాతం వృద్ధి చెందాయన్నారు. విదేశీ రోగుల సంఖ్య 31 శాతం పెరిగినట్లు చెప్పారు. హైదరాబాద్‌లోని కేర్ హాస్పిటల్స్ హైటెక్ సిటీ, బంజారాహిల్స్ విభాగాలతోపాటు బెంగళూరులోని ఆస్టర్ సీఎంఐ, రాయ్‌పూర్‌లోని రామకృష్ణ కేర్, కొచ్చిలోని ఆస్టర్ మెడ్‌సిటీ, కాసరగోడ్‌లోని మిమ్స్ ఆసుపత్రుల్లో వైద్యసేవలను విస్తరిస్తున్నట్లు తెలిపారు. తిరువనంతపురంలోని ఆస్టర్ ప్రాజెక్టును కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు.

సదాశివపేటలో సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం

–ముఖ్య అతిథి మాజీ టి జీ ఐ ఐ సి చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



సంగారెడ్డి బ్యూరో, నవంబర్ :06(విజన్ ఆంధ్ర)సదాశివపేట పట్టణంలోని ప్రధాన రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను మాజీ టి జీ ఐ ఐ సి చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రి ప్రారంభోత్సవంలో రిబ్బన్ కట్ చేసి వైద్య సేవలను ప్రారంభించారు.డాక్టర్లు శిరీష, రాజ్ కుమార్ పట్లోళ్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రిలో ప్రత్యేకంగా ఇ ఎన్ టి (చెవి, ముక్కు, గొంతు), డయాబెటిక్ కేర్‌తో పాటు అన్ని రకాల వైద్య సేవలను అత్యాధునిక వైద్య సదుపాయాలతో అందించనున్నట్లు వైద్యులు తెలిపారు.ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులు మాట్లాడుతూ సదాశివపేట పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలందరూ సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అందించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మునిపల్లి సత్యనారాయణ, వైస్ చైర్మన్ చిరు, సర్పంచ్ మధు, మిల్గిరిపేట సర్పంచ్ షాబుద్దీన్, దుర్గారెడ్డి, కుమార్, పట్టణ ప్రముఖులు, శ్రేయోభిలాషులు, ఆసుపత్రి వైద్య బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాప్రా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి – మెరుగు చంద్రమోహన్

మంత్రి శ్రీధర్‌బాబుకు కాప్రా ప్రెస్ క్లబ్ ప్రతినిధుల వినతి..!



కాప్రా/నవంబర్ 06 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) :కాప్రా పరిధిలో పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ కాప్రా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ చర్లపల్లిలో ప్రొఫెసర్ జయశంకర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవానికి హాజరైన మల్కాజిగిరి ఎం.పీ. ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ల సమక్షంలో ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలుస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అయినప్పటికీ, చాలామంది జర్నలిస్టులకు సొంత ఇళ్లు లేకపోవడంతో పరిమిత ఆదాయంతో అద్దె ఇళ్లలో నివసిస్తూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. జర్నలిస్టుల సేవలను గుర్తించి, వారి చిరకాల స్వప్నమైన సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. కాప్రా ప్రాంత జర్నలిస్టుల సుదీర్ఘకాల నిరీక్షణకు ముగింపు పలికేలా అర్హులైన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి ముత్యం ముఖేష్ గౌడ్, కోశాధికారి వెంకట యోగి రామచంద్ర మూర్తి, ముఖ్య సలహాదారులు బేలిదే అశోక్ గుప్తా, సీనియర్ జర్నలిస్టు పలుగుల పవన్, క్లబ్ ఉపాధ్యక్షులు, యావాపురం రవి, దొమ్మటి కిరణ్ కుమార్ రావు,వెంకట్, శనిగరం అశోక్, గాదె రాము, రమేష్, అమరేందర్, భవాని శంకర్, చుక్కా రమేష్, నిరంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రసాయనాలతో తయారు చేసిన కల్తీ పాల సరఫరా

రంగారెడ్డి జిల్లా పోచారంలో కల్తీ పాల కేంద్రంపై దాడి
పాల పొడి, హైడ్రోజన్ పెరాక్సైడ్‌తో సింథటిక్ పాలు తయారీ
ఒక నిందితుడిని అరెస్ట్ చేసి 100 లీటర్ల కల్తీ పాలు స్వాధీనం
రంగారెడ్డిపోచారం గ్రామానికి చెందిన అండే శ్రీశైలం (43) అనే వ్యక్తి తన ఇంట్లోనే రహస్యంగా ఈ కేంద్రాన్ని నడుపుతున్నాడు. పాల పొడిలో నీళ్లు, ప్రమాదకరమైన రసాయనమైన హైడ్రోజన్ పెరాక్సైడ్‌ను కలిపి సింథటిక్ పాలను తయారు చేస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. పక్కా సమాచారం అందుకున్న ఎస్‌వోటీ బృందం మెరుపుదాడి చేసి నిందితుడిని అదుపులోకి తీసుకుంది.ఘటనా స్థలం నుంచి 100 లీటర్ల కల్తీ పాలు, 35 కిలోల 'థోల్‌పూర్' బ్రాండ్ పాలపొడి, ఒక లీటరు హైడ్రోజన్ పెరాక్సైడ్ రసాయనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ఈ కల్తీ పాలను హైదరాబాద్ నగరంలోని వినియోగదారులకు సరఫరా చేస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. శ్రీశైలంపై కేసు నమోదు చేసి, ఇబ్రహీంపట్నం పోలీసులకు అప్పగించారు.

విద్యార్థుల భద్రతకు భరోసా.. విద్యుత్ అధికారులకు ఘన సన్మానం!

పూలమాలలు, శాలువాలతో అధికారులకు సత్కారం.. తల్లిదండ్రుల అభినందనలు

20 ఏళ్ల సమస్యకు పరిష్కారం.. 250 మంది విద్యార్థులకు భద్రత

ఎస్ఈ వెంకన్న చొరవతో సురక్షిత ప్రాంతానికి తరలింపు

సీనియర్ జర్నలిస్టు సురేష్ ఇడపాక ప్రత్యేక కథనాలతో కదిలిన విద్యుత్ శాఖ

సురేష్ ఇడపాకను అభినందించిన పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు



తెచ్చిన సీనియర్ జర్నలిస్టు సురేష్ ఇడపాకను కూడా ఘనంగా సత్కరించారు.

ప్రత్యేక కథనాలతో పరిష్కారమైన సమస్య

పాఠశాల ప్రధాన ద్వారం పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ స్తంభాలు, కేబుళ్లతో 250 మంది విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉండేది. ట్రాన్స్‌ఫార్మర్ నుంచి శబ్దాలు, మెరుపులు, మంటలు రావడంపై సురేష్ ఇడపాక ప్రత్యేక కథనాల ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎస్ఈ పి. వెంకన్న చొరవతో ట్రాన్స్‌ఫార్మర్‌ను పాఠశాల ఆవరణ నుంచి సురక్షిత ప్రాంతానికి తరలించారు.

విద్యార్థులకు భద్రతే ప్రాధాన్యం

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థుల భద్రత కోసం స్పందించిన అధికారులను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. సీఈ పి.వి. రమేష్, ఎస్ఈ పి. వెంకన్నతో పాటు విద్యుత్ శాఖ అధికారులు మాట్లాడుతూ.. విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యమిస్తూ సమస్యను పరిష్కరించామని తెలిపారు. విద్యార్థులు చదువు, క్రీడలపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలకు చేరాలని సూచించారు.

సురేష్ ఇడపాకకు ప్రత్యేక అభినందనలు

సమస్యను వెలుగులోకి తీసుకొచ్చి విద్యార్థుల భద్రతకు తోడ్పడిన సీనియర్ జర్నలిస్టు సురేష్ ఇడపాకను విద్యుత్ శాఖ అధికారులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో డీఈ కె. సుబ్బారావు, ఏడీఈ కె. శ్రీనివాస్, ఏఈ బి. నాగరాజు, ఎస్ఎల్ఐ సి. ప్రతాప్ రెడ్డి, ఎల్ఐ జమీల్, ప్రధానోపాధ్యాయులు చినబాబు దుప్పట్ల, నందీశ్వర్, శైలజ, అనురాధ, విజయలక్ష్మి, సుగుణవతి, విద్యార్థుల తల్లిదండ్రులు, సామాజిక కార్యకర్త మోతే సురేష్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు కోరపాక అంజి మాదిగ, టీఎస్ఎస్‌డబ్ల్యూజేఏ ఉత్సవ కమిటీ చైర్మన్ ఏళ్ల సంతోష్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నెమ్మది వెంకన్న, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దత్రపు దేవా తదితరులు పాల్గొన్నారు

అక్షరంతో అధికారులను కదిలించి..

250 మంది విద్యార్థులకు భద్రత కల్పించిన సురేష్ ఇడపాక!

సురేష్ ఇడపాక ప్రత్యేక కథనాలతో స్పందించిన విద్యుత్ శాఖ..! ట్రాన్స్‌ఫార్మర్ తరలింపు..!

20 ఏళ్లుగా పాఠశాల ప్రవేశ ద్వారం వద్దే ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

సీనియర్ జర్నలిస్టు సురేష్ ఇడపాకకు విద్యుత్ అధికారుల ప్రశంసలు

సామాజిక బాధ్యతతో చేసిన కృషికి పాఠశాల యాజమాన్యం ఘన సన్మానం



కాప్రా/నవంబర్ 6(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : నాచారం పాత గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సుమారు 250 మంది విద్యార్థుల భద్రతకు ముప్పుగా మారిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సమస్యను సీనియర్ జర్నలిస్టు సురేష్ ఇడపాక తన ప్రత్యేక కథనాల ద్వారా వెలుగులోకి తీసుకురావడంతో విద్యుత్ శాఖ అధికారులు స్పందించారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన సురేష్ ఇడపాకను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది.

20 ఏళ్ల సమస్యకు పరిష్కారం..!

పాఠశాల ప్రధాన ప్రవేశ ద్వారం వద్ద గత 20 ఏళ్లుగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు విద్యుత్ స్తంభాలు, కేబుళ్లు చిన్నారులకు ప్రమాదకరంగా మారాయి. ట్రాన్స్‌ఫార్మర్ నుంచి శబ్దాలు, మెరుపులు, మంటలు రావడంతో విద్యార్థుల భద్రతపై ఆందోళన నెలకొంది. ఈ సమస్యను సురేష్ ఇడపాక ప్రత్యేక కథనాల ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

ఎస్. ఈ వెంకన్న చొరవతో తరలింపు..!

కథనాలపై స్పందించిన ఎస్ఈ పి. వెంకన్న చొరవతో విద్యుత్ శాఖ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్‌ను పాఠశాల ఆవరణ నుంచి మరో సురక్షిత ప్రాంతానికి తరలించారు. దీంతో సుమారు 250 మంది విద్యార్థులకు ప్రమాదం తప్పింది**సురేష్ ఇడపాకకు అధికారుల ప్రశంసలు..!**

ఈ సందర్భంగా సీఈ పి.వి. రమేష్, ఎస్ఈ పి. వెంకన్న మాట్లాడుతూ.. ప్రజా సమస్యను గుర్తించి విద్యార్థుల భద్రత కోసం కృషి చేసిన సురేష్ ఇడపాక సేవలు అభినందనీయమని ప్రశంసించారు. సమాజ హితం కోసం ఇలాంటి జర్నలిజం కొనసాగించాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పూలమాలలు, శాలువాలతో ఆయనను సత్కరించగా, విద్యార్థులు, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీ.ఈ. కె. సుబ్బారావు, ఏ.డీ.ఈ. కె. శ్రీనివాస్, ఏ.ఈ. బి. నాగరాజు, విద్యుత్ శాఖ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అబూ జాయెద్ బైత్ అల్ మండి నూతన శాఖను ప్రారంభించిన బండారి లక్ష్మారెడ్డి



కాప్రా/నవంబర్ –06(విజన్ ఆంధ్ర ప్రతినిధి)కుషాయిగూడ మెయిన్ రోడ్డులోని కియా షోరూమ్ పైన ఏర్పాటు చేసిన అబూ జాయెద్ బైత్ అల్ మండి నూతన శాఖన్ శుక్రవారం నాడు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంస్థ యజమాని, ప్రొప్రైటర్ సయ్యద్ షరీఫ్, ఆయన కుమారులు సయ్యద్ ముబారిస్, సయ్యద్ ముజాహిద్, బి. ఆర్.ఎస్. నాయకులు మహేష్ గౌడ్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నూతనంగా ప్రారంభించిన సంస్థ మరింత అభివృద్ధి సాధించి వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. వ్యాపార రంగంలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ సంస్థ మంచి పేరు సంపాదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మండపేటలో భారీ చోరీ

మండపేట విజయలక్ష్మి నగర్ బిస్మిల్లా అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నెంబర్ 102లో భారీ చోరీ జరిగింది.యజమాని పుట్ట ప్రసాద్ చౌదరి ఈ నెల 2న కుటుంబంతో తిరుపతి దర్శనానికి వెళ్లారు. తాళాలు పగలగొట్టి ఉన్నట్లు వాచ్‌మెన్ తెలియజేశారు.దేవుని గది, బెడ్‌రూమ్ లాకర్లు తెరిచి 120 గ్రాముల బంగారం, 750 గ్రాముల వెండి, 2.5 లక్షల నగదు, లాకర్ కీ, స్మార్ట్ వాచ్‌తో సహా సుమారు 15 లక్షల సొత్తు చోరీ అయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

వార్డుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత

–అత్యవసర పనులకు చర్యలు తీసుకుంటాం

ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



సంగారెడ్డి బ్యూరో, నవంబర్ :06(విజన్ ఆంధ్ర)సంగారెడ్డి పట్టణంలోని 12వ వార్డులో ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించేందుకు యూ ఐ డి ఎఫ్ నిధుల ద్వారా రూ.55 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. కౌన్సిలర్ పొన్న రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ కాలనీల్లో రహదారి సౌకర్యాలను మెరుగుపరిచి ప్రజలకు రాకపోకల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. వార్డుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో కోటి రూపాయల వరకు అభివృద్ధి పనులు చేపట్టిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుతం కూడా వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, అత్యవసరంగా చేపట్టాల్సిన పనులకు ప్రాధాన్యతనిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇచ్చిన ప్రాధాన్యతతోనే వార్డు అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, డాక్టర్ శ్రీహరి, నవీన్, జీవీ శ్రీనివాస్, విఠల్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ లక్ష్యాల సాధనలో జిల్లాల పనితీరు మెరుగుపడాలి

సి ఎస్ సంజయ్ జాజు



రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 6,(విజన్ ఆంధ్ర): ప్రభుత్వ లక్ష్య సాధనలో జిల్లాల పనితీరు మెరుగుపడాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు.శుక్రవారం ఆయన హైదరాబాదు నుంచి పలువురు ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ వివిధ అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూవిద్య, విబిజిఆర్ఎఎం పథకం, చేయూత పింఛన్ల వెరిఫికేషన్, తాగునీటి సరఫరా, గృహ నిర్మాణ శాఖకు సంబంధించిన అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. పీఎం శ్రీ పాఠశాలల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. తాగునీటి సమస్యలు ఉత్పన్నమవ్వకుండా ప్రత్యేక కార్యాచరణతో తగు చర్యలు చేపట్టాలన్నారు. చేతిపంపుల మరమ్మత్తులు, పైప్ లైన్స్ లీకేజీలను అరికట్టడం వంటి పనులను చేయించాలన్నారు. వివి జీరాంజీ పథకంలో భాగంగా ప్రస్తుత కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు పెద్ద ఎత్తున రైతు కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఈ ఏడాదిలోనే అత్యధికంగా ఇటీవల 5.38 లక్షల కూలీలకు ఉపాధి పనులు కల్పించిన రికార్డు రావడం గర్వకారణం అన్నారు. జలసిరి పనులను ఎక్కువగా చేపట్టడం వలన నీటి సంరక్షణకు కృషి చేయవచ్చన్నారు. ఆసరా పెన్షన్ల దరఖాస్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పరిశీలించి అర్హుల జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. రెండో విడత మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ఇళ్లల్లో గృహప్రవేశం చేసిన లబ్ధిదారులతో కలిసి ప్రజాప్రతినిధులు, అధికారులు దీపావళి వేడుకల్లో పాల్గొనాలన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు, ఇతర అవసరాలకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మద్గుల్ మండలంలోని వెంకటాపురం రిజర్వాయర్‌కు సంబంధించి సుమారు 1,056 ఎకరాల భూసేకరణకు సంబంధించిన అవార్డు 2020లోనే జారీ చేసినప్పటికీ, నిధుల చెల్లింపులు జరగకపోవడంతో ప్రస్తుతం పరిహారం విషయంలో వ్యత్యాసం ఏర్పడిందని, ఆరేళ్లు గడిచిన నేపథ్యంలో భూయజమానులతో తిరిగి చర్చలు జరిపి, నిబంధనల ప్రకారం రీ–అవార్డు జారీ చేసే అంశాన్ని పరిశీలించాల్సి ఉందని తెలిపారుమొండిగౌరెల్లికి సంబంధించిన భూసేకరణ కేసులో ఇటీవల అవార్డు జారీ చేశామని, పరిహారం చెల్లింపులు చేపడతామని అధికారులు తెలిపారు. మిగిలిన పీజేపీసీకి సంబంధించిన కేసులను కూడా త్వరితగతిన పరిష్కరిస్తామని వెల్లడించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో విద్య, వైద్యం, గృహ నిర్మాణం, తాగునీటి సరఫరా శాఖల పనితీరును అధికారులు ప్రతివారం సమీక్షిస్తూ, లక్ష్యాల సాధనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి అధికారి తన పరిధిలోని క్షేత్రస్థాయి సిబ్బందితో ప్రతిరోజూ సమన్వయం చేసుకుంటూ నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. అవసరమైన చోట రెగ్యులర్ వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహించి పనుల పురోగతిని పర్యవేక్షించాలన్నారు.హౌసింగ్, విద్యాశాఖల్లో ముందస్తు ప్రణాళికతో పని చేయాలని, ఇందిరమ్మ ఇళ్ల అర్బన్, రూరల్ బిల్లుల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు బీబీజీరామ్ పనులను రోజువారీగా సమీక్షించాలని, ఏపీవోలతో నిరంతరం మాట్లాడి లక్ష్యాలను సాధించాలని సూచించారు. వచ్చే వారపు సమీక్ష నాటికి ఏ శాఖలోనూ పనులు ఆలస్యం కాకుండా అధికారులు బాధ్యతతో పని చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యం వహించకుండా, సమర్థవంతంగా పనిచేస్తూ జిల్లా ప్రగతికి కృషి చేయాలని, అవసరమైన సహకారాన్ని జిల్లా యంత్రాంగం అందిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ కె.కిరణ్మయి, జిల్లా రెవెన్యూ అధికారి శారద దేవి, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, డిపిఓ సురేశ్ మోహన్, పిడి డిఆర్డిఏ శ్రీలత, మిషన్ భగీరథ ఈఈ రాజేశ్వర్ రావు, పిడి హౌసింగ్ చాంప్లా నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జల్లేరు ఎర్రకాలువలో 20 కిలోల భారీ చేపరూ.7 వేలకుపైగా ధర పలికిన భారీ చేప

ఏలూరు జంగారెడ్డిగూడెం మండలం వేగవరం సమీపంలోని జల్లేరు ఎర్రకాలువలో మత్స్యకారుల వలకు సుమారు 20 కిలోల భారీ చేప చిక్కింది. భారీ పరిమాణంలో ఉన్న ఈ చేప స్థానికంగా అందరి దృష్టిని ఆకర్షించింది.వేగవరం గ్రామానికి చెందిన కొబ్బరికాయల వ్యాపారి, రైతు గంటికూటి చిన్న ఈ భారీ చేపను రూ.7,000కు కొనుగోలు చేసినట్లు సమాచారం. కాలువలో ఇంత పెద్ద చేప చిక్కడంతో స్థానికులు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు మిఠాయి డబ్బాల పంపిణీ

సికింద్రాబాద్ఎంపీ ఈతల రాజేందర్ ఆదేశాల మేరకు కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వెయ్యి మంది పారిశుద్ధ్య కార్మికులకు బీజేపీ నాయకులతో కలిసి బోర్డు చైర్మన్ బానుక నర్మదా మల్లికార్జున్ మిఠాయి డబ్బాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బానుక మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తూ ఎండా వానలను సైతం లెక్క చేయకుండా తమ విధులను నిర్వర్తించే పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎంతో విలువైనవని తెలిపారు.

10 వ తేదీ నుండి కార్తీక మాసం ప్రారంభం

విజన్ ఆంధ్ర ప్రత్యేక కథనం

- మంగళవారం నుండి కిటకిటలాడనున్న దేవాలయాలు
- శివునికి అత్యంత ప్రీతికరమైన మాసం
- శివదీక్ష, హనుమాన్ దీక్ష, అయ్యప్ప దీక్షలతో భక్తి పరవశం



తెలంగాణ స్టేట్ బ్యూరో, విజన్ ఆంధ్ర, నవంబర్ 06: తెలుగు రాష్ట్రాల్లో అత్యంత పవిత్రమైన, అత్యంత భక్తిభావంతో జరుపుకునే మాసాలలో కార్తీక మాసం ఒకటి. శ్రావణ మాసం తర్వాత భక్తులు ఎంతో ఆతృతతో ఎదురుచూసే మాసం ఇదే. ఈ నెల 10వ తేదీ, మంగళవారం నుండి కార్తీక మాసం ప్రారంభం కానుంది. ఆ రోజు నుంచి నెల రోజుల పాటు తెలుగు నేల మొత్తం భక్తి పరవశంతో మునిగిపోనుంది. శివాలయాలు, విష్ణు ఆలయాలు, హనుమాన్ ఆలయాలు, అయ్యప్ప ఆలయాలు భక్తులతో కిటకిటలాడనున్నాయి.

కార్తీక మాసం అంటేనే దీపాల మాసం, దీక్షల మాసం, భక్తి మాసం, పుణ్య మాసం. ఈ మాసంలో ఇంటింటా దీపాలు వెలిగిపోతాయి. గుడి గుడికి భజనలు మారుమోగిపోతాయి. నదీ తీరాలు, పుష్కర ఘాట్లు, ఆలయ ప్రాంగణాలు దీపకాంతులతో వెలిగిపోతాయి. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ ఏదో ఒక రూపంలో ఈ మాసంలో భక్తిలో మునిగిపోతారు.

కార్తీక మాసం అంటే ఏమిటి ? ఎందుకు అంత విశిష్టత ?



కార్తీక మాసం కార్తీక నక్షత్రంతో కూడిన పౌర్ణమి వచ్చే మాసం కాబట్టి దీనికి కార్తీక మాసం అని పేరు వచ్చిందని పండితులు చెబుతారు. ఈ మాసంలో సూర్యుడు తులా రాశిలో సంచరిస్తాడు. చంద్రుడు పౌర్ణమి నాడు కృత్తికా నక్షత్రంలో ఉంటాడు. అందుకే ఈ మాసానికి అంతటి ప్రాధాన్యత. పురాణాల ప్రకారం కార్తీక మాసంలో శివుడు, విష్ణువు ఇద్దరూ కలిసి భక్తులను అనుగ్రహిస్తారు. అందుకే ఈ మాసాన్ని హరిహర మాసం అని కూడా అంటారు. శివాలయంలో విష్ణువును, విష్ణు ఆలయంలో శివునిని పూజించడం ఈ మాసంలో ఆనవాయితీ. శివునికి బిల్వపత్రం, విష్ణువుకు తులసి దళం సమర్పించడం ఈ మాసంలో ప్రత్యేకం. కార్తీక మాసంలో చేసే ఒక్క దీపదానం, ఒక్క అభిషేకం, ఒక్క ఉపవాసం, ఒక్క అన్నదానం వేయి రెట్లు పుణ్యఫలాన్ని ఇస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి. అందుకే ఈ మాసంలో భక్తులు పోటీపడి పుణ్యకార్యాలు చేస్తారు.

శివునికి అత్యంత ప్రీతికరమైన మాసం

పురాణాల ప్రకారం కార్తీక మాసం శివునికి అత్యంత ప్రీతికరమైన మాసం. ఈ మాసంలో శివునికి చేసే అభిషేకం, బిల్వార్చన, రుద్రాభిషేకం, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం అత్యంత ఫలప్రదమని భక్తుల నమ్మకం. కార్తీక మాసంలో ప్రతి రోజూ పవిత్రమే అయినా, కొన్ని రోజులకు మరింత విశిష్టత ఉంది. కార్తీక సోమవారాలు, కార్తీక పౌర్ణమి, కార్తీక ఏకాదశి, కార్తీక ద్వాదశి, కార్తీక అమావాస్య, భీష్మ ఏకాదశి, కార్తీక శుద్ధ ద్వాదశి - క్షీరాబ్ధి ద్వాదశి వంటి రోజులు భక్తులు అత్యంత నిష్ఠతో పాటిస్తారు. ముఖ్యంగా కార్తీక సోమవారం నాడు శివునికి అభిషేకం చేయడం, ఉపవాసం ఉండడం, రాత్రి జాగరణ చేయడం వల్ల సకల కోరికలు నెరవేరుతాయని, పాపాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం. ఈ సోమవారాల్లో శివాలయాలకు భక్తులు వేల సంఖ్యలో తరలివస్తారు. తెల్లవారుజాము 3 గంటల నుంచే ఆలయాల్లో క్యూ లైన్లు మొదలవుతాయి. అభిషేకం కోసం పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్లు, పంచామృతాలు, గంగాజలంతో భక్తులు బారులు తీరుతారు.కార్తీక పౌర్ణమి రోజున నదీ స్నానం చేసి, దీపదానం చేయడం, శివాలయంలో 365 వత్తుల దీపం వెలిగించడం అత్యంత పుణ్యప్రదంగా భావిస్తారు. ఆ రోజున గోదావరి, కృష్ణా, తుంగభద్ర నదీ తీరాలు, పుష్కర ఘాట్లు భక్తులతో కిక్కిరిసిపోతాయి. కార్తీక దీపాలతో నదులు, చెరువులు, ఆలయాలు దీపకాంతులతో వెలిగిపోతాయి. అరటి దొప్పల్లో దీపాలు వెలిగించి నదిలో వదలడం ఈ మాసంలో కనువిందు చేసే దృశ్యం.కార్తీక ఏకాదశి, ద్వాదశి రోజుల్లో విష్ణువును పూజించడం, ఉపవాసం ఉండడం, తులసి పూజ చేయడం ఆనవాయితీ. క్షీరాబ్ధి ద్వాదశి నాడు తులసి, ఉసిరి చెట్లను పూజించి, వాటి కింద భోజనం చేయడం ఈ మాసంలో ప్రత్యేక ఆచారం.

మంగళవారం నుండి కిటకిటలాడనున్న దేవాలయాలు

కార్తీక మాసం మంగళవారం ప్రారంభం కావడంతో ఆ రోజు నుంచే దేవాలయాల్లో సందడి మొదలుకానుంది. శ్రీశైలం మల్లికార్జున స్వామి, శ్రీకాళహస్తి, ద్రాక్షారామం, అమరావతి అమరలింగేశ్వర స్వామి, కోటప్పకొండ, కీసరగుట్ట, వేములవాడ రాజరాజేశ్వర స్వామి, కాళేశ్వరం, రామప్ప, భద్రాచలం, యాదగిరిగుట్ట, బాసర, తిరుపతి, కాణిపాకం, సింహాచలం వంటి ప్రముఖ ఆలయాల్లో భక్తుల రద్దీ భారీగా పెరగనుంది. ఆలయ అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు ముమ్మరం చేశారు. భక్తులకు తాగునీరు, క్యూ లైన్లు, ప్రసాద వితరణ, పార్కింగ్, భద్రత, వైద్య సదుపాయం వంటి ఏర్పాట్లపై దృష్టి సారించారు. కార్తీక సోమవారాల్లో ప్రత్యేక దర్శనం, అభిషేక టికెట్లు, అన్నదాన కార్యక్రమాలు, భజన కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీలు సిద్ధమవుతున్నాయి. గ్రామాల్లోని చిన్న శివాలయాల్లోనూ కార్తీక మాసం సందడి కనిపిస్తుంది. ప్రతి సోమవారం ఉదయం గ్రామస్తులు కలిసి ఆలయాన్ని శుభ్రం చేసి, ముగ్గులు వేసి, దీపాలతో అలంకరిస్తారు. మహిళలు ఉపవాసం ఉండి, సాయంత్రం దీపారాధన చేస్తారు. యువకులు ఆలయాల్లో భజన కార్యక్రమాలు, కోలాటాలు, హరికథలు నిర్వహిస్తారు. గ్రామాల్లో కార్తీక మాసం అంటే ఒక పండుగ వాతావరణం. నగరాల్లో కూడా కార్తీక మాసం సందడి తక్కువేమీ ఉండదు. అపార్ట్ మెంట్లలో, కాలనీల్లో మహిళలు కలిసి కార్తీక దీపాలు వెలిగిస్తారు. సత్యనారాయణ వ్రతాలు, లక్ష్మీ పూజలు, తులసి పూజలు ఇంటింటా జరుగుతాయి.

41 రోజుల శివదీక్ష - భక్తి పరవశం

ఈ కార్తీక మాసంలో శివ మాలలు ధరించి 41 రోజుల పాటు శివదీక్ష తీసుకుంటారు. శివదీక్ష అంటే కేవలం మాల వేసుకోవడం మాత్రమే కాదు, 41 రోజుల పాటు నియమ నిష్ఠలతో, సాత్విక ఆహారంతో, బ్రహ్మచర్యంతో, నిత్యం శివనామ స్మరణతో జీవించడం. శివదీక్ష తీసుకున్న భక్తులు గోధుమ రంగు దుస్తుల్లో గురు స్వాములు నీలం రంగు వస్త్రాలు ధరించి, రుద్రాక్ష మాల, జప మాల ధరించి, నుదుట విభూది, కుంకుమ ధరిస్తారు. ఉదయం, సాయంత్రం శివాలయానికి వెళ్లి అభిషేకం, అర్చన చేస్తారు. ఒక్కపూట భోజనం, నేలపై పడుకోవడం, మద్యం, మాంసం, ఉల్లి, వెల్లుల్లికి దూరంగా ఉండటం, కోపం, అబద్ధం, చెడు మాటలకు దూరంగా ఉండటం వంటి నియమాలను పాటిస్తారు. 41 రోజుల దీక్ష పూర్తయిన తర్వాత శివాలయంలో మాల విరమణ చేసి, అన్నదానం చేసి దీక్షను ముగిస్తారు. ఈ దీక్ష వల్ల మనసుకు ప్రశాంతత, శరీరానికి ఆరోగ్యం, కుటుంబానికి శ్రేయస్సు, కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం. ఈ ఏడాది కూడా వేలాది మంది యువకులు, పెద్దలు శివదీక్షకు సిద్ధమవుతున్నారు. శివాలయాల్లో మాలధారణ కార్యక్రమాలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. గురుస్వాముల ఆధ్వర్యంలో భక్తులు మాలలు ధరించనున్నారు. శివదీక్ష తీసుకున్న భక్తులను చూస్తేనే భక్తి భావం కలుగుతుందని పెద్దలు అంటారు.

హనుమాన్ దీక్ష - శక్తికి ప్రతీక

శివదీక్షతో పాటు కార్తీక మాసంలో హనుమాన్ దీక్షను కూడా భక్తులు ఆచరిస్తారు. హనుమంతుడు భక్తి, శక్తి, ధైర్యానికి ప్రతీక. హనుమాన్ దీక్ష తీసుకున్న భక్తులు 41 రోజుల పాటు హనుమాన్ చాలీసా పారాయణం, సుందరకాండ పఠనం, ఆంజనేయ స్వామికి సింధూర అభిషేకం, వడమాల సమర్పణ, తమలపాకుల మాల సమర్పణ వంటివి చేస్తారు. కార్తీక మాసంలో ప్రతి మంగళవారం, శనివారం హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరుగుతాయి. కొండగట్టు, గండి, కసాపురం, నెమలి, జొన్నవాడ, కార్మన్ ఘాట్, తాడ్ బండ్ వంటి ప్రముఖ హనుమాన్ క్షేత్రాల్లో భక్తుల రద్దీ పెరుగుతుంది. హనుమాన్ దీక్షతో భయాలు తొలగిపోయి, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, శత్రుభయం తొలగుతుందని భక్తులు చెబుతారు. హనుమాన్ దీక్షలో భక్తులు కాషాయ వస్త్రాలు ధరించి, రుద్రాక్ష మాల వేసుకొని, జై శ్రీరామ్, జై హనుమాన్ అంటూ నిత్యం భజనలు చేస్తారు. యువతలో హనుమాన్ దీక్షకు విశేష ఆదరణ పెరుగుతోంది.

అయ్యప్ప దీక్ష - మండల దీక్షకు సన్నాహాలు

కార్తీక మాసంతో పాటు అయ్యప్ప దీక్షలకు కూడా శ్రీకారం చుట్టనుంది. కార్తీక మాసం నుంచే అయ్యప్ప మాలధారణ ప్రారంభమవుతుంది. శబరిమల వెళ్లే భక్తులు కార్తీక మాసంలోనే మాల వేసుకొని 41 రోజుల మండల దీక్షను ప్రారంభిస్తారు. అయ్యప్ప దీక్షలో భక్తులు నల్లని వస్త్రాలు ధరించి, తులసి మాల లేదా రుద్రాక్ష మాల వేసుకొని, స్వామియే శరణం అయ్యప్ప అంటూ నిత్యం భజనలు చేస్తారు. ఉదయం, సాయంత్రం చన్నీటి స్నానం, దేవాలయ దర్శనం, భిక్షాటన, నేలపై పడుకోవడం, సాత్విక ఆహారం వంటి నియమాలను పాటిస్తారు. మండల దీక్ష పూర్తయిన తర్వాత ఇరుముడి కట్టుకొని శబరిమల యాత్రకు బయలుదేరుతారు. ఈ ఏడాది కూడా తెలుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు శబరిమలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. అయ్యప్ప ఆలయాల్లో మాలధారణ కార్యక్రమాలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అయ్యప్ప దీక్ష తీసుకున్న భక్తులను అందరూ స్వామి అని పిలుస్తారు. ఇది కుల, మత, వయసు భేదం లేకుండా అందరినీ ఒక్కటి చేసే దీక్ష.



కార్తీక మాసం - ఆరోగ్యం, ఆధ్యాత్మికం, సంప్రదాయం

కార్తీక మాసంలో పాటించే నియమాలు కేవలం ఆధ్యాత్మికంగానే కాకుండా ఆరోగ్యపరంగా కూడా మేలు చేస్తాయని పెద్దలు చెబుతారు. చన్నీటి స్నానం, ఉపవాసం, సాత్విక ఆహారం, తెల్లవారుజామునే లేవడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. మనసు ప్రశాంతంగా ఉంటుంది. కుటుంబంలో ఐక్యత పెరుగుతుంది. చెడు అలవాట్లకు దూరంగా ఉండటం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది. వనభోజనాలు, కార్తీక దీపాలు, సత్యనారాయణ వ్రతాలు, తులసి పూజలు ఈ మాసంలో ఇంటింటా జరుగుతాయి. తులసి కోట వద్ద దీపం వెలిగించడం, ఉసిరి చెట్టు కింద భోజనం చేయడం ఈ మాసంలో ప్రత్యేక ఆచారాలు. ఉసిరి చెట్టుకు దీపారాధన చేసి, దాని కింద భోజనం చేయడం వల్ల ఆరోగ్యం బాగుంటుందని నమ్ముతారు. కార్తీక మాసంలో దానధర్మాలకు కూడా విశేష ప్రాధాన్యత ఉంది. అన్నదానం, వస్త్రదానం, దీపదానం, గోదానం చేయడం వల్ల పుణ్యం లభిస్తుందని భక్తులు భావిస్తారు. అందుకే ఈ మాసంలో ఆలయాల్లో, అన్నదాన సత్రాల్లో అన్నదాన కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతాయి.

మొత్తంగా కార్తీక మాసం భక్తి, ఆధ్యాత్మికం, సంప్రదాయం, ఆరోగ్యం, సామాజిక ఐక్యత అన్నింటినీ కలిపిన మాసం. పదవ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఈ పవిత్ర మాసంలో భక్తులు భక్తిభావంతో దీక్షలు చేపట్టి, దైవానుగ్రహం పొందాలని పండితులు, ఆధ్యాత్మిక గురువులు సూచిస్తున్నారు. భక్తులు సురక్షితంగా, నియమబద్ధంగా దీక్షలు చేపట్టి, ఆలయాల్లో క్రమశిక్షణ పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

నెలవారీ తనిఖీల్లో భాగంగా ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్, నవంబర్ 6:(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) : శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలోని ఈవీఎం (జుఎవీ) గోడౌన్‌ను నెలవారీ తనిఖీల్లో భాగంగా సంబంధిత అధికారులు సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గోడౌన్‌లో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (జుఎవీలు), వీవీప్యాట్ (ఎవూూ) యంత్రాల భద్రత, నిల్వ ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు తదితర అంశాలను పరిశీలించారు. గోడౌన్ పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించి, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం అన్ని జాగ్రత్తలు పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ తనిఖీలో ఎన్నికల విభాగం అధికారి గఫర్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

గో విజ్ఞాన పరీక్షల్లో విద్యార్థుల సత్తా

- గోమాత విశిష్టతపై జిల్లా స్థాయి పోటీ



ములుగు, నవంబర్ 06: ఆవు అంటే కేవలం ఒక పశువు కాదు. మన సంస్కృతికి తల్లి, వ్యవసాయానికి ఆధారం, ఆరోగ్యానికి వరం. ఈ గొప్ప సత్యాన్ని చిన్న పిల్లలకు తెలియజేసేందుకు ములుగు మండల ఇంచర్ల గ్రామ క్రాస్ (జంగాలపల్లి)లో గల బ్రాహ్మణి స్కూల్లో శుక్రవారం జిల్లా స్థాయి గో విజ్ఞాన పరీక్షలు ఘనంగా నిర్వహించారు.

1. 15 పాఠశాలల నుంచి 70 మంది హాజరు:
జిల్లాలోని 15 పాఠశాలల నుంచి అంతర్గత పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన సుమారు 70 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాశారు. బ్రాహ్మణి ఉన్నత పాఠశాలలో నామాల చంద్రమౌళి ఆధ్వర్యంలో పరీక్షలు జరిగాయి.

2. ఆవు గురించి ప్రశ్నలు - పిల్లల్లో ఆసక్తి:
ఆవు జాతులు, ఆవు పాలలోని పోషకాలు, గోమయం, గోమూత్రంతో తయారయ్యే సహజ ఎరువులు, పంచగవ్య ప్రాముఖ్యత, దేశీయ ఆవుల పరిరక్షణ వంటి అంశాలపై ప్రశ్నలు అడిగారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా సమాధానాలు రాశారు.

3. ఆవు పాలు - అమృతం:
తల్లి పాల తర్వాత శిశువుకు అమృతం లాంటిది ఆవు పాలు. ఎముకలు గట్టిపడటానికి, మెదడు ఎదగడానికి, రోగ నిరోధక శక్తి పెరగడానికి ఆవు పాలు ఎంతో మేలు చేస్తాయి. ఆవు పాలతో చేసిన పెరుగు, వెన్న, నెయ్యి మన ఆరోగ్యానికి బలాన్నిస్తాయి.

4. గోమయం, గోమూత్రం - భూమికి, ఆరోగ్యానికి వరం:
ఆవు పేడతో చేసిన ఎరువు భూమిని సారవంతం చేస్తుంది. రసాయన ఎరువుల వల్ల పాడైన భూమిని తిరిగి బతికించేది గోమయమే. గోమూత్రం ఆయుర్వేదంలో గొప్ప ఔషధం. పంటలకు తెగుళ్లు రాకుండా చేసే సహజ మందుగా ఉపయోగపడుతుంది.

5. రైతుకు నిజమైన స్నేహితురాలు:
ఆవు ఉంటే రైతు ఇంట్లో పాలు ఉంటాయి, పంటకు ఎరువు ఉంటుంది, ఆదాయం ఉంటుంది. ఆవు లేని వ్యవసాయం ఆత్మ లేని శరీరం లాంటిది. అందుకే దేశీయ ఆవు జాతులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత.

6. 10 మంది రాష్ట్ర స్థాయికి - భారీ బహుమతులు:
జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన 10 మంది విద్యార్థులను రాష్ట్ర స్థాయి పరీక్షకు పంపుతామని నిర్వాహకుడు నామాల చంద్రమౌళి తెలిపారు. రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానానికి రూ.1 లక్ష, రెండవ స్థానానికి రూ.50 వేలు, మూడవ స్థానానికి రూ.25 వేలు నగదు బహుమతి ఇస్తామని ప్రకటించారు.

7. గోమాతను కాపాడుకుందాం:
ఆవును పూజించడం అంటే ప్రకృతిని పూజించడమే. చిన్న వయసు నుంచే పిల్లల్లో గోమాత పట్ల ప్రేమ, గౌరవం పెంచడమే ఈ పరీక్షల లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు కర్ర రాజేందర్ రెడ్డి, ముక్కు సుబ్బారెడ్డి, సంతోష్, సతీష్, సంధ్యారాణి, వైష్ణవి, నక్షత్ర తదితరులు పాల్గొన్నారు.

మియాపూర్ 100 సర్వే నంబర్‌లోని ముజఫర్ అహ్మద్ నగర్, స్టాలిన్ నగర్ పేద ప్రజల నివాసాలకు ఇంటి పట్టాలు ఇవ్వాలి

- మియాపూర్ 100, 101 సర్వే నంబర్లలోని మిగులు ప్రభుత్వ భూమిని ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించాలి
- శేరిలింగంపల్లి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా లో యంసిపిఐ(యు) డిమాండ్



శేరిలింగంపల్లి .నవంబర్ 6: (,విజన్ ఆంధ్ర) :
మియాపూర్ గ్రామంలోని సర్వే నంబర్ 100 పరిధిలో ఉన్న ముజఫర్ అహ్మద్ నగర్, స్టాలిన్ నగర్ బస్తీలలో నివాసం ఉంటున్న పేద ప్రజలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని, సర్వే నంబర్లు 100, 101లోని మిగులు ప్రభుత్వ భూమిని ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించాలని డిమాండ్ చేస్తూ, యంసిపిఐ(యు) ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వానికి తమ డిమాండ్లను తెలియజేస్తూ డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వనం సుధాకర్ మాట్లాడుతూ, మియాపూర్ గ్రామంలోని సర్వే నంబర్లు 100, 101 పరిధిలో ఉన్న 550 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం విక్రయిస్తామని ప్రకటించడం ప్రజా అవసరాలకు తీరని ద్రోహమని విమర్శించారు. గత ప్రభుత్వాలతో పాటు ప్రస్తుత ప్రభుత్వం కూడా ప్రభుత్వ భూములను విక్రయిస్తూ పాలన కొనసాగిస్తోందని ఆరోపించారు. ప్రజా అవసరాల కోసం వినియోగించాల్సిన భూములను రియల్ ఎస్టేట్ శక్తులకు అప్పగిస్తూ ప్రజా పాలన చేస్తున్నామని ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఈ భూములు ప్రజా సంక్షేమానికి ఉపయోగపడాల్సింది పోయి, పెట్టుబడిదారులు, ప్రజాప్రతినిధులు, రియల్ ఎస్టేట్ మాఫియా ప్రయోజనాల కోసం స్వాహా అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మియాపూర్ గ్రామ సర్వే నంబర్ 100లో గత 30 సంవత్సరాలకు పైగా నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న పేద ప్రజలు 68 గజాల స్థలాల్లో నిర్మించుకున్న ఇళ్లకు చట్టబద్ధత కల్పించి ఇంటి పట్టాలు ఇవ్వాలని, జీవో నంబర్లు 505, 166, 58 కింద ప్రభుత్వాలకు దరఖాస్తులు చేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. గత టీడీపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు అనేక సాకులు చెబుతూ పేద ప్రజలకు పట్టాలు ఇవ్వకుండా కాలయాపన చేశాయని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టాల జారీ విషయంలో ఎలాంటి అడ్డంకులు లేవని, వెంటనే నిర్ణయం తీసుకొని ఇంటి పట్టాలు జారీ చేయవచ్చని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మద్యం అమ్మకాలు, ప్రభుత్వ భూముల విక్రయాల ద్వారా ఆదాయం సమకూర్చుకుంటూ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా ముజఫర్ అహ్మద్ నగర్, స్టాలిన్ నగర్ బస్తీలలో నివసిస్తున్న పేద ప్రజలకు వెంటనే ఇంటి పట్టాలు ఇవ్వాలని, సర్వే నంబర్లు 100, 101లోని మిగులు ప్రభుత్వ భూమిని ప్రజా అవసరాల కోసం వినియోగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ భూములను విక్రయించేందుకు ప్రయత్నిస్తే ప్రజా ఉద్యమాల ద్వారా తగిన ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం యంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్ మాట్లాడుతూ, సర్వే నంబర్లు 100, 101లోని ప్రభుత్వ భూమిని పేద ప్రజలకు ఇళ్ల స్థలాల పంపిణీతో పాటు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇందిరమ్మ ఇళ్లు, డిగ్రీ కళాశాల, 200 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, జూనియర్ కళాశాల, మినీ స్టేడియం, మార్కెట్ యార్డు తదితర ప్రజా అవసరాలకు, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి వినియోగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ భూమిని విక్రయించేందుకు ప్రయత్నిస్తే ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో యంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు కుంభం సుకన్య, తాండ్ర కళావతి, వి. తుకారాం నాయక్, పి భాగ్యమ్మ,కర్ర దానయ్య, ఇస్లావత్ దశరత్ నాయక్ తదితరులు పాల్గొని ధర్నాను ఉద్దేశించి ప్రసంగించారు. అలాగే కమిటీ సభ్యులు జి. శివాని, లలిత, నిమ్మక నాగభూషణం, ఎం.డి. సుల్తానా బేగం, బి. అరుణ, డప్పు రాజు, రాములు, కే మాధవ ,అమీనా బేగం తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి .నవంబర్ 6: (విజన్ ఆంధ్ర) : మియాపూర్ డివిజన్ పరిధిలోని నడి గడ్డ తండా మరియు సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీలలో గల సమస్యలపై మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై ఈ రోజు వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో తహసీల్దార్ మహిపాల్ రెడ్డి సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ దక్షిణ విభాగం ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్ రావు తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సీఎం సి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి సమీక్షా సమావేశం జరిపిన పిఎసిచైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా మాట్లాడుతూ నడిగడ్డ తండా మరియు సుభాష్ చంద్రబోస్ నగర్ లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరిగినది అని, నడిగడ్డ తండా లో అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల ను మరియు యు జి డి పైప్ లైన్ నిర్మాణం పనులకు అనుమతులు ఇవ్వాలని సి ఆర్ పి ఎఫ్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది . ప్రజా అవసరాల దృష్ట్యా మియాపూర్ మెట్రో పిల్లర్ నంబర్ 600 నుండి మియాపూర్ మెట్రో స్టేషన్ వరకు సర్వీస్ రోడ్డు విస్తరణ లో భాగంగా సి ఆర్ పి ఎఫ్ అధీనంలో ఉన్న స్థలంలో రోడ్డు వేయడానికి అనుమతులు ఇవ్వాలని, రోడ్డు సగంలో ఆగిపోయింది అని , ప్రజలకు తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుతున్నాయి అని, పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకొని సర్వీస్ రోడ్డు వేయుటకు అనుమతులు ఇవ్వాలని ప్రయాణికులకు, వాహనదారులకు, ప్రజలకు ఎంతో ఉపశమనం కలుగునని, మియాపూర్ చౌరస్తా లో అండర్ పాస్ ,200 ఫీట్ల రోడ్డు పనులు జరుగుతున్నవి అని, సర్వీస్ రోడ్డు అందుబాటులోకి వస్తే ఎంతో ప్రయోజనం చేకూరుతుంది అని, ప్రధాన రహదారి పై ట్రాఫిక్ తగ్గునని, సర్వీస్ రోడ్డు వలన ప్రజలకు సమయం, ఇంధనం ఆదా అవుతుంది అని, ప్రజలకు సాంత్వన చేకూరుతుంది అని, నడిగడ్డ తండా నుండి హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ బొల్లారం రోడ్డు పక్కన మురుగు నీరు చేరి వాహనదారులకు, ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని, యు జి డి పైప్ లైన్ నిర్మాణం పనులకు అనుమతులు ఇప్పిస్తే వెంటనే పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, మురుగు నీరు మళ్లింపు ద్వారా కాలనీ లో ప్రశాంతమైన వాతావరణం కల్పించడం జరుగుతుంది అని నడ్డిగడ్డ తండా లో ఎన్నో ఏండ్ల సమస్యలకు శాశ్వత పరిష్కారం త్వరలోనే చూపుతామని, నడిగడ్డ తండా అభివృద్ధికి కృషి చేస్తానని,నడిగడ్డ తండా లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరిగినది అని, నడిగడ్డ తండా లో అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల ను, యు జి డి నిర్మాణ పనులను కూడా త్వరలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు ఈ సందర్భంగా సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ దక్షిణ విభాగం నాగేశ్వర్ రావు మాట్లాడుతూ పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసిన పై అంశాల పై సానుకూలంగా స్పందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సీఎం సి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఎస్ ఈశ్రీకాంతిని, డి ఈ బాలమురళి, ఏఈ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

జి.ఓ. 76 దరఖాస్తుల విచారణ వేగవంతం చేయాలి

- పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి
- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు

మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 6 (విజన్ ఆంధ్ర) : జి.ఓ. నెం.76 క్రింద వచ్చిన దరఖాస్తుల విచారణ ప్రక్రియను వేగవంతం చేసి, పెండింగ్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో బెల్లంపల్లి, మందమర్రి, నస్పూర్ మండలాల తహసిల్దార్లు, డి-సెక్షన్ సూపరింటెండెంట్, డి ఎ ఓ మంచిర్యాల, సింగరేణి సంస్థ శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాల జనరల్ మేనేజర్లు, ఎస్టేట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జి.ఓ. నెం. 76 క్రింద వచ్చిన దరఖాస్తుల విచారణ పురోగతిని సమీక్షించారు. దరఖాస్తుల వారీగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, అవసరమైన వివరాలు, రికార్డులను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ, తమ పరిధిలోని పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

80 వేల నుంచి 2.2 లక్షలకు ట్యాంకర్లు

- ఇది సేవ కాదు, కాంగ్రెస్ వైఫల్యం
- ట్యాంకర్ల లెక్కే ప్రభుత్వ ఫెయిల్యూర్ కు లెక్క
- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ధ్వజం





తెలంగాణ స్టేట్ బ్యూరో, విజన్ ఆంధ్ర, నవంబర్ 05: సెక్రటేరియట్
హైదరాబాద్ లో తాగునీటి పరిస్థితిపై ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. లెక్కలతో సహా ప్రభుత్వ వైఫల్యాన్ని బయటపెట్టారు. శుక్రవారం తెలంగాణ భవన్ లో పత్రికా సమావేశం లో మాట్లాడారు. పోయిన సంవత్సరం అక్టోబర్ నెలలో కేవలం 80 వేల ట్యాంకర్లు వాడితే, ఈ ఏడాది అదే అక్టోబర్ నెలలో ఏకంగా 2.2 లక్షల ట్యాంకర్లు వాడాల్సి వచ్చిందని ఆయన వెల్లడించారు. అంటే గత ఏడాదితో పోలిస్తే దాదాపు మూడు రెట్లు ఎక్కువ ట్యాంకర్లు. ఇది మామూలు విషయం కాదని, ప్రభుత్వ నిర్వహణ ఎంత దారుణంగా ఉందో చెప్పడానికి ఇదే పెద్ద ఉదాహరణ అని సుధీర్ రెడ్డి అన్నారు.

ఎక్కువ ట్యాంకర్లు అంటేనే ఫెయిల్యూర్

"ఎక్కువ ట్యాంకర్లు వాడితే, ఆ ప్రభుత్వం విఫలమైనట్టే. ట్యాంకర్ అంటేనే పైప్ లైన్ ద్వారా నీళ్లు రావడం లేదని అర్థం. పైప్ లైన్లు పాడైపోయాయని అర్థం. ప్రభుత్వం నీటి సరఫరాను గాలికొదిలేసిందని అర్థం" అని సుధీర్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. ప్రభుత్వం తాము 2 లక్షల ట్యాంకర్లు పంపించామని గొప్పగా చెప్పుకుంటోందని, కానీ నిజానికి అది గొప్పతనం కాదని, తమ వైఫల్యాన్ని తామే బయటపెట్టుకోవడమేనని ఆయన ఎద్దేవా చేశారు. "2 లక్షల ట్యాంకర్లు పంపించామని చెప్పుకోవడం అంటే, 2 లక్షల సార్లు ప్రజలకు పైపుల ద్వారా నీళ్లు ఇవ్వలేకపోయామని ఒప్పుకోవడమే. ఇది సిగ్గుపడాల్సిన విషయం, గర్వపడాల్సిన విషయం కాదు" అని సుధీర్ రెడ్డి అన్నారు.

హైదరాబాద్ ప్రజలు నీటి కోసం ఇబ్బందులు

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ లో నీటి సమస్య దాదాపు లేకుండా చూశామని, మిషన్ భగీరథ, మెరుగైన పైప్ లైన్ వ్యవస్థతో ప్రజలకు నిరంతర నీటి సరఫరా జరిగేదని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పైప్ లైన్ల నిర్వహణ పూర్తిగా పడకేసిందని, లీకేజీలు, మరమ్మతులు పట్టించుకోకపోవడంతో ప్రజలు ట్యాంకర్ల మీద ఆధారపడాల్సి వస్తోందని ఆరోపించారు. హైదరాబాద్ లాంటి మహానగరంలో ప్రజలు నీటి ట్యాంకర్ కోసం గంటల తరబడి ఎదురుచూడటం, డబ్బులు పెట్టి ట్యాంకర్లు తెప్పించుకోవడం ప్రభుత్వానికి అవమానకరమని అన్నారు.

కాంగ్రెస్ కు సూటి ప్రశ్నలు

– పోయిన ఏడాది 80 వేలుంటే ఈ ఏడాది 2.2 లక్షలు ఎందుకు అయ్యాయి ?
– పైప్ లైన్ల మరమ్మతులకు నిధులు ఏమయ్యాయి ?
– జలమండలి పూర్తిగా నిర్వీర్యం ఎందుకు అయింది ? అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వం మేల్కొని, నీటి సరఫరా వ్యవస్థను సరిదిద్దాలని, ట్యాంకర్ల మీద కాకుండా పైప్ లైన్ల మీద దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.

ఆర్టీసీ కార్మికుల పట్ల గౌరవంగా వ్యవహరించాలి..

- నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తప్పవు
- సిద్దిపేట ఆర్టీసీ డీఎం వ్యవహారశైలిపై విచారణకు ఆదేశించిన మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ స్టేట్ బ్యూరో, విజన్ ఆంధ్ర, నవంబర్ 06: ప్రజా పాలన ప్రభుత్వంలో కార్మికుల గౌరవానికి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఉంటుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఆర్టీసీ సంస్థ అభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, వారిని గౌరవంగా చూడాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందని ఆయన పేర్కొన్నారు. కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా, అగౌరవంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. సిద్దిపేట ఆర్టీసీ డిపో మేనేజర్ కార్మికులతో వ్యవహరించిన తీరుపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరా తీశారు. సిద్దిపేట డీఎం స్థాయి అధికారి కుర్చీలో కూర్చొని ఉండగా, కార్మికులు కింద కూర్చొని మాట్లాడుతున్నట్లుగా ప్రచారంలోకి వచ్చిన అంశం మంత్రి దృష్టికి వచ్చింది. దీనిపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనపై ఆర్టీసీ ఎండీతో మాట్లాడి పూర్తి స్థాయి విచారణ జరిపించాలని ఆదేశించారు.

విచారణకు ఆదేశం

ఈ విషయంలో వాస్తవాలు ఏమిటో తెలుసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సిద్దిపేట డిపోలో అసలు ఏం జరిగింది? కార్మికులు ఎందుకు కింద కూర్చోవాల్సి వచ్చింది? అధికారి తీరు ఎలా ఉంది? అనే విషయాలపై సమగ్ర విచారణ జరపాలని మంత్రి సూచించారు. విచారణలో ఘటనకు బాధ్యులుగా తేలిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికుల ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా ఎవరూ వ్యవహరించకూడదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. అధికారులు కార్మికుల పట్ల గౌరవప్రదంగా, బాధ్యతాయుతంగా మెలగాలని ఆయన సూచించారు. కార్మికులు తమ సమస్యలు చెప్పుకోవడానికి వచ్చినప్పుడు వారిని కూర్చోబెట్టి, విని, పరిష్కరించడం అధికారుల బాధ్యత అని ఆయన అన్నారు.

కార్మికులే ఆర్టీసీకి వెన్నెముక

ఆర్టీసీ సంస్థ నిలబడటానికి, ముందుకు సాగడానికి కార్మికులే ప్రధాన కారణమని మంత్రి అన్నారు. డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లు, డిపో సిబ్బంది ఇలా ప్రతి ఒక్కరి కృషితోనే ఆర్టీసీ ప్రజలకు సేవలు అందిస్తోందని ఆయన గుర్తుచేశారు. ఎండలో, వానలో, రాత్రి పగలు తేడా లేకుండా పని చేసే కార్మికులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన తర్వాత ఆర్టీసీపై భారం పెరిగినా, కార్మికులు ఎంతో బాధ్యతతో పని చేస్తున్నారని మంత్రి అభినందించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో కార్మికుల కృషిని ప్రభుత్వం గుర్తిస్తోందని ఆయన అన్నారు. వారి సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని ఆయన తెలిపారు.

ప్రజా పాలనలో కార్మికులకు ప్రాధాన్యత

ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి చెప్పారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడం, వారి వేతనాలు, సౌకర్యాలు మెరుగుపరచడం, పని ప్రదేశాల్లో గౌరవప్రదమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అధికారులు కూడా ఇదే స్ఫూర్తితో పని చేయాలని ఆయన సూచించారు. అధికారి, కార్మికుడు అనే తేడా లేకుండా అందరూ ఒకే సంస్థలో పని చేస్తున్నామనే భావన ఉండాలని మంత్రి అన్నారు. కుర్చీలో కూర్చున్న అధికారి కంటే, క్షేత్రంలో పని చేసే కార్మికుడి పాత్ర తక్కువేమీ కాదని ఆయన స్పష్టం చేశారు. అందరూ పరస్పర గౌరవంతో వ్యవహరిస్తేనే సంస్థ ముందుకు సాగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

అధికారులకు స్పష్టమైన సూచనలు

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్టీసీ అధికారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. డిపోల్లో కార్మికులు తమ సమస్యలు చెప్పుకోవడానికి వచ్చినప్పుడు వారిని సరిగా కూర్చోబెట్టి మాట్లాడాలని, వారి ఫిర్యాదులను ఓపికగా వినాలని, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. కార్మికుల పట్ల దురుసుగా, నిర్లక్ష్యంగా వ్యవహరించడం సహించబోమని ఆయన హెచ్చరించారు. అధికారులు తమ కార్యాలయాల్లో కార్మికుల కోసం తగిన ఏర్పాట్లు చేయాలని, కార్మికులు కూర్చోవడానికి, తాగునీరు, విశ్రాంతి వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని మంత్రి సూచించారు. డిపోల్లో పని వాతావరణం మెరుగుపరచడం ద్వారా కార్మికుల్లో మనోధైర్యం పెరుగుతుందని ఆయన అన్నారు.

కార్మిక సంఘాల హర్షం

మంత్రి తీసుకున్న నిర్ణయంపై ఆర్టీసీ కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. కార్మికుల గౌరవం విషయంలో మంత్రి స్పందించిన తీరు సంతోషంగా ఉందని వారు అంటున్నారు. సిద్దిపేట ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటే, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కావని వారు ఆశిస్తున్నారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరిస్తుందని వారు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. సిద్దిపేట డిపోలో పని చేసే కార్మికులు కూడా మంత్రి ఆదేశాలను స్వాగతిస్తున్నారు. తమ గౌరవానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం తమకు ధైర్యాన్ని ఇస్తోందని వారు అంటున్నారు. విచారణలో వాస్తవాలు బయటకు వస్తాయని, తమకు న్యాయం జరుగుతుందని వారు ఆశిస్తున్నారు.

ఆర్టీసీలో సంస్కరణల వైపు

ఆర్టీసీ సంస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. కొత్త బస్సులు, మెరుగైన సౌకర్యాలు, డిపోల అభివృద్ధి, కార్మికుల సంక్షేమ పథకాలు ఇలా అన్ని రంగాల్లో సంస్కరణలు చేపడుతున్నామని ఆయన చెప్పారు. ఈ సంస్కరణలు విజయవంతం కావాలంటే అధికారులు, కార్మికులు కలిసి పని చేయాలని ఆయన సూచించారు. ఆర్టీసీ కార్మికుల పట్ల గౌరవంగా వ్యవహరించడం అనేది కేవలం ఒక డిపోకే పరిమితం కాదని, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి డిపోలో అమలు కావాలని మంత్రి పేర్కొన్నారు. అధికారులు కార్మికులను భాగస్వాములుగా భావించి ముందుకు తీసుకెళ్తేనే ఆర్టీసీ మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

ముగింపు

మొత్తం మీద సిద్దిపేట ఘటనపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీసుకున్న నిర్ణయం ఆర్టీసీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కార్మికుల ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పడం కార్మికుల్లో భరోసా నింపింది. విచారణ నివేదిక వచ్చిన తర్వాత ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. అధికారులు, కార్మికులు పరస్పర గౌరవంతో కలిసి పని చేస్తేనే ఆర్టీసీ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించగలదని అందరూ ఆశిస్తున్నారు.

ప్రతి ఒక్కరికి ఆదర్శంగా ఓ నా సిద్ధయ్య ఆల్బమ్ - హీరో సిద్ధు రెడ్డి



తిరుపతి : ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలిచేలా, తన కలను నిజం చేసుకునేందుకు చేసిన ప్రయత్నమే 'ఓ నా సిద్ధయ్య' ఆల్బమ్ అని హీరో సిద్ధు రెడ్డి అన్నారు. తిరుపతిలోని మానస్ సరోవర్ హోటల్లో 'ఓ నా సిద్ధయ్య' ఆల్బమ్ హీరో సిద్ధు రెడ్డి, హీరోయిన్ కాత్యాయిని, లిరిక్ రైటర్ రామ్ అదనాన్, యూనిట్ బృందం శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా హీరో సిద్ధు రెడ్డి మాట్లాడుతూ సాధారణంగా ప్రైవేట్ ఆల్బమ్‌లను డిజిటల్ మాధ్యమాల్లో విడుదల చేస్తుంటారని, అందుకు భిన్నంగా సినిమాను తలపించే రీతిలో భారీ తెరపై, అత్యాధునిక సౌండ్ సిస్టమ్‌తో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలన్న తన ఆలోచన కార్యరూపం దాల్చడం సంతోషంగా ఉందన్నారు. ఈ ఆల్బమ్ కోసం తాము చేసిన ప్రయత్నానికి ప్రేక్షకుల నుంచి లభిస్తున్న స్పందన మరింత ఉత్సాహాన్ని ఇస్తోందని తెలిపారు. అంతేకాకుండా మరో ప్రతిష్టాత్మక ఆల్బమ్ రూపొందిస్తున్నట్లు సిద్ధు రెడ్డి వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఆ ఆల్బమ్‌ను ఆవిష్కరించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. దేశభక్తి, భారతదేశ గొప్పతనాన్ని ప్రతిబింబించే అంశాలతో ఆ ఆల్బమ్‌ను రూపొందిస్తున్నామని, దేశవ్యాప్తంగా ప్రేక్షకులకు చేరువయ్యేలా పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వివరించారు. చిన్న ప్రయత్నంతో ప్రారంభమైన 'ఓ నా సిద్ధయ్య' ఆల్బమ్‌ను వెండితెర స్థాయికి తీసుకెళ్లిన అనుభవం, భవిష్యత్తులో మరిన్ని విభిన్నమైన ప్రాజెక్టులు చేపట్టేందుకు ప్రేరణగా నిలుస్తుందని సిద్ధు రెడ్డి అండ్ టీమ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

సికింద్రాబాద్ ప్యాట్నీ లో "గోయాజ్" 30వ స్టోర్ ఘనంగా ప్రారంభం



హైదరాబాద్ నవంబర్ 2026 విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ విశ్వనాథ్) : భారతదేశపు అతిపెద్ద లగ్జరీ వెండి ఆభరణాల బ్రాండ్ అయిన "గోయాజ్", ప్యాట్నీ సెంటర్ , ఆర్.పి. రోడ్ సికింద్రాబాద్ లో తన 30వ స్టోర్ ను ఆనందోత్సవాల మధ్య ఘనంగా ప్రారంభించింది. శుక్రవారం నాడు ఈ 2,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న కొత్త "గోయాజ్" స్టోర్ ను ముఖ్యఅతిథిగా హాజరైన మల్లారెడ్డి విశ్వవిద్యాలయ వైస్-ఛైర్మన్ డాక్టర్. సి. హెచ్. ప్రీతి రెడ్డి, రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ శుభారంభ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, ఈ "గోయాజ్" స్టోర్, శాశ్వతమైన హస్తకళా నైపుణ్యాన్ని సమకాలీన డిజైన్‌లతో మేళవించి, ఒక ఉన్నతమైన షాపింగ్ అనుభవాన్ని అందిస్తుందని హామీ ఇస్తోందని తెలుపుతూ, 'గోయాజ్' మేనేజింగ్ డైరెక్టర్స్ రవి, ప్రియాంక లకు శుభాభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. గోయాజ్ దక్షిణ భారతదేశం అంతటా వెండి ఆభరణాల విభాగాన్ని పునర్నిర్వచిస్తోందని , ఈ తాజా ప్రారంభోత్సవం విలాసం, వైవిధ్యం పట్ల ఉనికిని, నిబద్ధతను మరింత బలోపేతం చేస్తుందని ప్రీతి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో 'గోయాజ్' సిల్వర్ జువెలర్స్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ, ఈ కొత్త ప్యాట్నీ స్టోర్‌లో గోయాజ్ యొక్క ప్రత్యేకమైన సేవ, అద్భుతమైన ట్రెడిషనల్ జ్యూవెలరీ లేటెస్ట్ డిజైన్ జ్యూవెలరీ కలెక్షన్స్ అందుబాటులో ఇచ్చినట్లు తెలిపారు.కొత్త మార్కెట్లలో వేగవంతమైన విస్తరణ ప్రణాళికలతో, "గోయాజ్" భారతదేశంలో లగ్జరీ సిల్వర్ జ్యూవెలరీకి ప్రమాణాలను నిర్దేశిస్తూనే ఉందని తెలియజేస్తూ త్వరలోనే మరిన్ని స్టోర్లను తెరవనున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. నూతన ప్యాట్నీ స్టోర్‌లో బహుమతులుగా ఇవ్వడానికి, వేడుకలకు రోజువారీ హుందాతనానికి సరిపోయే సాటిలేని వెండి ఆభరణాలతో పాటుగా గ్రాండ్ ప్రారంభ ఆఫర్లను ప్రకటిస్తూ, 15,000 పైబడిన ప్రతి కొనుగోలుపై ఒక బంగారు నాణెం ఉచితంగా అందజేస్తున్నట్లు, అలాగే 2,00,000 పైబడిన కొనుగోళ్లపై 55,000 విలువైన వెండి ఆభరణాలు ఉచితం అని,1,00,000 పైబడిన కొనుగోళ్లపై 25,000 విలువైన వెండి ఆభరణాలు ఉచితంగా ఇస్తున్నట్లు, అలాగే 50,000 పైబడిన కొనుగోళ్లపై 12,500 విలువైన వెండి ఆభరణాలు ఉచితం అని, 30,000 పైబడిన కొనుగోళ్లపై 7,500 విలువైన వెండి ఆభరణాలు ఉచితం అని 15,000 పైబడిన కొనుగోళ్లపై 3,500 విలువైన వెండి ఆభరణాలు ఉచితంగా కస్టమర్లకు అందజేస్తున్నట్లు ప్రియాంక తెలిపారు.

మెట్రో ఆర్టీసీ ఉమ్మడి ప్రయాణ పాస్ ధరలను భారీగా తగ్గించాం

- మంత్రి పొన్నం ప్రభాకర్,



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 6 (విజన్ ఆంధ్ర బ్యూరో): రాష్ట్ర ప్రజలకు దీపావళి కానుకగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది, ప్రజలపై ప్రయాణ ఖర్చుల భారం తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యం, అని తెలిపారు. ప్రజా రవాణా సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయం తీసుకున్నామని, రోజువారీ ఉమ్మడి ప్రయాణ పాస్ ధర రూ.400 నుంచి రూ.275కు తగ్గింపు చేశామని, నెలవారీ ఉమ్మడి ప్రయాణ పాస్ ధర రూ.8,500 నుంచి రూ.4,000కు తగ్గించామని తెలిపారు. నెలవారీ పాస్ వినియోగదారులకు రూ.4,500 ఆదా అవుతుందని, రోజువారీ పాస్ వినియోగదారులకు రూ.125 మేరకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. రోజువారీ పాస్‌లో మెట్రోకు రూ.200, ఆర్టీసీకి రూ.75 కేటాయింపు చేశామని అన్నారు. రోజుకు నాలుగు సింగిల్ జర్నీలకు అనుమతి ఇచ్చామని, నెలవారీ పాస్‌లో మెట్రోకు రూ.3,000, ఆర్టీసీకి రూ.1,000 కేటాయింపు లు చేశామని తెలిపారు. నెలలో గరిష్టంగా 50 మెట్రో సింగిల్ ట్రిప్పులకు అనుమతి ఇచ్చామని, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణానికి ఎలాంటి పరిమితులు లేవు అని అన్నారు. నవంబర్ 8 నుంచి తగ్గించిన ధరలు అమల్లోకి వస్తాయని తెలిపారు. ప్రయాణికుల ఆర్థిక ప్రయోజనాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, సామాన్య ప్రజలకు ఈ నిర్ణయం ఎంతో ఊరటనిస్తుంది అని తెలిపారు.

దీపావళిని సురక్షితంగా, ప్రశాంతంగా జరుపుకోవాలి

- టపాసుల విక్రయదారులు, ప్రజలు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి
- మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్



తెలంగాణ స్టేట్ బ్యూరో, విజన్ ఆంధ్ర,నవంబర్ 06: దీపావళి పండుగను ఆనందోత్సాహాలతో పాటు పూర్తి భద్రతా జాగ్రత్తలు పాటిస్తూ జరుపుకోవాలని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి, ఐపీఎస్ సూచించారు. టపాసుల విక్రయదారులు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ప్రజలు టపాసులు కాల్చే సమయంలో అప్రమత్తంగా ఉండాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పండుగ సంతోషం ఎలాంటి అగ్ని ప్రమాదాలు, అవాంఛనీయ సంఘటనలు లేకుండా సాగాలని ఆమె ఆకాంక్షించారు. దీపావళి అంటేనే వెలుగుల పండుగ. ఇళ్లలో దీపాలు, రంగురంగుల అలంకరణలు, కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకునే సంబరాలు. కానీ ఈ సంతోషం మధ్యలో చిన్న అజాగ్రత్త కూడా పెద్ద ప్రమాదానికి దారితీస్తుందని ఎస్పీ గుర్తుచేశారు. అందుకే ఈసారి దీపావళిని సురక్షిత దీపావళిగా జరుపుకోవాలని పోలీస్ శాఖ పిలుపునిచ్చింది.

విక్రయదారులు పాటించాల్సిన నిబంధనలు

టపాసులు విక్రయించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే లైసెన్స్ కలిగి ఉండాలని ఎస్పీ స్పష్టం చేశారు. సంబంధిత శాఖల అధికారుల నుంచి ముందస్తు అనుమతులు తీసుకున్న తర్వాతే టపాసుల విక్రయాలు చేపట్టాలని ఆమె సూచించారు. నిర్ణీత ప్రాంతాల్లో మాత్రమే టపాసుల విక్రయ దుకాణాలను ఏర్పాటు చేయాలని, అనుమతి లేని ప్రాంతాల్లో విక్రయాలు చేపట్టరాదని ఆమె హెచ్చరించారు. టపాసుల దుకాణాల వద్ద అగ్నిమాపక పరికరాలు, ఇసుక, నీటి సదుపాయాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. దుకాణాల సమీపంలో ఎలాంటి బహిరంగ మంటలు, పొగతాగడం, వెల్డింగ్ వంటి అగ్ని ప్రమాదాలకు కారణమయ్యే చర్యలకు అనుమతించరాదని ఎస్పీ చెప్పారు. టపాసులను అధిక మొత్తంలో నిల్వ చేయకుండా, నిబంధనలకు అనుగుణంగా సురక్షిత ప్రదేశాల్లో నిల్వ చేయాలని సూచించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు. నిబంధనలను ఉల్లంఘించి టపాసుల విక్రయాలు చేపట్టే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు. పోలీస్ శాఖతో పాటు రెవెన్యూ, అగ్నిమాపక శాఖల అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తారని ఆమె తెలిపారు.

ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు

ప్రజలు టపాసులు కాల్చే సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలను ఎస్పీ వివరించారు. చిన్నపిల్లలు టపాసులు కాల్చేటప్పుడు పెద్దలు తప్పనిసరిగా పర్యవేక్షణలో ఉండాలని ఆమె సూచించారు. పిల్లలను ఒంటరిగా టపాసులు కాల్చనివ్వవద్దని, పెద్దలు దగ్గర ఉండి జాగ్రత్తలు చెప్పాలని కోరారు. టపాసులు కాల్చేటప్పుడు బహిరంగ ప్రదేశాలను మాత్రమే ఎంచుకోవాలని, ఇళ్లలో, ఇరుకైన వీధుల్లో, వాహనాల సమీపంలో టపాసులు కాల్చరాదని ఆమె చెప్పారు. టపాసులు కాల్చే సమయంలో కాటన్ దుస్తులు ధరించాలని, వదులుగా ఉండే దుస్తులు, సింథటిక్ దుస్తులు ధరించకూడదని సూచించారు. టపాసులు కాల్చేటప్పుడు చేతిలో పట్టుకొని కాల్చరాదని, పొడవైన అగ్గిపుల్ల లేదా అగరబత్తీ ఉపయోగించి సురక్షిత దూరం పాటించాలని ఎస్పీ తెలిపారు. పేలని టపాసుల వద్దకు వెంటనే వెళ్లి పరిశీలించరాదని, వాటిపై నీళ్లు పోసి జాగ్రత్తగా తొలగించాలని ఆమె సూచించారు. టపాసులు కాల్చే ప్రదేశంలో నీళ్లు, ఇసుక, ప్రథమ చికిత్స సామగ్రిని అందుబాటులో ఉంచుకోవాలని ఆమె కోరారు. ఆసుపత్రులు, పాఠశాలలు, పెట్రోల్ బంకులు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల సమీపంలో టపాసులు కాల్చరాదని హెచ్చరించారు. ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా, ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, అనారోగ్యంతో ఉన్నవారికి ఇబ్బంది కలిగించేలా అధిక శబ్దం వచ్చే టపాసులు కాల్చరాదని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. మద్యం సేవించి టపాసులు కాల్చడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం చేయరాదని ఆమె స్పష్టం చేశారు.

గ్రీన్ క్రాకర్స్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి

పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని సాధ్యమైనంత వరకు తక్కువ శబ్దం, తక్కువ కాలుష్యం కలిగించే గ్రీన్ క్రాకర్స్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ కోరారు. పండుగ సంతోషం మనతో పాటు పరిసరాలను, పర్యావరణాన్ని కూడా కాపాడేలా ఉండాలని ఆమె అన్నారు. దీపావళి రోజున పోలీస్ శాఖ జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తుందని, రద్దీ ప్రాంతాలు, మార్కెట్లు, టపాసుల దుకాణాల వద్ద పెట్రోలింగ్ పెంచుతామని ఎస్పీ తెలిపారు. ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు, నిబంధనల ఉల్లంఘనలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆమె ప్రజలను కోరారు.

మీ భద్రతే మా లక్ష్యం

దీపావళి పండుగను ఇతరులకు ఇబ్బంది కలగకుండా, ఎలాంటి అగ్ని ప్రమాదాలు, అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు. భద్రతా నిబంధనలు ఉల్లంఘించే వారిపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. మీ భద్రత – మీ కుటుంబ భద్రత – సమాజ భద్రత. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి సురక్షిత దీపావళికి సహకరించాలని జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి, ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ ఇన్నోవేషన్ స్టార్టప్ ఛాలెంజ్ లో పాల్గొనండి...

- మీ ఆలోచనతో రేపటి తెలంగాణను నిర్మించండి..
- మన తెలంగాణను మనమే నిర్మించుకుందాం
- తెలంగాణ ఐటీ కౌన్సిల్ జోనల్ సెక్రటరీ పడకంటి శివ ప్రకాష్ పిలుపు



తెలంగాణ స్టేట్ బ్యూరో,విజన్ ఆంధ్ర, నవంబర్ 06: యువతలో ఉన్న ఆవిష్కరణ శక్తిని తెలంగాణ అభివృద్ధికి వాడుకోవాలన్న లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026 సందర్భంగా తెలంగాణ ఇన్నోవేషన్ స్టార్టప్ ఛాలెంజ్ (TISC)ను ప్రభుత్వం ప్రారంభించింది.ఈ సందర్భంగా తెలంగాణ ఐటీ కౌన్సిల్ జోనల్ సెక్రటరీ పడకంటి శివ ప్రకాష్ మాట్లాడుతూ, యువ ఆవిష్కర్తలకు, స్టార్టప్ లకు ఇది గొప్ప అవకాశమని అన్నారు.

ఇది కేవలం కార్యక్రమం కాదు – ఆహ్వానం

"TISC కింద ప్రారంభించిన ఈ ఛాలెంజ్ కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదు. ఇది మన తెలంగాణను మనమే నిర్మించుకుందాం అనే ఆహ్వానం. ఇది మన కోసం, మన రాష్ట్రం కోసం పనిచేయాలనుకునే ప్రతి ఆవిష్కర్తకు ఇచ్చే అవకాశం" అని శివ ప్రకాష్ పేర్కొన్నారు. మన రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలకు మీ వినూత్న ఆలోచనలతో పరిష్కారాలను కనుగొని ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. వ్యవసాయం, విద్య, వైద్యం, తాగునీరు, ట్రాఫిక్, పర్యావరణం, పట్టణ అభివృద్ధి ఇలా ఏ రంగంలో అయినా కొత్త ఆలోచన ఉంటే చాలు, దానిని ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుందని చెప్పారు.

కలిసి ఆవిష్కరిద్దాం – అవకాశాలను సృష్టిద్దాం

"కలిసి ఆవిష్కరిద్దాం, అవకాశాలను సృష్టిద్దాం. తెలంగాణను ప్రతి ఒక్కరికీ మరింత మెరుగైన నివాస ప్రదేశంగా తీర్చిదిద్దుకుందాం. మనమంతా కలిసి రేపటి తెలంగాణను నిర్మిద్దాం" అని శివ ప్రకాష్ అన్నారు. తెలంగాణ ఇప్పటికే ఐటీ, స్టార్టప్ లకు హబ్ గా మారిందని, హైదరాబాద్ లో ఎంతో మంది యువత కొత్త కొత్త స్టార్టప్ లతో దూసుకుపోతున్నారని గుర్తు చేశారు. ఈ ఛాలెంజ్ ద్వారా గ్రామాల్లో, చిన్న పట్టణాల్లో ఉన్న ప్రతిభావంతులకు కూడా వేదిక దొరుకుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎవరు పాల్గొనవచ్చు ?

స్టార్టప్ వ్యవస్థాపకులు, విద్యార్థులు, యువ పారిశ్రామికవేత్తలు, టెక్ నిపుణులు, పరిశోధకులు – ఎవరైనా తమ వినూత్న ఐడియాతో పాల్గొనవచ్చు. మీ దగ్గర సమస్యకు పరిష్కారం ఉంటే, దానిని ప్రజలకు ఉపయోగపడేలా మార్చే ఆలోచన ఉంటే, TISC మీ కోసమే. ఎంపికైన స్టార్టప్ లకు ప్రభుత్వం నుంచి మార్గదర్శకత్వం, పెట్టుబడిదారులతో అనుసంధానం, ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ లో తమ ఐడియాను ప్రదర్శించే అవకాశం లభిస్తుందని సమాచారం.

దరఖాస్తు ఎలా ?

ఆసక్తి గల వారు లినవంబర్ 20వ తేదీ లోపు http://tisc.telangana.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని శివ ప్రకాష్ కోరారు. గడువు ముగిసేలోపు మీ ఐడియాను నమోదు చేసుకుని, తెలంగాణ భవిష్యత్తు నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.